

THE LARGEST CIRCULATED TELUGU WOMEN'S MONTHLY
వనితా జ్యోతి
ఏప్రిల్ '౯౮
వెల: రూ. ౬/-
KOUSHIK

# మోనికా ఐ లవ్ యూ

అది రోహిణీకార్తె. ఎండలు పెళపెళమంటున్నాయి. నిప్పులుకక్కే సెగలు-నడినెత్తిన సూర్యుడు తాండవమాడుతున్నాడు.

చెప్పులు సహితం వేడెక్కిపోయి కాళ్ళు సుర్రుమంటున్నాయి. క్షణ క్షణానికీ దప్పిక తీర్చుకుంటున్నా నాలుక పిడచకట్టుకు పోయే నిప్పుల వర్షపు ప్రతాపం.



అది రంగారెడ్డి జిల్లా.

సిటీ సివిల్‌కోర్టు ఆవరణ అది.

జనసమూహంతో, నల్లకోటుల దర్జాదారుల హడావిడితో ఆ ప్రదేశమంతా కిటకిట లాడుతోంది.

కేసు గెలుస్తుందన్న నమ్మకంవచ్చిన వారిలో ఆనందం, చిరునవ్వులతో, హుషారైన కబుర్లతో అటూ ఇటూ తిరుగుతూ ఒకరికొకరు షేకండ్స్ ఇచ్చుకుంటున్నారు.



జి.రామలక్ష్మి

కేసు ఉడాయిస్తుందన్న భావన కలిగిన ఉదార మూర్తులు బిక్కుబిక్కుమంటూ బేల మొఖాలతో బెంబేలుపడిపోతూ తమ లాయర్ కరుణకై, అతని దయాదాక్షిణ్యాలకై పడిగాపులు కాసుక్కూర్చున్నారు అరుగులమీద, బెంచీలమీద.

సరిగ్గా అదే సమయం పెద్ద గేటులోంచి సరాసరి లోపలి ఆవరణలోకి పోలీస్‌జీపు వచ్చి ఆగింది. ఆ క్షణాన అందరి దృష్టీ అటే. పోలీసులు, ఎస్.ఐ. హడావిడిచేస్తూ జీపులోంచి కిందికిదిగి ''తప్పుకోండి...తప్పుకోండి'' అంటూ కర్రలు ఝూడిస్తూ జడిపించేసరికి దారి - రహదారి ఏర్పడింది.



అప్పుడు అందులోంచి మెదటగా కుడిపాదం కిందికి మోపుతూ మరో రెండు నిమిషాలకి ఎడమపాదం నేలమీదకు ఆనిస్తూ అతి సులారంగా దిగింది అందాలభరిణె-సుకుమారి-అందాల రాశి అయిన మౌనిక.

అందరి కళ్ళూ ఆమెపైనే నిలిచాయి ఆ క్షణాన. ఎవరీ అందాలరాశి ... ఊర్వశా ... రంభా ... మేనకా ... తిలోత్తమా దివినుంచి భువికిదిగే బదులు పోలీసు జీపునుంచి క్రిందికి దిగిన ఈ యువతి దేవకన్యా? వివాహితా? అవివాహితా? అనుకుంటూ నోళ్ళు తెరిచేశారు అంతా ఒక్కసారి.

అలా అందరూ స్థాణువుల్లై నిలబడిపోయి తనకేసే అదోలా చూడటం, మింగేసేలా గుడ్లప్పగించడం చూసి ఒకవిధంగా తన అందాన్ని అందరూ కళ్ళతో కాజేస్తూ నాలుకతో జుర్రేస్తూ ఎగబడిపోతున్నందుకు గర్వపడుతూ మరోపక్క, ఈ అందమేకదా తనకీ చెడుపు కలిగించింది, ఈ అందమేకదా తనకీనాడు ఈ గతి కలిగించిందని కించిత్ వ్యధ చెంది - అలవోకగా అందరివైపూ అదోలా ఒకసారి చూసి "ఊ కదులు" అన్న ఎస్.ఐ. గద్దింపుకు ఉలిక్కిపడి ఆ తర్వాత తమాయించుకుని అడుగులు ముందుకువేసింది నెమ్మదిగా.

అప్పటికే కోర్టులో ఎక్కడివారక్కడ సెటిలై కూర్చున్నారు. జడ్జి సుత్తితో బల్లమీద కొడుతూ "సైలెన్స్ సైలెన్స్ ప్లీజ్" అంది.

అటువంటి ప్రశాంత వాతావరణంలోకి అడుగుపెట్టి మళ్ళీ గందరగోళం మొదలుపెట్టించింది ఆ అప్సరస మౌనిక.

అందరూ ఆశ్చర్యంగా సందేహంగా ఆమెనే చూస్తూ గొణుగుళ్ళు మొదలెట్టారు "ఇంతటి రతీదేవి చేసిన నేరం ఏమిటి? చెప్మా?" అన్న మాటలు లోలోపకాక పైపైకే అనుకున్నారు ఆ క్షణాన కలిగిన అంతటి ఆశ్చర్యంలో.

మరోసారి జడ్జి హెచ్చరించగా




ఏరాలలో సత్యం ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన 'మంచి'కి సత్కారసభలో వి.ఆర్.ఎస్. అండ్ వై.ఆర్.ఎస్. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీమతి జాగర్లమూడి లక్ష్మీభవానిని సత్కరిస్తున్న దృశ్యం.

అందరూ సైలెంట్ అయ్యారు. జడ్జి అందరివైపూ ఒకసారి చూసి ఆ తర్వాత వాదితో "ఎస్ కేస్ ప్రొసీడ్" అంది.

వాది చెప్పగా జవాన్ "మౌనిక ... మౌనిక ... మౌనికా" అంటూ మూడుసార్లు పిలిచాడు ముద్దాయిని.

ఇరుపక్కలా ఇద్దరు ఎస్.ఐ.లు వుండగా బోనుని చేరింది మౌనిక.

బోనులో నిలబడి అందరివైపూ చూసింది. ఆమె తలవంచుకోలేదు. భయపడలేదు, బెదరలేదు. ఆ క్షణాన అందాల ఊర్వశిలో అందం సొకుమార్యమేకాక మొండితనం, పట్టుదల కష్టాధించానన్న గర్వం, ఒకరకమైన అహంకారం, పొగరు తొంగిచూసినట్లు ఆమె చూపులు, ప్రవర్తన. ఓ స్త్రీ బేలగా అసహాయురాలిగా బోనులో నిలబడాల్సివచ్చిందే అన్న బెరుకుతనం లేకుండా నిలబడినతీరే చెప్తోంది. ఆమె కదలికలో దర్జాగా తల ఎత్తుకు నిలబడి చూస్తున్న పద్ధతిలో.

అంతలో జడ్జి "దెన్ యూ కెన్ ప్రొసీడ్ కేస్" అనటం జరిగింది.

వాదీ, ప్రతివాది ముందుకొచ్చారు. జడ్జికి తలవంచి నమస్కరించి ఒకరు వాదనకు దిగగా, మరొకరు వెళ్ళి కూర్చున్నారు.

వాది బోను దగ్గరకు వచ్చి మౌనికను నఖశిఖపర్యంతం చూసి భగవద్గీత పుస్తకం తెచ్చి "అంతా నిజమే చెప్తాను. అబద్ధం చెప్పను. అని ఈ గ్రంథంమీద ఒట్టేసి చెప్తున్నాను అని చెప్పు" అంటూ చెప్పించాడు.

ఆమె అలాగే చెప్పింది.

కేసుమొదలెడుతూ "నీ పేరు?"

"మౌనికా"

"ఏం మారుపేరు చెప్తున్నావా?"

"కాదు. నాకావసరం లేదు."

"మరి?"

"ఇది నా అసలు పేరే."

"మౌనిక ... వెరీ నైస్. అంటే నీ ప్రియుడే పెట్టాడన్నమాట ఈ ముద్దుపేరు తమకు" అపహాసనగా అన్నాడు లాయర్.

ఆమె ఇబ్బందిగా కదులుతూ జడ్జి వైపుకి చూసింది.

జడ్జి బల్లమీద సుత్తితో మూడుసార్లు కొడుతూ "అబ్జెక్షన్ ఓవర్ రూల్డ్" అంది.

"సారీ మీలార్డ్" అన్నాడు లాయర్.

జడ్జి అనుమతివీయగా లాయర్ "ఈ హత్య నువ్వే చేశావా?"

"అవును ..."

"ఎందుకు ... ఎందుకు చెయ్యాల్సి వచ్చింది ఓ నిండు మనిషిని ..."

"అతడు నన్ను 'మౌనికా ఐ లవ్ యూ' అంటూ రెచ్చగొట్టాడు."

"అందులో తప్పేముంది. ఆడదానివి, అందంగా వున్నావు. పైగా మాంచి వయసులో పిటపిటలాడుతున్నావు. మగాడిగా అతని కన్ను చెదిరి, మనసు అదిరి నీపై మోజు కలిగి తన మనసులోని ఉద్వేగాన్ని తెలియజేశాడు. అంతమాత్రానికే అతని అంతం చూస్తావా?"

"నాలో ఆ మాటకి ఆవేశం, కోపం పెట్రేగిపోయింది. నే సహించలేకపోయాను."

"అయితేమాత్రం 'మౌనికా ఐ లవ్ యూ' అన్న కేవలం ఆ నాలుగు పదాలకే రెచ్చిపోయి ఆవేశంతో చంపేసి ముద్దాయిలా నేరస్థురాలిలా కఠినమైన శిక్షకు అర్హురాలిగా నిలబడ్డావా ఈ రోజు."

"కాదు ... కాదు ... కాదు ... కేవలం ఆ నాలుగు పదాలకే కాదు నేను ముద్దాయినవుతా. ఆ నాలుగు పదాలే నా జీవితాన్ని నాశనం చేశాయి. నాకీ గతి పట్టించాయి. నన్నో దోషిని చేశాయి. నాచేత హత్యనుగావింప చేశాయి. ఆ నాలుగుపదాలే నా పిల్లలకు ఈనాడు తల్లిని దూరంచేసే పరిస్థితిని కలిగించాయి. సార్ ఆ నాలుగు పదాలే వాలు ఈ రోజు నాకీ గతిని కలిగించేందుకు" ఆవేశంగా అరుస్తూ, వలవలా ఏడుస్తూ అంది మౌనిక.

కోర్టంతా సైలెంట్‌గా వుంది ఆమె ఏడుపు, అరుపులకి.

అప్పటిదాకా ఆమె దాచుకున్న ఆడతనం బయటకువచ్చింది. బేలతనం బైటపడింది. దీనత్వం పెల్లుబికింది. ఎంతైనా ఆడది ఆడదేకదా అన్న నిర్ణయం అందరికీ ఒకేసారిగా కలిగించింది ఆ క్షణాన ఆమె అందరిలో.

జడ్జి ఆమెకేసి చూస్తూ "నీవు చెప్పదలుచుకున్నది నిరభ్యంతరంగా చెప్పవచ్చు. నిజాలు దాచక నిర్భయంగా చెప్పటంవలన శిక్ష తగ్గే అవకాశం వుంటుంది" అంది.

"నాకు కఠినశిక్షపడినా మరణ దండన విధించినా నేనేం బాధపడను, భయపడను. నేనెందుకు ఈ హత్య చేయవలసి వచ్చిందో సవివరంగా విన్నవించుకుంటాను. కేవలం 'మౌనికా ఐ లవ్ యూ' అన్న పదానికే నీవు రెచ్చిపోయి హత్య చేస్తావా?' అన్న ఈ లాయర్‌గారి ప్రశ్నకు జవాబు చెప్పు

న్నాను మిలార్డ్. అంతా విని న్యాయ నిర్ణేతలు మీరేం న్యాయం చెప్పినా, మీరేం శిక్ష విధించినా ఆనందంగా భరిస్తాను'' అంటుండగా ఆమెకి కళ్ళు తిరిగి శోషవచ్చినట్లయి బోనులోనే కుప్పకూలిపోయింది.

అదిచూసి జడ్జి ''కేసును వాయిదా వేస్తున్నాను. ముందు ఆమెను హాస్పటల్‌కు చేర్చండి. పకడ్బందీగా కాపలా వుంచి ఆమెకి వైద్యం జరిగేలా చూడండి'' అంటూ లేచింది.

అంబులెన్స్ పంపమని హాస్పటల్‌కి ఫోన్‌చేయగా మరికాసేపట్లో అంబులెన్స్ వచ్చింది.

పోలీస్ కస్టడీతో వాణికను హాస్పటల్‌కు తరలించారు.

అంబులెన్స్ సరాసరి ఉస్మానియా హాస్పటల్ ఆవరణలోకి వచ్చి ఆగింది.

ఎస్.ఐ. శ్రీధర్ కేసు వివరాలు చెప్పి ఆమెని జాయిన్ చేయించాడు.

ఎస్.ఐ. శ్రీధర్, మిగతా కానిస్టేబుల్స్ బయట కాపలాగా వున్నారు. లోపల డాక్టర్, మరో ఇద్దరు నర్సులు వున్నారు. చికిత్స జరుగుతోంది.

మరికాసేపటికి డాక్టర్ బయటకు వచ్చాడు.

శ్రీధర్ డాక్టర్‌కి ఎదురొచ్చి ''వాట్ డాక్టర్'' అన్నాడు.

''షి ఈజ్ ఫుల్ అన్‌కాన్షియస్‌నెస్. టైమ్ పడుతుంది...''

''వాట్ హ్యాపెండ్''

''నథింగ్. బట్ ... వీక్‌నెస్ ఓన్లీ...''

''ఎంతసేపట్లో స్పృహరావచ్చు''

''చెప్పటం కష్టం. ఐ థింక్ మిడ్ నైట్ అవచ్చు. పూర్తి డిప్రెస్‌తో, వీక్‌నెస్‌తో వచ్చిన లైక్ దట్ కోమాటైప్... బట్ ఇది గంటల్లో తేరుకునే మగత. అందుకే చెప్పే నైట్‌కానీ, మిడ్‌నైట్ కానీ అవచ్చుని'' అంటూ డాక్టర్ కదిలాడు అక్కడినుంచి.

ఎస్.ఐ. కానిస్టేబుల్స్‌ని కాపలా వుంచి తను స్టేషన్‌కి బయలుదేరాడు. వెళ్తూ వెళ్తూ ఆ కానిస్టేబుల్స్‌ని హెచ్చరించి మరీ వెళ్ళాడు.

''బీ కేర్‌ఫుల్. బీడీలు కాలుస్తావో, ముచ్చట్లేసుకుంటావో ఎక్కడికీ పోక ఇక్కడే కాపలాగా వుండండి. ఆమె స్పృహలోకిరాగానే తెలియజేయండి'' అన్నాడు.

''అలాగే సార్'' అన్నారు వారిద్దరూ.

ఎస్.ఐ. జీపెక్కాడు. జీపు అటు వెళ్ళగానే వీళ్ళిద్దరూ అప్పుడే బయటికొస్తున్న నర్సులను చూసి ''ఆమెకి ఇప్పుడిప్పుడే మెలకువ వస్తుందంటారా?'' అడిగారిద్దరూ అనుకోకుండా ఒకేసారి.

''ఏం?'' అడిగింది ఒక నర్స్.

''అ ఏంలేదు. అలా వెళ్ళి ఆ బల్లమీద కూర్చుని కునుకుతీద్దామని'' జవాబిచ్చాడు ఒక కానిస్టేబుల్.

''ఆ అర్థమైంది. అందుకే మన దేశం ఇట్లా ఏడ్చింది. డ్యూటీలొగ్గెట్టి కునుకులు తీయబట్టే'' అంది మరో నర్స్ నిష్ఠూరంగా, హేళనగా.

''డాక్టర్‌గారు చెప్పారుగా ... అదే టైమ్ పడుతుందని. మీరు నిశ్చింతగా వెళ్ళి అక్కడ కూర్చోవచ్చు'' అంది.

అనటమేతరువాయి కానిస్టేబుల్స్ వెళ్ళి దూరంగా వున్న ఒక బల్లమీద కూర్చుని బీడీలు ముట్టించుకోటం ప్రారంభించారు.

ఎస్.ఐ. ముందు బీడీముక్కలు కాల్చే దమ్ములేదు. అలాగని కాల్చకుండానూ వుండలేరు. అదీ వాళ్ళ అవస్థ. అందుకని సిస్టర్ సిగ్నల్ ఇవ్వగానే వెళ్ళి కూర్చున్నారు బల్లమీద అటువైపుకి తిరిగి.

''సిస్టర్'' అన్న పిలుపు విని ఇటు తిరిగి చూశారు నర్సులు.

అప్పుడే వచ్చారు అక్కడికి వాణి, రాణి మాష్టారితో కలిసి.

''అమ్మని చూడొచ్చా లోపలికు వెళ్ళి'' అడిగింది వాణి.

''కుదరదు. ఆమె పూర్తి అన్‌కాన్షియస్‌నెస్‌లో వుంది. అయినా ఆమె పోలీస్‌కస్టడీలో వుంది. డాక్టర్‌గారి, పోలీసుల పర్మిషన్ లేనిదే ఆమెని చూడటం, మాట్లాడటం కుదరదు స్పృహ వచ్చినాకూడా'' అంది ఓ నర్స్ కర్కశంగా.

''ఆమె మా తల్లి. తల్లిని చూడ్డానికి, మాట్లాడ్డానికీ కూతుళ్ళకి కూడా పర్మిషన్ కావాలా?'' కోపంగా అంది రాణి.

''అవన్నీ మాకు తెలీదు. మీరు డాక్టర్‌గారినో, ఎస్.ఐ.గారినో పర్మిషన్ అడగండి. మీ సందేహాలు తీర్చుకోండి'' అంతకంటే కోపంగా విసుగ్గా అంది మరో నర్స్ రాణితో.

రాణీ, వాణీలు మాష్టారివంక చూశారు. ఆయన కళ్ళతో సౌంజ్ఞ చేశారు 'శాంతించండి' అన్నట్టుగా.

''ఏమ్మా - ఆమెకి స్పృహ వచ్చాకైనా వాళ్ళ పర్మిషన్ తీసుకునే మాట్లాడలాం, అప్పుడు అబ్జెక్షన్ వుండదు కదా? ఎందుకంటే ఆ తల్లికోసం ఈ పిల్లలు అల్లల్లాడిపోతున్నారు. ఓపక్క జైలీ అవటం, మరోపక్క స్పృహ కోల్పోవటం పాపం తట్టుకోలేక అడిగితే సరిగ్గా జవాబు చెప్పాచ్చు కదమ్మా...'' అన్నారు మాష్టారు.

''ఎంతమందికని నిదానంగా, ఓర్పుగా బుజ్జగిస్తూ సమాధానాలు చెప్తామండీ. రోజుకి మేం చూసేది వందలాది పేషెంట్లని. ప్రశ్నలతో విసిగిస్తే మాకుమాత్రం ఎక్కడ ఓపిక వుంటుంది చెప్పండి. పరిస్థితి అర్థం చేసుకోలేనంత పసిపిల్లలేం కారుకదా'' విసుక్కుంటూ ఓ నర్స్ సమాధానం ఇచ్చింది.


''మీరు ఇక్కడ వున్నా ఏం లాభంలేదు. ఆమెకి ఏ అర్ధరాత్రికో కాని స్పృహరాదని డాక్టర్ చెప్పారు. కాబట్టి మీరు ఇంటికెళ్ళి నిదానంగా రేపు రండి. అప్పుడు మీకు మాట్లాడే పర్మిషన్‌కూడా తప్పక దొరుకుతుంది'' అంటూ మరో నర్స్ కాస్త జాలిపడి నవ్వుతూ సమాధానం ఇచ్చింది.

మాష్టారికి అదీ నిజమేననిపించింది. ఇక్కడ బయట పడిగాపులు కాయడంతప్ప లాభం వుండదని ఆయనకీ తెలుసు.

(సశేషం)

## మీకు తెలుసా?

గుండెజబ్బు వున్నవారికి కాలికి నీరు పట్టిందంటే వాళ్ళు తీసుకునే ద్రవపోరం రోజుకు 1500 మి.లీ. మించకుండా చూసుకోవాలి. గుండెజబ్బు ఉన్నవారు ఎలాటి పరిస్థితులలోను కడుపునిండా భోంచెయ్యకూడదు.



కొంచెంకొంచెంగా మూడు, నాలుగు పార్లు తినాలి. కొలెస్టరాల్ తక్కువ వున్న నూనెలు వాడాలి. మామూలు నూనెలో 100 గ్రా.లకు 50 గ్రా.ల క్రొవ్వుపదార్థం వుంటుంది. కొలెస్ట్రరాల్ తగ్గించిన నూనెలో 25 శాతం మించి క్రొవ్వు వుండకూడదు. రోగులు కోడిగుడ్లు, మాంసంలోని కాలేయం, గుండె వంటి విడిభాగాలు వాడుకోరాదు. ఉప్పు బాగా తగ్గించి, రాత్రి భోజనం చాలా స్వల్పంగా వుండేలా చూసుకోవాలి.

\- బాపట్ల సుశీల


## వనితాజ్యోతి మాసపత్రిక పాఠకులకు ముఖ్య గమనిక

పత్రికా ప్రచురణకు ప్రాణప్రదమైన న్యూస్‌ప్రింట్, ఫిల్మ్, ఇంకులు, అల్యూమినియంప్లేట్ ధరలు విపరీతంగా పెరిగాయి. డీజిల్ ధర పెరుగుదలతో రవాణాఛార్జీలూ భారంగా తయారయ్యాయి. సిబ్బంది జీతభత్యాలు ఏదేవా పెరుగుతున్నాయి. పర్యవసానం పత్రికా ప్రచురణ వ్యయం తడిసి మోపెడయ్యింది. పెరిగిన భారాన్ని భరించడం కష్టతరమై కొంత భాగాన్ని పాఠకులపైన తప్పనిసరై మోపవలసి వస్తున్నది.

మే సంచికనుండి వనితాజ్యోతి మహిళా మాసపత్రిక ధర రూ. 7-00 లు. కావున పాఠక మహాశయులు ఈ మార్పును గమనించి సహకరించగోరుచున్నాము.

\- మేనేజింగ్ డైరెక్టర్

THE LARGEST CIRCULATED TELUGU WOMEN'S MONTHLY

# వనితా జ్యోతి

సచిత్ర మాస పత్రిక


మే '98
వెల: రూ.7/-




■ స్త్రీలకు నేస్తాలు ... ఆభరణాలు ■ శీతల పానీయాలు ■ విదేశీ వ్యామోహంలో

# మోనికా ఐ లవ్ యూ

సీరియల్





ఇక్కడ బయట తావుు పడిగాపులుపడినా లాభం వుండదని ఆయనకీ తెలుసు. అందుకే ''పదండమ్మా వెళ్దాం – ఆమె చెప్పిందీ నిజమేకదా. పోలీసుల అండర్‌లో వుంది మీ అమ్మ. పైగా స్పృహలో లేదు. ఎస్.ఐ., డాక్టర్ల పర్మిషన్ కావాలి మనం చూడాలన్నా, మాట్లాడాలన్నా. అందుకని అమ్మకి స్పృహవచ్చి రేపటికి కోలుకుంటుందికదా అప్పుడు పలకరిద్దాం వచ్చి'' అంటూ నచ్చచెప్పి, చెరో భుజంమీద చెయ్యివేసి వాళ్ళను తీసుకెళ్ళారు.

అయినా వాణీ, రాణీ వెనక్కివెనక్కి చూసుకుంటూ కళ్ళనిండా నీళ్ళు

## ఆరోగ్యానికి పళ్ళరసాలు

సర్వసాధారణంగా మనం వివిధ రోగాల్ని నయం చేసుకోవడానికి డాక్టర్ ప్రిస్క్రైబ్‌చేసిన టాబ్లెట్లు, ఇంజెక్షన్లు, టానిక్‌లూ వాడతాం. అయితే పళ్ళరసాలతోకూడా వివిధ వ్యాధుల్ని నయం చేసుకోవచ్చు. అదేమిటో చూద్దాం.



| వ్యాధిపేరు | పళ్ళరసాల పేర్లు |
|---|---|
| * తలపోటు | - క్యారెట్, ద్రాక్ష, నిమ్మ |
| * రక్తహీనత | - క్యారెట్, ద్రాక్ష, బీట్‌రూట్ |
| * బహిష్టునొప్పి | - తోటకూర, పొదీన, ద్రాక్ష, బీట్‌రూట్ |
| * జలుబు | - నిమ్మ, నారింజ, ద్రాక్ష, క్యారెట్, ఉల్లి |
| * గ్యాస్‌ట్రబుల్ | - క్యారెట్, ద్రాక్ష, బత్తాయి |
| * రక్తపోటు | - నిమ్మ, క్యారెట్, బీట్‌రూట్, దోస |
| * మధుమేహం | - తోటకూర, మెంతికూర, నారింజ, క్యారెట్ |
| * మలబద్ధకం | - క్యారెట్, ద్రాక్ష, నిమ్మ, బీట్‌రూట్, ఆపిల్ |

– ఇమ్మానేని భవసూర్యతేజ

---

కుక్కుకుని బయలుదేరారు మాష్టారితో.

★ ★ ★

3

వాణీ మదన్‌లు పార్కులో ఓ బెంచిమీద కూర్చున్నారు. వాణీ వెక్కి వెక్కి కాస్సేపు ఏడ్చింది.

"నీకు అన్ని విషయాలు తెలిసాయికదా?" అడిగింది వాణీ మదన్‌ని కోపంగా.

"ఊ ..."

"అయితే అమ్మని చూడటానికికానీ, మమ్మల్ని ఓదార్చడానికికానీ ఎక్కడికీ రాలేదేం?"

"నేను వస్తే ఎవరని చెప్తావు? లవర్ అనా? ఇలాంటి సమయంలోనా లవ్ విషయాలు బయట పెట్టేది. అందుకనీ ..."

"ఆ అందుకనీ మొఖం వాటేస్తున్నావా లేక ఓ హంతకురాలి కూతురితో ఇంక నాకేంపని, నాకేం ప్రేమ - అనా చాటేస్తున్నావు ... నీది నిజంగా ప్రేమే అయితే కనక ఏదోవిధంగా వచ్చి ఈ ఆపదల్లోనే ఆదుకుని ఓదార్చేవాడివి ..." అంది కసిగా, కళ్ళు తుడుచుకుంటూ.

"అదికాదు వాణీ, నా మాట విను, నన్ను నమ్ము. ఎలా మాట్లాడాలో, ఏం మాట్లాడాలో, ఎలా ఎవరిని ఊరడించాలో నాకు తెలవదు. పైగా మన ప్రేమ విషయం తెలిసి మరింత కథ రచ్చకెక్కుతుందని, విషయం వెనకనుంచే తెల్సుకుంటూ బాధపడ్తున్నా. రియల్‌గా నిన్ను నేను ప్రేమిస్తున్నా. నన్ను నమ్ము" అంటూ అక్కున చేర్చుకున్నాడు.

"అవిరావు కానీ, ఇవి వచ్చా తమ వయసుకి?" అంటూ దూరంగా జరిగింది.

"ఏ విషయంలోనూ ఏం బెంగపడకు. అన్నీ సవ్యంగానే జరుగుతాయి" అంటూ మళ్ళీ దగ్గరగా జరిగాడు-చెవులమీద కిస్ ఇచ్చాడు. ఆమె కిసుక్కున నవ్వింది - కితకితలా అనిపించింది. తర్వాత విరుకోపంతో-

"ఈ విలిపివేస్తలకేం లోటులేదు. అవతల అమ్మ హాస్పటల్‌లో వుండి, చెల్లిని, మాష్టార్నీ ఇంటిదగ్గర దిగబెట్టి ఫ్రెండుని కలుస్తా అని చెప్పి ఇటువచ్చా! ... ఎందుకు? నీవు కాస్త మనశ్శాంతిని ధైర్యాన్ని ఇస్తావని ..." అంది వాణీ లేచి నిలబడుతూ-

"నీవు నా ప్రేయసివి, నా ప్రాణానివి, నీకు నేను ధైర్యం చెప్పనా? నీ కష్టం నా కష్టం కాదా, కాకపోతే మన ప్రేమ విషయం అప్పుడే బయటపడటము ఇష్టంలేదంతే! అవును లేచావేం? అప్పుడే వెళ్ళిపోదామా?" అడిగాడు.

"చీకటిపడింది - మాష్టారు, చెల్లెలు ఎదురు చూస్తుంటారు ఇంటిదగ్గర -" అంది ముందుకు నడుస్తూ.

ఇక తప్పనిసరిగా మదన్‌కూడా ఆమెని అనుసరించాడు. ఇద్దరూ కల్సి బయటకు నడక సాగించారు - కబుర్లు చెప్పుకుంటూ.

★ ★ ★

వాణీ ఇంటికి వచ్చేసరికి రాణీ బయట కోపంగా కూర్చుంది. అక్కను చూసి,

"ఇలాంటి సమయంలోకూడా నీవు ఫ్రెండుని కలవటానికి వెళ్ళాలా?"

"నా ఇష్టం, నేను వెళ్తాను - నాకు మనశ్శాంతి లేక, వెళ్ళి కాస్సేపు నా ఫ్రెండుతో గడిపివచ్చాను. నా సంగతి నీకనవసరం ..." అంటూంటే -

మధ్యలో మాష్టారు కలగజేసుకున్నారు - ఆయనకీ వాణీ ధోరణి అస్సలు నచ్చదు. తెలవదు - తెలుసుకోలేదు - చెప్తే వినదు. చిన్నపిల్లయినా రాణీలో వున్న ఇంగితజ్ఞానం, తెలివి - చురుకు, గడుసుతనం ఆమెలో లేవన్నదే ఆయన భావన, ఆయన బాధ. ఎక్కడికెళ్ళి ఏ క్షణాన ఏం చేసుకు వస్తుందో అన్న భయం - కంగారు ఆయనకి! అవసరం రాకా ఇన్నాళ్ళూ ఆయన నోరు మెదపకున్నా - ఆ క్షణానమాత్రం చిరాకు వచ్చి -

"చూడమ్మా వాణీ, ఇలా రాత్రనకా - పగలనకా, ఆడపిల్లలు ఒంటరిగా తిరగటం - ఫ్రెండ్స్ ఇళ్ళకని పోవటం అంత మంచిదికాదు, అయినా ఇదా సమయం మీరు పోట్లాడుకోటానికి" అంటూ ఆయన ఇంకా ఏదో, అనబోయేలోపల వాణీ గబగబా లోపలికి వెళ్ళిపోయింది. రాణీ సురసురా అక్కని చూస్తుంటే - రాణిని 'ఊరుకో ఇంకేం అనకు' అన్నట్టుగా చేత్తో సైగచేశారు మాష్టారు.

తర్వాత మరో గంటకి మాష్టారు తలనెప్పిగా వుందంటూ పడుకున్నారు. రాణీ వాణీలు కూడా ఆకలిగా లేదు అలసటగా వుందనుకుంటూ వెళ్ళి పడుకున్నారు. ఎప్పుడెప్పుడు తెల్లారుతుందా, ఎప్పుడెప్పుడు వెళ్ళి అమ్మని చూసి పలకరిద్దామా అనుకున్నారు ఇద్దరూ కూడా ఎవరికివారే విడివిడిగా మనసులో ఆవలోనగా బాధగా.

★ ★ ★

ఉదయం లేస్తూనే గబగబా పనులు ముగించుకోవాలని అనుకుంది రాణీ. బోరింగ్ బావిదగ్గర నీళ్ళుకొడ్తూ కాలుజారి పడింది.


పెద్దగా చప్పుడయింది. ఆ చప్పుడు విని వాణీ గబగబా దొడ్లోవైపుకు వచ్చి చెల్లెల్ని లేవదీసింది. ఆమె తలకు గాయమై అప్పటికే బాగా రక్తంకారటం చూసి వాణీ కంగారుగా గుడ్డచించి తలకు కట్టుకట్టి రాణీకేసి జాలిగా చూస్తూ "రామ్మా లోపలికెళ్దాం. పొద్దున్నే లేచి ఏంపనిచేసుకున్నావే, చూడు రక్తం ఎలా కారుతోందో! మన గ్రహచారం బావుండలేదు, అందుకే అన్నివిధాలా బాధలు వచ్చిపడ్తున్నాయే" అంటూ లోపలికి తీసుకువచ్చి పడుకోబెట్టింది రాణిని.

"అవునక్కా, మనం హాయిగా గుంటూరులోనే వుండివుంటే ఏ గొడవా వుండేదికాదు. అనవసరంగా.

### జరిగినకథ

కోర్టు ఆవరణలో జీపు దిగింది మౌనిక. "కేవలం ఆ నాలుగు మాటలే నా జీవితాన్ని నాశనం చేశాయి ..." అంటూ తన కథ చెప్తున్న మౌనిక బోనులోనే కళ్ళుతిరిగిపడిపోయింది. ఆమెను ఆస్పత్రిలో జాయిన్ చేశారు. "మీరు ఇక్కడున్నా ఏంలాభంలేదు రేపురండి" అని నర్సు చెప్పగానే మాష్టారు రాణీ, వాణీని చెరో భుజంమీద చెయివేసి ఇంటికి బయల్దేరదీశారు.

(ఇక చదవండి)




అమ్మా-మాష్టారుగారు కలిసి మనని ఈ వూరికి తీసుకువచ్చారు. ఆఫ్‌కోర్స్ ట్యూషన్లు, స్కూలు బాగా నడుస్తుందనే వారి ఉద్దేశ్యం అయినా, మనకేమీ కలిసిరాలేదు సరికదా, నేరాలు, జైలు, శిక్షలు, అమ్మతో ఎడబాటు, ఇవన్నీ వచ్చిపడ్డాయి - ఫ్ఛీ'' అంటుంటూ, రాణీ నోరుమూస్తూ ''ఎక్కువగా మాట్లాడకు. రక్తం కారుతోంది. నేను వెళ్ళి డాక్టర్‌గారిని తీసుకువస్తాను. మాష్టారుగారికికూడా జ్వరంతగిలింది'' అంటూ వాణీ చెల్లిని పడుకోబెట్టి బయటకు నడిచింది.

''వాణీ అమ్మను చూడాలి, మనం వెళ్ళాలి అక్కడికి, ఇప్పుడేం వెళ్ళొద్దు డాక్టర్‌దగ్గరికి - ఇంత మాత్రానికి నేనేం చచ్చిపోను కావాలంటే దారిలో డాక్టరుగారికి మాష్టారిని మాత్రం చూపిద్దాం'' అంటూ రాణీ కేకలుపెడ్తున్నా వినిపించుకోకుండా వాణీ పరుగులాంటి నడకను అందుకుంది.

వాణీ వెకవెకా ఫుట్‌పాత్ పక్కనుంచి నడుచుకుంటూ వెళ్తోంది. అంతలో ఒక స్కూటర్ రయ్‌న తనపక్కనుంచి దూసుకుపోవటమేకాక, బురద నీటిని ఆమెపైకి వెదజల్లి మరీదూసుకుపోవటంతో,

''యూ రాస్కెల్ - కళ్ళు కనబడటంలేదా - '' ఆ స్కూటర్‌వైపే చూస్తూ అంటూ గతుక్కుమంది. స్కూటర్ కొంతదూరం వెళ్ళి ఆగింది. ఆ ముందున్నది మదన్, ఆ వెనక ఓ అమ్మాయి. కిలకిలా నవ్వుకుంటూ గలగలా మాట్లాడుకుంటూ వెళ్ళటం తను చూసింది. కానీ మదన్ అనుకోలేదు- అంటే అంటే, మదన్ మరో అమ్మాయిని కూడా... ఛీ ఊహించటానికే అసహ్యమేస్తోంది, ఎంత కపట వేషం, తననే ప్రేమిస్తున్నట్లుగా తనే అతని సర్వస్వం అన్నట్లుగా ఎంత నాటకం ఆడాడు. ఆహో అందుకా అమ్మని చూడటానికీ, మా అందరితో కలవటానికి, మేం ప్రేమికులం అని చెప్పటానికీ భయపడ్త! వెనుకంజ వేస్తే! తల్చుకుంటేనే ఆమెకి కళ్ళు నీళ్ళతో నిండి తలతిరిగినంతపనయింది. ఆమెలో దుఃఖం, అతనిపట్ల అసహ్యం - కోపం ఒక్కసారిగా కలిగాయి.

ఆ అమ్మాయిని దింపేసిన మదన్ వెనక్కి అయినా చూడకా అలా ముందుకే సాగిపోయాడు. కళ్ళు తుడుచుకుని మెల్లగా వాణీ డాక్టర్ దగ్గరకు వచ్చింది. విషయం చెప్పింది - డాక్టర్ ఆమెవెంట ఆమె ఇంటికి వెళ్ళటానికి అప్పుడు వీలుకాదన్నాడు. అయినా బ్రతిమాలి తీసుకొచ్చింది.

డాక్టర్ రాణికి మందేసి కట్టుకట్టి ''ఏం ఫర్వాలేదు చిన్న గాయమే'! అన్నాడు.

మాష్టారుకి కూడా చెక్‌చేసి మందిచ్చి నవ్వి ''ఇది కోల్డ్ ఫీవర్ అంతే'' అన్నాడు బిల్లురాసి వాణికిస్తూ.

వాణీ డాక్టర్‌కి ఫీజిచ్చి పంపేసింది.

''నేను మాత్రమే వెళ్ళి అమ్మని కలిసివస్తాను. మీరిద్దరూ ఇంట్లో వుండండి'' అంటూ వాణీ వాళ్ళిద్దరికీ చెరో బెడ్ వేసి పడుకోమంది.

''వద్దు. నేనూ వస్తాను. ఇప్పుడు చూడకుంటే అమ్మని చూడటం మాట్లాడటం అన్నీ కష్టమే అవుతాయి. అమ్మకన్నా ఎక్కువా ఈ దెబ్బలూ - జ్వరాలూ'' అంటూ మొండిగా లేచింది.

మాష్టారు అదే మాటన్నారు. లేచి ఓపిక తెచ్చుకుంటూ లేచారు.

ఇక కాదనలేక వాణీ వాళ్ళతోపాటు బయలు దేరింది. ముగ్గురూ ఇంటికి తాళం బిగించి హాస్పటల్‌కి బయలుదేరారు ఆదుర్దాగా.

★ ★ ★

ఎస్.ఐ. శ్రీధర్ డాక్టర్ని వచ్చి కలిసి - ''ఎలా వుంది ఆమె కండీషన్?'' అడిగాడు.

''ఇంకా మగతగావుంది. పూర్తి స్పృహరాలేదు. ఇప్పుడు ఆమెని ఏమాత్రం కంగారు టెన్షన్ వత్తిడి చేసినా పూర్తి కోమాలోకి వెళ్ళిపోయే అవకాశం వుంది. ఇలా టెన్షన్, డిప్రెషన్, వీక్‌నెస్‌లతో వచ్చిన మగత స్పృహకోల్పోటం అనేది ఏ కొందరికో జరుగుతుంది. కాబట్టే పూర్తి వివరాలు మేమూ చెప్పలేము ఒక్కొక్కసారి. ఆమెకి పూర్తిగా స్పృహ రావటమే బెటర్ మీకు మాకూ కూడా'' అన్నాడు డాక్టర్ కేసు విషయం, ఆమె పరిస్థితి వివరంగా చెప్తూ.

''అలాగా! అయితే మీరే నాకు ఇన్‌ఫామ్ చెయ్యండి. మా కానిస్టేబుల్స్ ఎలాగూ కాపలా వుంటారు. మరి నే వస్తాను'' అంటూ ఎస్.ఐ. వెళ్ళిపోయాడు తనకోసం మరో కేసు వచ్చిందని చెప్పి.

ఎస్.ఐ. అటువెళ్ళగానే మాష్టారు; రాణీ, వాణీ వచ్చారు. లోపలికి వెళ్ళబోతున్న డాక్టరుని గుమ్మం దగ్గరే ఆపి తల్లిని చూస్తాము, ఆమె కండీషన్ ఎలా వుందీ అంటూ కన్నీళ్ళు పెట్టుకుని మరీ అడిగారు.

ఎస్.ఐ.కి చెప్పిన సమాధానమే వీళ్ళకు చెప్పి ఆమెని చూడటానికి, మాట్లాడించటానికీ ఇది సమయంకాదని నిక్కచ్చితంగా చెప్పాడు.

అయినా వాళ్ళు ఇక్కడే వుంటామన్నారు. అలా నర్సులు, పోలీసాళ్ళు, డాక్టరు, ఎవరు ఎన్ని విధాల చెప్పినా మొండికేసి ఏడుస్తూ కూర్చున్నారు అక్కా చెల్లెళ్ళు.

మాష్టారే ఆఖరికి సాయంత్రం దాటాక మళ్ళీ వద్దామని మనసులో అనుకుని - ''రాణీ నీకు అసలే తలకి దెబ్బతగిలింది. ఏడవటం అంతమంచిది కాదు. మనం మళ్ళీ రేపువద్దాం. డాక్టర్‌గారు చెప్తేరుగా, ఎస్.ఐ.నికూడా చూడనివ్వలేదని - ఇంకా అమ్మకి స్పృహ రావటానికే టైము పడుతుందని. మనం వెళ్ళి రేపు మళ్ళీ వద్దాం. ఈలోగా నీకు కొంత ఉపశమనం కలుగుతుంది'' అన్నారు నచ్చచెప్తూ.

''లేదు నేను ఎస్.ఐ. గారితో మాట్లాడాలి అమ్మ కేసు విషయంలో ... అమ్మని చూడాలి, అమ్మతో మాట్లాడాలి, అప్పుడే నేను ఇంటికి వస్తాను'' మొండిగా అంది రాణీ.

చెల్లెలి మొండితనం చూసి ఆమె మాటలు ఏం కొంపముంచుతాయో అని వాణికి భయం కలిగి - చెల్లెలికి నచ్చచెప్పి బుజ్జగించి- ఇప్పుడు మనం ఇక్కడ పడిగాపులుగాసినా ఎలాగూ అమ్మని చూసేదీ లేదు, మాట్లాడేదీలేదు అంటూ మాష్టారినీ రాణినీ బలవంతంగా ఒప్పించి ఇంటిదారి పట్టించింది వాణీ.

చేసేదిలేక మళ్ళీ రేపు రావటమే బెటర్ అనుకుని ఆ ఇద్దరూ వాణితోపాటు బయలుదేరారు ఇష్టం లేకున్నా తప్పనిసరై అన్యమనస్కంగా.

4

ఎస్.ఐ. శ్రీధర్ సరాసరి హాస్పటల్ నుంచి స్టేషన్‌కి వచ్చాడు. వస్తూనే సెల్‌లో వున్న వ్యక్తిని చూసి కానిస్టేబుల్‌ని అడిగాడు.

''ఎవరితను?''

''ఏమో సర్ ... పాతబస్తీలో దుకాణాలన్నీ

క్లోగొడ్తోంటే చూసి పట్టుకొచ్చాం. అన్యాయంగా అక్రమంగా ఆడ అందరితోన పైసలు గుంజుతుండు, ఇయ్యనోళ్ళ దుకాణాలను ఇంగ్గొడుతూండు - ఒక్కొక్కళ్ళ మక్కెలు ఇరగ్గొడుతూంటే చూసి పట్టి తెచ్చి సెల్‌లో వేసాం!'' చెప్పారు.

''వీసే ... అంత మొనగాడా వీడు! ఇలా తెండిరా వాడిని''

అతన్ని సెల్‌లోంచి తీసుకొచ్చారు ఆ ఇద్దరు పోలీసోళ్ళు.

అతను ఎస్.ఐ. ముందు చేతులుకట్టుకుని నిలబడి వినయంగా చూస్తున్నాడు.

''ఏం పేరు?''

''జగన్''

''ఏం చేస్తూంటావు?''

''షీటర్‌ని - రౌడీషీటర్‌ని ... ఏం చేస్తాను? గడి చేస్తుండ ...''

''ఎంత పొగరురా నీకు?'' శ్రీధర్ జగన్‌ని బరబరా సెల్‌లోకి లాక్కెళ్ళి సెల్‌మూసి, లాటీ విరిగేలా చితగ్గొట్టాడు. ఆఖరికి అలసటగా వచ్చి ఇవతలకొస్తోంటే జగన్ నవ్వి-

''మీ పోలీసోళ్ళకి ఇదేవచ్చు - ఆవేశమేకానీ ఆలోచన వుండదు మీ కాకీబట్టలకు. మీరో రకంగా ప్రజలను హింసిస్తూ మామూళ్ళు వసూళ్ళు చేస్తోంటే మేమో రకంగా హింసించి మాకు కావలసినవి మేము రాబట్టుకుంటాం. మీదీ మాదీ ఒకటే ఆలోచన - ప్రజా దోపిడి! అలాంటప్పుడు మీకూ మాకూ తేడా ఏమిటి? మీది అధికారం, మాది అనధికారం'' అన్నాడు.

''ఏంటిరా కూస్తున్నావ్! గవర్నమెంట్ ఉద్యోగస్తులం, అధికారస్తులం మా పోలీసోళ్ళమీదే నిందలు వేస్తున్నావ్‌టే - మీకూ మాకూ పోటీనా, ఒరేయ్ ఆడిని ఇటు లాక్కురండి'' శ్రీధర్ చెప్పిపోతూ ఆజ్ఞాపించాడు కానిస్టేబులికి.

జగన్‌ని లాక్కొచ్చాడు కానిస్టేబుల్.

''ఏంటిరా కూస్తున్నావ్?''

''ఉన్న సంగతేగా అంటి! ఇందులో కూసేదేం లేదు - అంతా మేసేదేగా ...''

''నీ గురువు ఎవరు?''

''విక్కీ ... విక్కీదాదా ...''

''ఎవరు? ఎవరా బాక్సింగ్ నేర్పిస్తాడు వాడా!''

''అవును ...''

''అంటే నువ్వు బాక్సింగ్‌కూడా నేర్చుకుంటున్నావా?''

''నేర్చుకోటమేకాదు అది పూర్తయి షీటర్‌నయ్యా కూడా!''

''ఎవరిదగ్గర షీటర్‌గా చేరావు?'' అంటూంటే



**పుస్తకావిష్కరణ**

ఇటీవల రాజమండ్రిలో జరిగిన ఒక కార్యక్రమంలో పురాణపండ రాధాకృష్ణ మూర్తిగారు రచించిన మూడు పుస్తకాలను కూచిభొట్ల సత్యనారాయణమూర్తి గారు ఆవిష్కరించినప్పటి చిత్రం.

ఫోన్ రింగయింది. శ్రీధర్ ఫోన్ అందుకుని ''హలో ...'' అన్నాడు.

అవతలి నుంచి వచ్చిన గొంతుక, మెసేజ్ ఆర్డర్ విని ముచ్చెమటలు తుడుచుకుంటూ -

''అలాగే సార్, అలాగే ... ఇప్పుడే, ఇప్పుడే వదిలేస్తా ... నో నో సార్ ఏం కొట్టలేదు - ఇంకా అతన్ని మేము ముట్టుకోలేదు. ఓకె సార్. ఓకే'' అంటూ రిసీవర్ పెట్టేస్తూ-

''ఇక నీ ... వెళ్ళవచ్చు. నిరభ్యంతరంగా మా ఎవరిచేతికీ దొరక్కుండా, మాకు ఇబ్బంది కలగకుండా, మా ఉద్యోగాలకు, మా జీవితాలకు ఎసరు పెట్టకుండా వెళ్ళి నీ పని నీవు చేసుకో! ఓ.కే. ఓ.కే. వెళ్ళు నాయనా వెళ్ళు'' అని వ్యంగ్యంగా జగన్‌తో అంటూనే -

'ఏంచేస్తాం కలికాలం! దొంగని పోలీసు పట్టుకున్నా దొరలు వచ్చి విడిపించుకునిపోయే ముదనష్టపుకాలం - అందుకే దేశం ఇలా ఏడ్చింది' అని గొణుక్కుని ''201, 202 ఇకమీదట మీరు ఇలాంటి,ఈకేసుని.చూసీచూడక వదిలేసెయ్యండి. ఇంతవరకూ తెచ్చినా మనం చేసేది, చేయగలిగేది ఏమీ వుండదు'' అని చెప్పి జగన్‌ని పంపించేశాడు.

స్టేషన్ బయటికెళ్ళినవాడు మళ్ళీ వెనక్కి తిరిగి వచ్చి ''సార్ - నేను షీటర్‌గా కాక జగన్‌గా బ్రతకాలనుకుంటున్నా ...'' అన్నాడు.

ఎస్.ఐ. ఆశ్చర్యపోయి - ''ఏమిటిహాయనా నువ్వనేది?'' వ్యంగ్యంగా అడిగాడు.

''అవును సార్-పొద్దుగాల చేసిన ఫైటింగ్ ఆఖరి ఫైటింగ్! ఎందుకంటే మళ్లవేయను ఆ గూండాయిజం,రౌడీయిజం...కారణం నాకు పెళ్ళవుతోంది సార్. బుద్ధిగా వుండి పెళ్ళాంతో కాపురం చేసుకుంటా'' అంటున్న అతని మాటలకు అడ్డువస్తూ ఎస్.ఐ. శ్రీధర్ -

''అన్నన్నా ... ఆపనిమాత్రం చేయకు ఎందుకంటే షీటర్ అన్నది పట్టాలాంటిది. మీకు ఆ ఆయుధమే ఆ పట్టానే మాకన్నా ఉన్నతులుగా వుంచి పైవర్గాలనుంచి రాజకీయాలనుంచి అండ, రక్షణ, పోషణ, ధైర్యం కలిగిస్తున్నాయి. మీరు మాకన్నా గొప్పోరు. ఎందుకంటావా? మీకు అందరి అండా మద్దతు ఘనాలమీద నేరంనుంచి తప్పించుకోగల సత్తా అన్నీ దొరుకుతాయి. పైశాచిక వీరవిహారం చేయటానికి మీకు సపోర్టు వుంది. మాకు మాకో మరి? మాకేముంది? నీతిగా, న్యాయంగా, ధర్మంగా నడుచుకుంటామంటూ ఓత్ తీసుకుని ఈ పట్టం అందుకుని సీటు చేపట్టినా అవన్నీ మేము చేయకుండా అవినీతి, అధర్మం, అన్యాయాలు, రాజకీయాలు, పెద్దలు, అధికారులు అడుగడుగునా మా కాళ్ళకి బంధాలు వేస్తూ మాకు అడ్డుతగులుతూ మా ధర్మాలకు విరుద్ధంగా మమ్మల్ని నడిపిస్తారు. కాదంటే అండమాన్ అడవులకు సాగనంపుతారు. కాబట్టి మాకన్నా అన్నిటా మీరే గొప్పవారైన మీరు ఈ పట్టాలు బిరుదులు వదులుకోకండి'' అంటూ ఆవేశంగా స్పీచ్‌లా ఇస్తోంటే కడుపుమంటతో - జగన్ జాలిగా అతన్ని చూశాడు.

• 'అతనన్నదాంట్లో హండ్రెడ్‌పర్సెంట్ నిజముంది' అనుకున్నాడు మనసులో. గుండాలకి కూడా గుండె వుంటుందికదా.జగన్ వెళ్ళిపోయాడు ఎస్.ఐ.కి నమస్కారం చేసి మరీ.

శ్రీధర్ అతను వెళ్తున్నవైపే చూస్తున్నాడు.

ఫోన్ రింగయింది మళ్ళీ, రిసీవర్ ఎత్తాడు శ్రీధర్.

''హలో'' అన్నాడు. ఓ క్షణంపాటు మౌనంగా అవతలి నుంచి వచ్చే మెసేజ్ విన్నాడు. వెంటనే బయలుదేరుతూ-

''మౌనికను డిస్చార్జ్ చేస్తున్నాడట డాక్టరు - వెళ్ళి తీసుకొస్తాను'' అంటూ బయలుదేరాడు శ్రీధర్ కానిస్టేబుల్స్‌కి చెప్పి.

(సశేషం)


The Largest circulated Telugu women's Monthly

# వనితా జ్యోతి

సచిత్ర మాసపత్రిక

జూన్ '98

రూ.7/-




(3)

సీరియల్

# మోనికా ఐ లవ్ యూ

-జి. రామలక్ష్మి




జీపు అటు వెళ్ళగానే – ఇటు వాణి, రాణి, మాష్టారు వచ్చారు. వారిలో ఎంతో ఆశ, ఆనందం, ఆదుర్దా చోటుచేసుకున్నాయి. వారు రూముదగ్గరకు రావటంతోనే నర్సులు ఎదురుపడి "మీరా! మీ అమ్మకి స్పృహరావటం, వెళ్ళిపోవటంకూడా అయిపోయింది" అన్నారు.

"ఎక్కడికి?" రాణి అడిగింది.

"ఎక్కడికేమిటి? ఓ రోగి ఎక్కడినుంచి ఎవరిచేత ఇక్కడికి రాబడిందో అక్కడికే. వారే తీసుకెళ్ళగా వెళ్ళింది. ఎస్.ఐ.గారు తీసుకెళ్ళారు" మెలకువగా మాట్లాడుతూ చెప్పింది ఓ నర్సు.

అయ్యో! ఆలస్యంగా వచ్చామా? అమ్మని చూడటం, మాట్లాడటం, మిస్సయ్యామా? ఇప్పుడెలాగ? పోనీ స్టేషన్‌కే వెళ్ళి అమ్మని చూసి కలిసి మాట్లాడదాం. ఒకరితో ఒకరు బాధగా చర్చించుకున్నారు. చేసేదిలేక ఆ ఆవరణ అంతా ఒకసారి తిలకించి, వడివడిగా అడుగులేస్తూ గేటువైపుకు నడకసాగించారు.

"బాధపడకండి. ఏంచేస్తే బావుంటుందో ఆలోచించేద్దాం. దైవన్యాయానికి వ్యతిరేకంగా ఏమీచెయ్యలేం కదా" అన్నారు మాష్టారు.

ముగ్గురూ బయటికి నడిచారు.

మౌనికను ఆరోజు కోర్టులో హాజరుపరుస్తాడు ఎస్.ఐ. శ్రీధర్. మౌనిక మౌనంగా బోనులోనిల్చుంది. అక్కడంతా కోలాహలంగా వుంది. గుసగుసలు, కబుర్లు, నవ్వులు అంతా సందడిగా గొడవగొడవగా వుంది.

జడ్జి తన సీట్లో కూర్చుంటూ అందర్నీ ఒకసారి చూసి సుత్తితో మూడుసార్లు బల్లమీద కొడుతూ "సైలెన్స్ సైలెన్స్" అనగానే సందడి తగ్గి అందరూ ఆదుర్దాగా చూస్తూ కూర్చున్నారు.

వాణి, రాణి, మాష్టారు మొదటి బెంచీలో కూర్చున్నారు. రాణికి కన్నీళ్ళు తిరిగాయి.

అదిచూసి మాష్టారు "అమ్మకేం కాదు. కేసు తనపక్షమే నెగ్గుతుంది. ఏడవకమ్మా" అన్నారు.

"అదికాదు మాష్టారూ పాపం అమ్మ" అంటూ ఏదో చెప్పబోతుంది

"ఏడవద్దన్నానా? అమ్మకేం పర్వాలేదు, కంగారులేదు. దేవుడు మన పక్షమే నిలిచి అమ్మని కేసునుంచి బయటికి తెప్పిస్తాడు."

లాయర్ మౌనికదగ్గరకు వచ్చి భగవద్గీత చూపిస్తూ "దేవుడిమీద ప్రమాణంచేసి అంతా నిజమే చెప్తాను, అబద్ధం చెప్పను.."

"దేవుడిమీద ప్రమాణంచేసి అంతా నిజమే చెప్తాను అబద్ధం చెప్పను."

"వెరీగుడ్. నీ పేరు"

"మౌనిక"

"భారత స్త్రీ సాంప్రదాయాలకు, కట్టుదిట్టాలకు, కొన్ని హద్దులకు, ఆకాంక్షలకూ కట్టుబడుంటుంది. అవునా?"

"అవును!"

"అలాంటిది చేజేతులా హత్యలు గావించగలదా?"

"గలదు. తప్పనిసరనిపించినపుడు"

"నో. దటీజ్ ఇంపాజిబుల్"

"ఇంపాజిబుల్ అవడానికేముంది? పాసిబుల్ అవడానికి నేనే... నేనే చేశాను అటువంటి పని."

"ఎందుకుచేశావ్? నీకిష్టం లేకుంటే అతన్ని వదిలి వేరే జీవితం ఏర్పర్చుకోవచ్చుకానీ హత్యచేసి చట్టం నీచేతుల్లోకి తీసుకోవాలనుకుంటే అది నేరంకాదా?"

"న్యాయం, చట్టం, నేరం వీటితో నాకు పనిలేదు. నన్ను బాధిస్తూ, వేధిస్తూ నాకు నరకాన్ని చూపించిన నా భర్తని చంపటమే నాకు గత్యంతరం అయ్యింది"

"అయినా ఏ భార్యా భర్తని చంపాలనుకోదు, చంపదు. తన పవిత్రతను చెరుపుకోవాలనుకోదు. అలా చేసిన ఆడది కులటగా సంఘంలో పిలవబడుతుంది."

"అబ్జెక్షన్ ఓవర్‌రూల్." జడ్జి హెచ్చరిక.

"సారీ మిలాడ్. అంటే నువ్వే ఈ హత్యచేశానంటూ ఒప్పుకుంటున్నావన్నమాట."

"ఎన్నిసార్లు చెప్పాలి - నేనే ఈ హత్య చేశాను. నాకు వెంటనే మరణశిక్ష విధించండి. ఈ ప్రశ్నల వేధింపులు నేను భరించలేను" అంటూ అరిచింది మౌనిక.

"చూడమ్మా... ఈ హత్యచేయడానికి గల బలమైనకారణాలు నీవు చెప్పగలిగితే శిక్షలో మార్పు, కొంత న్యాయంజరిగే అవకాశం వుంది" అంటూ నచ్చచెప్పబోయింది జడ్జి.

"నో మిలాడ్! నేను హంతకురాలిని. నాకు మరణదండనే సరైన శిక్ష. వాదనలు, ప్రతివాదనలవల్ల ప్రయోజనంలేదు. నేను నా నేరం ఒప్పేసుకుంటున్నాను."

"ఒకే. నేరం చేశానని నీవు ఒప్పుకున్నా ఏ శిక్ష విధించాలో నిర్ణయించాల్సింది నేను. ఐపీసీ చట్టం" అంటూ జడ్జి ఏదో రాసే టైముకి

"ప్లీజ్ వైట్ మిలాడ్ ..." అంటూ ప్రవేశించింది లాయర్ హేమ. ఆమెని చూసి మౌనిక ఆశ్చర్యపోయింది.

హేమ మౌనికనుచూసి చిరునవ్వు నవ్వి "మిలాడ్ ఇంతవరకూ ఏ దోషీ, ఏ ముద్దాయికూడా అతిచిన్న నేరం దగ్గరనుంచి అతిపెద్ద నేరంవరకూ కూడా తాను ఆనేరం చేశానని ఒప్పుకోటం జరగలేదు. అదీ ఇంత సునాయాసంగా. పోలీస్‌స్టేషన్లో దెబ్బలు తినో, కోర్టులో వాదనలు, ప్రతివాదనలు తీవ్రంగా జరిగాకో, నేరం రుజువయ్యాక మాత్రమే అంగీకరించటం జరుగుతోంది. అలాంటిది ఏవిచారణ జరగకుండానే ఆమె నేరం ఒప్పుకోవటమేకాక శిక్షకూడా తనకి ఏది విధించాలో చెప్తోందంటే దాని వెనుక ఏదో బలమైన కారణం వుండుంటుంది. అసలు ఈ హత్య తనే చేసిందా అన్న అనుమానంకూడా కలుగుతోంది కాబట్టి మిలాడ్ మరొక్కసారి కేసు బాగా విచారించి చూడండి" అని

మౌనికనుచూస్తూ "నీకు నువ్వు దోషివని, శిక్షకూడా నిర్ణయించుకుని చెప్తుంటే అది అమలుపర్చడానికి ఇది ఇల్లుకాదు, కోర్టు" అంది.

"మిలాడ్ నాకొక అవకాశం ఇస్తే ఈ కేసు పూర్వాపరాలు సేకరించి మీ ముందుంచుతాను. పదిమంది దోషులను శిక్షించవచ్చుకానీ, ఒక్క నిర్దోషిని శిక్షించడం మన వృత్తికే అవమానం" అంది హేమ.

"కేసు వచ్చేనెల ముప్పయికి వాయిదావేయటం జరిగింది. ఈలోగా వివరాలు సేకరించి కోర్టులో సబ్మిట్ చేస్తే దాన్నిబట్టి తీర్పు చెప్పబడుతుంది" అంది జడ్జి.

హేమని మౌనిక కోపంగా చూస్తుంది. హేమ నవ్వుకుంటుంది.

★ ★ ★

"రాణీ అన్నంతిందువుగాని రామ్మా"

## జరిగినకథ

"కేవలం ఆ నాలుగుమాటలకే నాజీవితాన్ని నాశనం చేశాయి" అంటూ చెప్తున్న మౌనిక బోనులోనే కుప్పకూలిపోయింది. తల్లిని చూడటానికి వచ్చిన రాణి, వాణి వచ్చి చెప్పిన మాటలు విని మాష్టారితో తిరిగి ఇంటికి వెళ్ళిపోయారు. మౌనిక స్పృహలోకి వచ్చాక తీసుకెళ్ళడం మంచిదని డాక్టర్ ఎస్.ఐ. శ్రీధర్‌తో చెప్తాడు. (స్టేట్‌మెంట్ జరుగుతుండగానే ఫోన్ అందుకున్న ఎస్.ఐ. "వచ్చేస్తున్నాను సార్" అంటూ ఫోన్ పెట్టేస్తాడు.) మౌనికను తీసుకురావడానికి శ్రీధర్ హాస్పిటల్‌కు బయల్దేరాడు.

(ఇక చదవండి)

## ఇదీ నిజం

# ప్రసూతి మరణాలు

మనదేశంలో ప్రసవించే ప్రతి లక్షమందిలో 572 మంది మహిళలు ప్రసవసమయంలో మరణిస్తున్నారు. అభివృద్ధిచెందిన దేశాలతో పోల్చుకుంటే ఈసంఖ్య మనదేశంలో 100% ఎక్కువగా వుంది. బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఇలా మరణిస్తున్నవారిసంఖ్య ఎక్కువగా వుంది. కేరళ రాష్ట్రంలో ప్రసూతి మరణాలసంఖ్య చాలాతక్కువగా వున్నట్లు రికార్డులు తెలియచేస్తున్నాయి. ఆ తర్వాత తమిళనాడు, మహారాష్ట్రల్లో కూడా తక్కువే.

మరణిస్తున్నవారిలో 46.6 శాతం మహిళలు గర్భవతులుగా వున్నప్పుడు సరియైన సూచనలు పాటించకపోవడంవల్ల, 18.3 శాతం మహిళలు ఆర్థిక, సామాజిక కారణాలవల్ల, మత్తుపదార్థాలు సేవించడంవల్ల, ఆరోగ్యసూత్రాలు తెలియకపోవడంవల్ల మరణిస్తున్నారు. రవాణాసౌకర్యాలు సరిగా లేకపోవడంవల్ల 13.7 శాతం, బంధువులు, కుటుంబసభ్యుల సహకారం లేక 25.4 శాతంమంది, ఆరోగ్యపరీక్షలు జరిపించడంలో



అలసత్వం, రక్తం ఎక్కించే సౌకర్యాలు తగినంతగా లేకపోవడంవల్ల 13.9 శాతంమంది మహిళలు ప్రసవసమయంలో మరణిస్తున్నారు.

— జ్యోతి




''నాకు ఆకలిగా లేదు. మీరూ, అక్కా తినండి.''

''నాకూ వద్దు'' అంది వాణి.

''మీరు తినకుంటే నేనుమాత్రం భోజనం చేస్తానా? సహిస్తుందా! నాకూ వద్దు'' అంటూ మాస్టారు వాలుకుర్చీలో కూర్చున్నారు.

''నాకంటే ఆకలిగాలేదు. మీకే మైంది తినడానికి''

''నీకు ఆకలికాదు. ఆందోళనగా వుండి మనసు బాగోలేదు కదూ'' అడిగారు మాస్టారు.

''అవును.''

''మాకుమాత్రం బావుందా?'' అన్నారు మాస్టారు.

''అమ్మ తను నేరస్తురాలని ఒప్పేసుకుంటోంది'' అంది రాణి.

''అవును. నేరంచేసినా ఒప్పుకోటంవల్ల శిక్ష తగ్గించే అవకాశం, కేసు మాఫీఅయ్యే అవకాశం వుంటుంది'' అంది వాణి.

''అయితేనేం విచారణలో అన్ని విషయాలు రాబట్టేక శిక్ష అమలుపరుస్తారు. అలాకాక అమ్మ అలుసైపోతూ విచారణే జరగనీయకుండా చేయడం నాకేం నచ్చలేదు'' అంది రాణి.

''విచారణవల్ల 'ఇంటిగుట్టు లంకకు చేటు' అన్నట్టు ఇంటి విషయాలు, జీవితచరిత్రలు బయటపడటమే తప్ప మొదటైనా, ఆఖరైనా వాళ్ళు విధించే శిక్ష ఒకటే'' వాదించింది వాణి.

''అందుకే నువ్వంటే నాకు కోపం. ఏదీ అర్థంచేసుకోవు. అమ్మకు మరణశిక్షపడితే నీకానందమా?''

''అవి నేనన్నానా? విచారణ జరిగినా వేసే శిక్ష ఒకటే. దానికి చరిత్రలు తిరగేయడమెందుకని అమ్మ ఉద్దేశం కాబోలు'' అంది వాణి.

''అలాగని చూస్తూ ఊరుకుంటామా? ఏదోఒకటి ఆలోచించాలి.. మాస్టారూ పోనీ సమయానికి వచ్చి అమ్మవైపు మాట్లాడిన లాయర్ హేమగారిని కలుద్దామా?'' అంది.

''కలవచ్చు... కానీ ఏంలాభం?''

''ఏం లాభం అంటారేమిటి మాస్టారు? ఆవిడ అమ్మ చిన్ననాటి స్నేహితురాలు. ఆ అభిమానంతో అమ్మని రక్షించాలని సమయానికి వచ్చింది. ఆవిడని బ్రతిమాలి ఏదైనా మార్గం చెప్పమందాం'' అంటుంటే

''ఆవిడమాత్రం కాపీలాగదా? అప్పుడైనా శిక్షలో మార్పుంటుందో లేదోకానీ జీవితచరిత్రలు బయటికి రావా?'' కోపంగా అంది వాణి.

''ముందు నువ్వు నోరుమూసుకో. చరిత్రలు తిరగేస్తేనే ఆధారాలు కనిపించేది. ముందు అమ్మని రక్షించుకోటం నా బాధ్యత. మీరు వస్తే రండి, రాకుంటే నేనే వెళ్ళి ఆవిడ్ని కలిసి మాట్లాడలాను'' అంది.

''రండి ముందు భోజనాలు కానిద్దాం'' అన్న మాస్టారిమాటతో లోపలికి నడిచారు రాణి, వాణిలు.

★ ★ ★

'లాయర్ హేమ' అన్న అందమైన నేమ్‌బోర్డ్ వున్న ఆ ఇంటిముందు నిలుచున్నారు రాణి, వాణి, మాస్టారూ.

గేటుబయట బల్లమీద వాచ్‌మెన్ కూర్చునే నిద్రపోతున్నాడు. లోపలున్న అల్సేషన్‌డాగ్ అరుపుకి వాచ్‌మెన్ గబుక్కున కళ్ళుతెరిచి ''ఎవరుకావాలి'' అడిగాడు.

''లాయర్‌గారికోసం వచ్చాం'' అంది రాణి.

''అమ్మగారు ఇంట్లో లేరు''

''ఎక్కడికెళ్ళారు'' మాస్టారడిగారు.

''ఎక్కడికెళ్ళేది పనివాళ్ళకూ, వాచ్‌మెన్లకు చెప్పివెళ్తారా ఈ పెద్ద వాళ్ళు? వుంటే వున్నారంటాం, లేక పోతే లేరని చెప్తాం'' కాస్త విసుగ్గా అన్నాడు.

''పోనీ ఊళ్ళోనే వున్నారా?'' అంది వాణి కాస్త కోపంగా.

''ఊళ్ళోనే వున్నారమ్మా. బయటికెళ్ళారు. ఎప్పుడొస్తారో తెలియదు'' అన్నాడు.

''లోపలికెళ్ళి కూర్చుంటాం. ఆవిడ వచ్చేదాకా వైట్‌చేస్తాం'' అంది రాణి.

''మీ ఇష్టం. కూర్చుంటానంటే కూర్చోండి. కానీ ఆయమ్మ ఎప్పుడొస్తుందో నాకే తెలియదు'' అన్నాడు.

''ఏంఫర్వాలేదు కూర్చుంటాం'' మొండిగా అంది వాణి.

''సరే మీ ఇష్టం. ముందెళ్ళి కుక్కని కట్టి వస్తా''నంటూ వాచ్‌మెన్ లోపలికెళ్ళి కుక్కను కట్టేసి వచ్చి గేటుతీసి ''వెళ్ళండి'' అన్నాడు.

ఓ పది పదిహేనుమెట్లవరకూ వుంటాయి వరండా చేరడానికి. బల్ల మీద కూర్చున్నారు ముగ్గురూ. అక్కడినుంచి కిందికిచూస్తే చాలా అందంగా కనిపిస్తోంది తోట. 'మొత్తానికి చాలా అందమైన, విశాలమైన భవంతే కట్టిందీవిడ.ఎంతైనా అదృష్టం కలిసిరావాలి.ఒకే జాతివాళ్ళయితేనేం, ఒకే బెంచిమేట్స్, ఒకే ఈడువాళ్ళు, ఒకే కాలేజీవాళ్ళు అయితేనేం ... అమ్మకీ, ఈవిడకీ జీవితాల్లో, అంతస్తుల్లో, హోదాల్లో ఎంత తేడా?' అనుకున్నారు రాణి, వాణిలు ఎవరికి వారే తమ మనసుల్లో.

'లాయర్ తను గోడు వింటుందా? పొంతలిడ్డలాంటి మౌనికకు న్యాయం చేకూరుస్తానంటుందా? అసలు వీలవుతుందంటుందా లేక నో అంటూ పెదవి విరుస్తుందా' అని మనసులో అనుకుంటూ పైకి మౌనంగా కూర్చున్నారు మాస్టారు.

గంటలు గడుస్తున్నాయి. హేమ వచ్చే జాడ ఏమాత్రం కలగలేదు.

ఆకలి, నీరసంతోపాటు శోష వస్తున్నట్టుగా అనిపించింది అలా కూర్చునుండటంమూలాన ఆ ముగ్గురిలో.

ఇక లాభంలేదనుకుని ఒకరి ముఖాలొకరు చూసుకుని సైగ చేసుకున్నారు వెళ్ళిపోదామా అన్నట్టు.

''చూడుబాబూ చాలాసేపైంది మేమొచ్చి. బహుశా భోజనానికైనా రాకపోతారా ఇంటికన్న ఆశతో కూర్చున్నాం. ఇక కూర్చోలేకపోతున్నాం. వెళ్తున్నాం ...'' అంది రాణి వాచ్‌మెన్‌ని పిలిచి.

''నేను ముందే చెప్పానుగదమ్మా. ఒంటిగంటా రెండు మధ్యలో వస్తే భోజనానికొస్తారు. రెండు దాటిందంటే రారు. టైము మూడైంది. ఇక రారు'' అన్నాడు.

వీళ్ళు బయటికి నడుస్తుంటే మాస్టారుమాత్రం ఆగి ''అసలు ఊళ్ళోనే వుండివుంటారా బాబూ?''

''అదీ తెలవదు. చెప్పాపెట్టకుండా ఊరెళ్ళిపోతుంటారు. అడిగే ధైర్యం ఎవరికి? ఎక్కడికెడుతున్నారో, ఎప్పుడొస్తారో..'' అన్నాడు వాచ్‌మెన్.

''మా అదృష్టం అలా అయింది ఎక్కడికెళ్ళినా ముడికాళ్ళు అడ్డుపడుతూ.. వస్తాం బాబూ'' అంటూ ముందుకు సాగిపోతుంటే

వాచ్‌మెన్‌కే జాలేసి ''ఎవరొచ్చి వెళ్ళారని చెప్పాలండీ ఒకవేళ అమ్మగారెప్పుడొచ్చినా'' అన్నాడు.

''మేమంటూ ఆవిడకు తెలియదు. మాకూ ఆవిడ కోర్టులోనే తెలిసింది ఓ మంచి వ్యక్తని'' అంటూ రాణి, వాణిలను చేయకోవాలని గబ

# వీరభక్తి!



అతని పేరు నాగనాయక్. వయస్సు 42. అన్ని అలవాట్లతో నిండా మునిగిపో యాడు. భమ్‌భమ్‌బాబా అనే అయన్ని నమ్మాడు. కొద్దిరోజుల్లో అతను అలవాట్లన్నీ వదిలేశాడు! బాబాపై ప్రేమ మరింత పెరిగిపోయింది. తనను బాబా ఏమీకోరలేదనీ అయినా తాను అయనకు ఏదో ఒక కానుక ఇస్తాననీ అన్నాడు. ఒకరోజున తన ఎడమచేతిని నరికి బాబాకు ఇచ్చాడు. ఇది చూసి అతని బంధువులు, మిత్రులు గోడుపెట్టారు. నాగనాయక్ ఏకలవ్యునిలా వున్నాడు గదూ?

– కొడిమెల

గజా నడక సాగించారు.

వాళ్ళు కనిపించేదూరంవరకూ అలా చూస్తూనే వున్నాడు వాచ్‌మెన్.

ఇంతలో కారు వచ్చి ఆగింది.

"అమ్మగారూ మీకోసం ఎవరో ఇప్పటిదాకా కూర్చుని వెళ్ళారు. ఇదిగో ఆళ్ళు అలా వెళ్ళారు. మీరిలా వచ్చారు" అంటుంటే-

"లాయర్నికదా ఎవరో ఒకరు వస్తూపోతూ వుంటారు. వుంటే మాట్లాడలారు. లేదంటే మళ్ళీ వస్తారు" అంది.

వాచ్‌మెన్ తలాడించాడు.

హేమ సరాసరి పడకగదిలోకెళ్ళి నడుంవాల్చింది.

వంటమనిషి వచ్చి "అమ్మా భోజనంచేస్తారా? కాఫీ పంపమంటారా!" అనడిగింది.

"కాఫీ పంపు చాలు. టైమ్ దాటిపోయింది. ఇక తిన్నా సహించదు" అంది.

కాఫీ తాగి "మళ్ళీ నేను బయటికెళ్ళాలి. ఓ గంట పడుకుంటాను. గంట కాగానే లేపండి" అంటూ నడుంవాల్చింది.

★ ★ ★

"నమస్తే సార్"

"ఏమిటీ" విసుక్కుంటున్నట్టుగా అడిగాడు మినిస్టర్.

"నమస్కారం పెట్టాలికదా సార్. మీరు గొప్పోళ్ళు. మా జీవితాలు మీ చేతుల్లో పెట్టుకున్నోళ్ళు. మిమ్మల్ని నమ్ముకుంటే, మీకు దయ కలిగితే కదా సార్ మాలాంటివాళ్ళం బ్రతకగలిగేది."

"ఇంతకీ నీ పేరేంటి? నీకొచ్చిన బాధేమిటి? నావల్ల నీకేం సాయం కావాలి?" అడిగాడు మినిస్టర్.

"నా పేరు శ్రీధర్. నేను ఎస్.ఐ.గా పనిచేస్తున్నాను. ఎంత సిన్సియర్‌గా పనిచేస్తున్నా నన్ను భద్రాచలం అడవులకి గిరాటేశారండీ ... నేనా అడవుల్లో వుండలేను, పనిచేయలేనూ..."

"అందుకనీ?"

"నా ట్రాన్స్ఫర్ ఆపాలి. అది మీరు తలుచుకుంటేకానీ జరగదు" అంటూ మినిస్టర్ కాళ్ళు పట్టుకున్నాడు శ్రీధర్.

"అంతా అయిపోయాక వస్తే నేనేం చెయ్యగలనయ్యా ... ముందే ప్రపోజల్‌లో వుండగానే, వార్త నీ చెవినపడగానే వచ్చి చెప్పాలి" అంటూ విసుక్కున్నాడు.

"ఇంకా ఆర్డర్స్ అందుకోలేదు సార్. ఇవ్వాళో రేపో అందుకోవాలనే తెలిసి పొద్దుటినుంచి ఇక్కడే పడిగాపులుకాస్తున్నాను. మీ దయాభిక్ష కావాలి సార్" కంటతడి పెట్టుకుంటూ అన్నాడు శ్రీధర్.

"అబ్బ కుదరదన్నాను కదా" అని లోపలికి వెళ్ళబోయాడు.

అంతలో "సార్" అన్నమాట వినిపించి వెనక్కి చూసి నవ్వుతూ వెనక్కి వచ్చాడు.

అయన్ని వెనక్కి రప్పించగలిగింది ఎవరా అని చూసిన శ్రీధర్ ఆశ్చర్యపోయాడు. తను రౌడీషీటర్‌గా బంధించి నిశీని పెట్టిన జగన్.

"హలో సార్" మినిస్టర్‌ని విష్ చేశాడు. శ్రీధర్‌ని చూసి "బాగున్నారా సార్?" అంటూ అడిగాడు.

మినిస్టర్ "హలో ... ఏంటి జగన్ నేను చెప్పిన పనులన్నీ ముగించి వచ్చేనా?" అన్నాడు.

"మొత్తం పనులన్నీ కంప్లీట్‌చేసు కొచ్చా..." అంటూ అయనందించిన డబ్బుకట్ట అందుకని జేబులో పెట్టుకుని "ఏందిసార్ మన ఎస్.ఐ. ఏదో పరేషాన్‌లో వున్నట్టున్నాడు" అన్నాడు.

టూకీగా చెప్పాడు మినిస్టర్.

- "పాపం సార్. ఈ ఎస్.ఐ. చాలా మంచోడు. కంత్రీగుణం లేదు. ముక్కుసూటిగా పోయినా నా అసుంటోళ్ళు నీ అసుంటోళ్ళకి చాలా అవసరమని చూసీచూడక వదిలేస్తడు. జర మీరెట్లాగైనా ఈ సార్‌ని ఈడే ఆపాలి ... ఇది ఈ జగన్ కోరిక" అన్నాడు జగన్.

"ఇంక నువ్వు చెప్పాక కాదంటానా? నీకు నచ్చితే! ఈరోజే ఎంక్వయిరీచేసి అతన్ని ఇక్కడే వుండేలా చేస్తాను ... సరేనా!" అన్నాడు.

"థాంక్స్ సార్. మనిషిలోడు. మాట సహాయం ... ఖాకీబట్టలకి కష్టసం వుంటుందేమోకానీ గూండాలకి గుండె రాయిలా మాత్రం వుండదని ఈ మాట సహాయంతోనైనా పనిజరిగితే - అది వాళ్ళు గమనిస్తే అంతే చాలు" అన్నాడు జగన్.

'ఈరోజు నువ్వేకనక సమయానికి వచ్చి అడ్డంగా అడ్డుపేయకుండే నా పని అడవులపాలేకదా' అని మనసులో అనుకుని మినిస్టర్ దగ్గర సెలవు తీసుకుని జగన్‌ని చూస్తూ "మీలాంటి గూండాలు, రౌడీలేరా ఒక్కోక్కసారి మాలాంటివాళ్ళకి ఆధారం" అంటూ బయటకు వెళ్ళిపోయాడు.

★ ★ ★

(సశేషం)


## ఆంధ్ర రాష్ట్ర భక్త మహాశయులకు ఒక దైవాంశమయిన సుస్వాగతము

తమిళ రాష్ట్రమునలో యుండు మిక్కిలి ప్రఖ్యాతి చెందిన సమయపురం దయాపరులైన శ్రీ ముత్తుమారి అమ్మవారి కృపవల్ల గత 25 సంవత్సరములుగా తమిళ రాష్ట్ర భక్త జనుల యొక్క కుటుంబములోను, జీవితములోను సకల సుభిక్షములు, ఐశ్వర్యములు ఏర్పరచి తమిళ రాష్ట్రజనుల మధ్య పెంచిన పేరు ప్రతిష్ఠలు పొందిన స్వర్గీయులైన మహాలక్ష్మి రాజశ్రీ ఎస్. భగవతీ అమ్మవారి




కుమారుడు మరియు పారంపర్య వృత్తి వారసులైన సమయపురం శ్రీ మహాశక్తి ఆశీస్సులు పొందిన దేవి ఉపాసకులు, వేద వాక్కులైన శ్రీ శ్రీ శ్రీ ఎస్. శాస్త్రీ దాస్ స్వాముల వారి యొక్క దైవ కృప వలన తమ కుటుంబము లోను, జీవితములోను ఉన్న మంచి చెడులు



తెలుసుకోవటానికి, భవిష్యత్తు గురించి తెలుసుకోవటానికి తమ న్యాయమైన తలంపులు విజయవంతమవుటకును, వివాహములో ఆటంకములు ఉన్న ఆడవాళ్ళు, మగవాళ్ళును వివాహమయ్యి అనేక సంవత్సరములుగా సంతాన ప్రాప్తి లేనివాళ్ళను వేయుచున్న స్మృతి, ఉద్యోగములో అదృష్టం లేని వాళ్ళను, మరియు తమ కుటుంబములో యుండు అన్ని విధమైన సమస్యలకు స్వాముల వారిని నేరులో దర్శించి, అమ్మవారి కృపను పొంది, తమ కుటుంబములోను, జీవితములోను అన్ని విధమైన అభివృద్ధులు, లాభములు అష్టలక్ష్మి కటాక్షములు, సకల సౌభాగ్యములు పొందవచ్చును. తాను స్వయముగా రాలేని వారు తమ పేరు, వయస్సు, సమస్యలు, కోరికలు ఏమిటనేది వివరముగాను, స్పష్టము గాను ముఖ్యముగా తెలుగులో రాసి తమ చిరునామాతో రెండు రూపాయలు స్టాంపులు జతపరచి SRI S. SASTHRI DASS SWAMIGAL SAKTHI NILAYAM, P.O. BOX NO. 619, TRICHY - 620 008. TAMIL NADU. అనే చిరునామాకు పంపించినచో దానిని అమ్మవారి విశేషమైన పూజలో యుంచి అమ్మవారి దైవ వాక్యమును, ప్రసాదమును పంపించబడును. గమనిక: స్వాముల వారిని ప్రతి శుక్రవారము Sakthi Nilayam, No 44, Chinnakammala Street, Trichy - 620 008. అనే విలాసములో సంప్రదించండి.

మీ సమస్యలను కోరికలను అన్నియు తెలుగులో మాత్రమే వ్రాయండి


THE LARGEST CIRCULATED TELUGU WOMEN'S MONTHLY
వనిత జ్యోతి
జీవనయాగం
కొత్త సీరియల్ ప్రారంభం
జీవంలేని ఎడారిలో
వక్షోజాలలో గడ్డలు

సీరియల్

# మోనికా ఐ లవ్ యూ




"గుడీవినింగ్ సర్ ..." ఆ మాటకి తలెత్తి చూశాడు ఎస్.ఐ. శ్రీధర్ ...

"గుడీవ్నింగ్ ... రండి, కూర్చోండి ..."

"నా పేరు ..."

"హేమ ... యు ఆర్ లాయర్ ..."

"అవును. మీకెలా తెలుసు?" ఆశ్చర్యంగా అడుగుతూ వచ్చి ఎస్.ఐ. ఎదురుగా వున్న సీటులో కూర్చుంది.

"ఆ రోజు కోర్టులో మీరు ఎంటరయి-కోర్టు కేసు వాయిదా వేయించినప్పుడు మీపేరు విన్నాను. మీరు హైకోర్టు లాయరని తెల్సుకున్నాను. చెప్పండి".

"మోనిక నా బెస్ట్‌ఫ్రెండ్. నా పర్సనల్ రిస్క్‌తో ఆమెకు బెయిల్ ఇవ్వటానికి వచ్చాను. ఇదిగో బెయిల్ పేపర్స్!"

"కానీ కేసు జరుగుతోంది...ఆమె తరచు కోర్టుకి హాజరవుతుండాలి... ఇలాంటి సమయంలో బెయిల్" అంటుండగా -

"ఏం పర్వాలేదు. నా పర్సనల్ రిస్క్ అని చెప్తున్నాను కదా! తర్వాత ఆమె నాకు దగ్గరగా ఉంటే పూర్తి వివరాలు సేకరించి, నిజానిజాలు తెలుసుకుని కాస్త హెల్ప్ చేసేందుకో, కేసు మాఫీ అయ్యేందుకో నేనామెకు ఉపయోగపడ్తానని నా నమ్మకం..."

"అంటే?" ఆశ్చర్యంగా అడిగాడు ఎస్.ఐ.

"అవును ఎస్.ఐ.గారూ... ఆమె చాలా అభిమానవంతురాలు. పట్టుదల మనిషి, అంతకన్నాకూడా మహా మొండి ఘటం...నాకెందుకో ఆమె ఏదో నిజం దాచి, నిందని ఆమెపై వేసుకుంటోందా, ఎవరికోసం ఈ హత్య చేసింది, ఎవరు చేస్తే తనమీద వేసుకుంది, అసలిలా ఎందుకు ప్రవర్తిస్తోంది అన్నది నా ఆలోచన. అదీ నేను చిన్ననాటి స్నేహితులం-దాని సంగతి పూర్తిగా నాకు తెలుసు! అందుకే ఈ కథ వెనక వున్న అసలురహస్యం బయటకు తీసి-నిజం నిరూపించి, తనకి న్యాయం చేకూర్చినప్పుడే, నిజంగా దానికి నేను స్నేహితురాల్ని అనిపించుకునేది" అంటున్న హేమ మాటలకి ఎస్.ఐ. అడ్డువస్తూ-

"అయితే మీరు ఈ బెయిల్ పేపర్లపై సంతకం చేసి ఆమెని తీసుకెళ్ళవచ్చు" అన్నాడు.

''సరే'' అంటూ హేమ సంతకం చేసి బెయిల్ పేపర్స్ ఇచ్చింది.

కానిస్టేబుల్స్ వెళ్ళి సెల్ తాళం తీసి మౌనికను తీసుకువచ్చారు.

హేమను చూడగానే మౌనిక దుఃఖం ఆగలేదు. వెక్కి వెక్కి ఏడ్చింది.

హేమ ఆమె కళ్ళు తుడిచి ఆమెని నడిపించుకుంటూ వెళ్ళి కారు డోరు తీసింది. మౌనిక ఎక్కి కూర్చుంది. హేమ కూడా కారెక్కి కారు స్టార్ట్ చేసింది.

★ ★ ★

- ఆరుబయట మంచం వేసుకుని వెల్లకిలాపడుకుని ఆకాశం వంకే చూస్తూ చుక్కలే లెక్క పెడుతుందో, బతుకులే భారమైపోయాయేమిటా అనే ఆలోచిస్తోందో తెలియనిరీతిలో పడుకునుంది రాణి.

అదిచూసిన వాణికి చెల్లెలిమీద కించిత్ జాలి పుట్టుకొచ్చి 'పాపం పిచ్చిపిల్ల, తనలో తానే మదనపడిపోతుంది. అమ్మ విషయంలోనా, మరేదైనా విషయంలోనా? ఏదో చెప్పదు, విచారంగా, మౌనంగా వుంటుంది. తనలో తానే ఏడుస్తుంది. అమ్మ గురించి అందామా అంటే, ఆ బాధ తనకీ వుందికదా, చిన్నతనం ఎలా ఎక్కడ గడిచిందో, కాస్త ఊహతెలిసే సమయానికి మాష్టారింట్లో చేరాం. అప్పటినుంచి రోజులు బాగానే వున్నాయి. కాలేజీలో చేరేవరకు ఒక సంబరం. చేరాక ఒక సంకటం.

మదన్‌తో పరిచయం. 'మదన్ మంచివాడా కాదా? ప్రేమించతగ్గ వయసు కాదేమో తమది! నిజంగా ఇది ప్రేమేనా? మదన్ వెనక వెళ్ళిన మరి ఆ పిల్లెవరు? ఛీ, ఏమిటి నా ఆలోచనలు ఇలా అస్తవ్యస్తంగా వున్నాయి. బహుశా అమ్మనీ, ఆమె స్నేహితురాలు లాయరు హేమగారిని కల్సుకోలేకపోయినందుకు కాబోలు. ఈ మాష్టారేంటి? ఏంపట్టించుకోరు. అదే తన కూతురైతే ఇలా ఊరుకుంటారా? అయ్యో మాష్టారిని కూడా నా మనసు ఆడిపోసుకుంటోందా? పాపం ముసలాయన, ఏడబ్భై, పలుకుబడి లేని మనిషి, ఇంకానయం అమ్మకీ, మాకూ ఇంత చోటిచ్చి ఆదుకున్నారు. అమ్మలేకున్నా మా ఇద్దరికీ ఇంత ఆదరణ చూపిస్తున్నారు. పాపం మాష్టారు... ఇలా పరిపరివిధాల ఆలోచనలోపడిన వాణి మెల్లగా చెల్లెల్ని చేరింది.

రాణి 'దీనికేంటి ఇంత మంచి బుద్ధి, ప్రేమ, జాలి పుట్టుకొచ్చాయి ఈ రోజు' అనుకుంటూ అక్కని ఆశ్చర్యంగా చూసింది.

''రాణీ... ఏంటమ్మా ఆలోచిస్తున్నావు?'' అడిగింది.

''...'' రాణి మౌనం.

''మంచైనా, చెడైనా, ఏదైనా చెప్పుకుంటేనేకదా తెలిసేది... అమ్మ గురించా?''

''ఊఁ!'' కన్నీళ్ళొచ్చాయి ఉలికి ఉలికి.

''నాకుమాత్రం అమ్మ గురించి ఆలోచనా, బాధా లేదా - ఏం చేస్తాం? హాస్పటల్లో అమ్మ మిస్సయింది. పోలీస్‌స్టేషన్‌కి వెళ్తే అప్పుడే కోర్టుకి తీసుకెళ్ళారన్నారు. కోర్టులో మాట్లాడనివ్వలేదు, లాయర్ ఇంటికెళితే- ఆవిడ జాడ ఊసు తెలవలేదు. రేపు ఇంక పోలీస్ స్టేషన్‌కే వెళ్ళి అమ్మని కలిసి మాట్లాడి, ధైర్యం చెప్పి వద్దాము. అంతకన్నా మనమేం చేయగలం చెప్పు. రేపు తప్పక అమ్మని కలిసి మాట్లాడివద్దాం. సరేనా?'' అంటూ వాణి రాణికి నచ్చ చెప్తూంటే-




ఇంతలో మాష్టారు వచ్చారు.

వాణి ఆయన్ని కూర్చోనిచ్చి- ''ఇంతసేపయిందేం తాతయ్యా?'' అంది.

ఆయనే కాదు, రాణీ ఆశ్చర్యపోయింది. ఆ సంబోధనకి-

''ఏమన్నావమ్మా...?''

''తాతయ్యా అన్నాను!''

''ఏ ఇవ్వాళ ఆ సంబోధన?''

''అమ్మకి మీరు మష్టారు... అమ్మ చిన్నతనం నుంచీ మీరు చదివించారు. ఓ పదిహేనేళ్ళుగా మాకు మీ యింట ఆశ్రయం యిచ్చారు. అమ్మ మీ ఇంటి కూతురిలా పెరిగింది. అంటే అమ్మకి నాన్న- మాకు తాతయ్యేగా! ఈ ఆలోచన, తలంపు- పదవ ఏట నా దగ్గరకు వచ్చినప్పుడు రాలేదుకానీ మరో పదిహేనేళ్ళు గడిచాక, అదీ పద్దెనిమిదేళ్ళు వస్తేనే కానీ తెలుసుకోలేదా 'తాతయ్యా' అని పిలవాలని... ఈ పిచ్చిపిల్ల అని అనుకుంటున్నారా తాతయ్యా?''

మాష్టారికి ఆమెలో చిన్నపిల్లే కనిపించింది. ఆ మాటలకి జాలేసింది, కన్నీళ్ళొచ్చాయి, ఇద్దరిమధ్యనా కూర్చుని తల నిమురుతూ-

''నాకు ఎవరూలేరన్న దిగులు మిగల్చక మీ అమ్మ కూతురిలా వచ్చింది. తను ఆవేశంలో చేసినపనికి జైలుకెళ్ళినా బంగారంలాంటి మనవరాళ్ళని అందగా ఇచ్చింది. ముసలి వయసులో మీరులేకుంటే నాకు తోడెవరు చెప్పండి. నాకు దిక్కెవరు చెప్పండి... ఒకరికి ఒకరంగా ఒకరికి ఒకరం, తోడు- అంతే!'' అని కళ్ళు వత్తుకుని-

''రేపు స్టేషన్‌కి వెళ్ళి అమ్మని చూసి, మాట్లాడి, వివరాలు అడిగివద్దాం. మన ప్రయత్నాలు మనం చేద్దాం'' అంటుంటే-

''తాతయ్యా, అమ్మ సేవ్ అవ్వాలంటే అమ్మ నిజం చెప్పాలి... మరి అమ్మ నిజం చెప్పుందా?'' రాణి అంది.

''అమ్మ చెప్తోంది నిజమే కదమ్మా. ఇకపోతే చెప్పాల్సిందల్లా గతం. ఎందుకు తనాపని చేయాల్సి వచ్చింది, ఎలాచేసింది అన్నదే... కానీ అవి చెప్పటానికి అమ్మ ఇష్టపడటం లేదుకదా!'' అన్నారు మాష్టారు.

''అమ్మ అవి ఎందుకు చెప్పదో, ఎలా చెప్పించి వప్పించాలో నాకు బాగా తెలుసు! నా మాట నమ్మండి.'' రాణి అంటుంటే-


మాష్టారికీ, వాణికి ఏమీఅర్థంకాక అలా చూస్తుండిపోయారు 'ఏమిటి ఈమె ధైర్యం?' అనుకుని. రాణి! మాటలు ఎప్పుడూ అర్థంకావు మనకు అని అనుకున్నారు అక్కడి నుంచి లేస్తూ- లోపలికి నడుస్తూ.

★ ★ ★

కారు వచ్చి సరాసరి గేటు ముందు ఆగింది. వాచ్‌మెన్ గేటు తీసాడు. కారు లోపలికి వచ్చింది. హేమ దిగుతూ - మౌనికను చూసింది దిగమన్నట్టుగా. మౌనంగా దిగి ఆమెను అనుసరించింది మౌనిక. ఇద్దరూ లోపలికి నడిచారు. గదిలోకి

**జరిగినకథ**

''కేవలం ఆ నాలుగుమాటలే నా జీవితాన్ని నాశనం చేశాయి'' అంటూ చెప్తున్న మౌనిక బోనులోనే కళ్ళుతిరిగి పడిపోగా ఆస్పత్రిలో చేరుస్తారు. మౌనిక స్పృహలోకి వచ్చిందని ఎస్.ఐ. శ్రీధర్‌తో డాక్టర్ చెప్పగానే శ్రీధర్ మౌనికను కోర్టుకు తీసుకు వెళ్తాడు. బోనులోనిలబడిన మౌనిక ''ఈ హత్యచేసింది నేనే, నాకు మరణశిక్ష విధించండి'' అంటుంది. హఠాత్తుగా కోర్టులో ప్రవేశించిన లాయర్ హేమను చూసి మౌనిక ఆశ్చర్యపోతుంది. కేసు పెలరోజులకి వాయిదాపడుతుంది. హేమను ఇంటి దగ్గర కలవడానికి వెళ్ళిన రాణి, వాణి, మాష్టారు నిరాశతో వెనుదిరుగుతారు. ఎస్.ఐ.శ్రీధర్ తన ట్రాన్స్‌ఫర్‌ను ఆపమని మంత్రిదగ్గరకు రాగా రౌడీషీటర్ జగన్ మంత్రిని ఆ ట్రాన్స్‌ఫర్‌ను ఆపమని కోరతాడు. (ఇక చదవండి)




వెళ్ళగానే హేమ ''రా మౌనికా... ఇది నీ గది! ఇక్కడ హాయిగా, స్వేచ్ఛగా, ఫ్రీగా వుండవచ్చు...'' అంది.

మౌనిక ప్రశ్నార్థకంగా చూసింది. 'ఆ మాపులో ఇంకెవరూ లేరా ఈ ఇంట్లో' అన్నట్టుగా వుంది.

''నీ సందేహం నాకర్థమైంది. ఈ ఇంట్లో వుండేది నువ్వూ, నేనూ మాత్రమే! వంటకి ఓ మనిషి, పనికి ఓ మనిషి, తోట చూడటానికి ఓ తోటమాలి, ఇల్లు కాపలాకి ఓ వాచ్‌మెన్, నాకు ప్రియాతిప్రియమైన నా మరో నేస్తం సిమ్మి - అంటే నా అల్సేషన్‌డాగ్ అన్నమాట. ఇదీ నా ఇంటి వాతావరణం!'' అంటూ చాలా తేలిగ్గా చెప్పేసిందే కానీ, ఆమె మనసులో ఏదో దాచుకుని అసలు విషయం చెప్పక ఇలా టూకీగా చెప్పిందని మౌనికకు అర్థమయింది. అయినా ఆ క్షణాన ఊరుకుంది.

ఇద్దరూ స్నానాలు అవీ ముగించుకుని, ఫ్రెష్‌అయి బాల్కనీలో కూర్చున్నారు వచ్చేపోయే జనాలు, కార్లు, సందడి వాతావరణాన్ని చూస్తూ.

వంటమనిషి వేడి వేడి ఉప్మా పట్టుకొచ్చింది.

మౌనికకు ఒక ప్లేటిచ్చి, మరో ప్లేటు హేమ అందుకుంది.

''తినవే మౌనికా...'' అంది.

''వద్దు నాకు ఆకలిగా లేదు.''

''ఎందుకుండదు. నీవు ప్రస్తుతం అన్ని ఆలోచనలు కట్టిపెట్టి టిఫిన్ చెయ్యి...ఆ తర్వాతే మాట్లాడుకుందాం'' అంటూ బలవంతం చేసింది.

ఇద్దరూ టిఫిన్ ముగించేసరికి కాఫీ తెచ్చిచ్చింది వంటమనిషి, కాఫీలు తాగటం పూర్తిచేశారు. ఆమె కప్పులు అందుకుని లోపికెళ్ళింది.

మౌనిక హేమని అలా తదేకంగా చూస్తుంటే -

హేమ నవ్వి ''ఏమిటే అలా చూస్తున్నావ్...''

''నీవు ఇంతవరకూ పెళ్ళి చేసుకో లేదా?''

''అదంతా ఇప్పుడెందుకే! నీకు అసలే మనసు-పరిస్థితి బాగోలేదు... ఇంకా నా విషయాలు కూడా విని, తెలుసుకుని ఏం చేస్తావ్?...''

''అంటే - నీ లైఫ్‌కూడా నిన్ను బాధించిందా? ఒంటరిగా మిగిల్చిందా?'' మౌనిక ఆశ్చర్యంగా.

''అఫ్‌కోర్స్'' హేమ విరక్తిగా..

''వాట్?'' మౌనిక ఆవేదనగా.

''ఏమయిందే? అసలు నీకు పెళ్ళయిందా? నీకు భర్తా, పిల్లలు...''

''ఒకప్పుడుండేవారు - భర్తా, కొడుకులిద్దరు!''

''మరి ఇప్పుడేమయ్యారు?''

''యాక్సిడెంట్‌లో పోయారు.'' కళ్ళనీళ్ళు తుడుచుకుంటూ అంది హేమ.

ఖంగుతింది మౌనిక.

''అలా కంగారుపడలావనే నా గురించి తెలుసుకోవద్దన్నాను''

''ఈపూట వంటలోకి ఏం చెయ్యమంటారు?'' అంటూ అడిగింది వంటమనిషి.

''బెండకాయ వేపుడు, ముల్లంగ పులుసు, కొబ్బరి, మామిడికాయ పచ్చడి చెయ్యి. మా మౌనికకు అవంటే ప్రాణం'' అంది హేమ.

అది విని మౌనిక ''ఇప్పుడే కదా, టిఫిన్, కాఫీలయ్యాయి. ఇంక ఈ పూటకి నాకు భోజనం వద్దు. కంటి నిండా నిద్రపోవాలనుంది.''

ఏంచెయ్యాలో తెలియక వంట మనిషి హేమని చూసింది.

హేమ ''సరేలే, ఈ పూటకి ఏమీ వద్దు. ఇవన్నీ రేపు చెయ్యి. ఉదయం - పున్నముటుకి మీరంతా భోజనాలు కానిచ్చి పడుకోండి. నేనడిగినప్పుడు మా ఇద్దరికీ చెరో గ్లాసు పాలు పట్టుకురా చాలు...'' అంది.

''ఫ్రూట్స్ ఏం కావాలి?''

''చెరో రెండు అరటి పళ్ళు, రెండు యాపిల్స్ ముక్కలు పంపించు'' అంది హేమ. అవీ వద్దంటూ వారిస్తున్నా మౌనిక మాటలు లెక్కచేయక.

వంట మనిషి మరో పది నిమిషాల్లో అవి తెచ్చి ఇచ్చింది.

''ఇంక మువ్వెళ్ళు... ఏ ఫోను లొచ్చినా, ఎవరొచ్చినా నేను లేనని-ఇంకారాలేదని - బాగా లేటవుతుందని చెప్పి పంపెయ్యి. డిస్టర్బ్ చెయ్యకండి ఎవరూ నన్నుపిలిచినా, తెలిసిందా?'' అంటూ వార్నింగ్ ఇచ్చి మరీ పంపింది.

ఆమె వెళ్ళంగానే తలుపులు బిడాయించింది. వచ్చి మంచం మీద మౌనిక పక్కనే కూర్చుంది- ఫ్రూట్స్ వున్న పళ్ళెం ఇద్దరికీ మధ్యలో పెడుతూ.

''మౌనికా... ఇప్పుడు చెప్పు. అసలేం జరిగింది? ఈ హత్య ఎందుకు చేసావు? ఎందుకు చేయాల్సి వచ్చింది? డేవిడ్ నీ ప్రియుడు, నీ భర్త, నీ పిల్లలికి తండ్రి. నిన్ను కావాలని ఏరికోరి నీ వెంటపడి నీ అందానికి ముగ్ధుడయి మరీ పెళ్ళి చేసుకున్నాడు కదే! మరి అలాంటి నీ ప్రేమ, పెళ్ళి వ్యవహారం హత్య వరకూ దారితీసిందేం?'' అంటూ ఇంకా ఏదో అనబోయింది హేమ.

హేమ మాటలకి మౌనిక అడ్డు వస్తూ- ''అవన్నీ తర్వాత చెప్తాను. అసలు వాటిని ఆరాతీసి నన్నేదో ఉద్ధరిద్దామనే నీవు ఇక్కడికి తీసుకు వచ్చావని నాకు తెలుసు... బట్‌నా విషయాలు తెలుసుకునేముందు నాకు నీ విషయాలు కావాలి. అసలు పెళ్ళి చేసుకున్నావా అని నా అనుమానం, భర్తా, పిల్లలు పోయారన్నంత మాత్రాన్న నేనెలానమ్మాలాను...'' అంది మౌనిక ఆమెకి మరింత దగ్గరగా జరిగి.

హేమ కళ్ళు నీళ్ళతో నిండాయి. నోరుపెగల్లేదు. వెక్కిపెట్టింది. ఏడ్చింది.

మౌనిక కంగారుగా ''హేమీలేవే, నిన్నంతగా బాధపెట్టే విషయాలైతే చెప్పొద్దులే... సారీ, నీ మనసు బాధపెట్టినదాన్నయ్యాను. పిలిచి నాకు న్యాయంచేకూర్చాలని నీవను కుంటే, నేను వచ్చి నిన్ను బాధపెట్టిన దాన్నయ్యాను... ప్లీజ్, ఏడవకు. దరిద్రురాలిని. నేనెక్కడుంటే అక్కడ విచారం, విషాదం... బ్రతికుండీ అందరినీ బాధపెట్టలేక నాకు చావు రావాలని మనసారా కోరుకుంటున్నాను ... '' అంటూ మౌనిక నొచ్చుకుంది.

అది చూసి హేమ కాస్త తగ్గింది. కళ్ళు తుడుచుకుంది.

మౌనిక కిటికీ గుండా బయటికి చూసింది. వాతావరణం ప్రశాంతంగా వుంది. రోడ్డు మీద జనం తగ్గారు.

నిశ్శబ్దంగా శబ్దం లేకుండా కారు రోడ్డు అప్పుడే పడిన వాన చినుకులకు కాబోలు తడిసి తళతళా మెరుస్తోంది. వీధిదీపాలకాంతులకి- మౌనిక మనసు కాస్త కుదుటపడింది. హేమని చూసింది.

హేమ ఆల్బమ్‌లోంచి ఒక ఫోటో తీసుకొచ్చి మౌనికకుఇచ్చింది. హేమ, ఆమె భర్త సుందర్, పదేళ్ళలోపు పిల్లలిద్దరు.

మౌనిక ఆ ఫోటోని హేమని మార్చి మార్చి చూసింది.

"అతను నా భర్త... సుందర్... ఇద్దరికీ 'లా' చదువుతున్నప్పుడు పరిచయమైంది. అతను ఆస్తిపరుడు. ఈ ఆస్తి, ఈ హోదా ఈ పనివాళ్ళు అంతా అతనివే. నాకన్నా మంచి లాయర్‌గా పేరు, ఖ్యాతి, సంపాదన వచ్చాయి అతనికి. ఇద్దరు మగపిల్లలు కూడా మాకు. అయితే ఒక కేసు విషయంలో ఈయన వాదించి నెగ్గటం మూలంగా కోట్లు నష్టపోయా నంటూ ఈయన మీద పగబట్టిన 'విక్కీదాదా' అనే గుండా పలుకుబడి ధనం అహంతో, రాజకీయాలతో చేతులుకలిపి వారి సహాయం అందుకుని ఈయన చావుకి కారకుడయ్యాడు"

"అంటే!" అడిగింది ఆశ్చర్యంగా మౌనిక.

"అతను కోట్లమీద వ్యాపారం చేస్తుంటాడు విదేశాలకు ఎగుమతి, దిగుమతి చేస్తూ. ఇతని స్నేహితునితో లావాదేవీలలో తగాదావచ్చింది. ఫలితంగా అతడు కోర్టుకెక్కి ఈయన్ని తన లాయర్‌గా పెట్టుకున్నాడు. కేసు పూర్తయ్యేసరికి అతనే నెగ్గి, విక్కీ శిక్షకు, పైశ్రీ గురయ్యాడు. దాంతో కక్షకట్టి ... " అంటూ కళ్ళ వత్తుకుంది.

"ఏమయిందే... చెప్పు... గొడవపడ్డారా?"

"కాదు, ఆ రోజు ఉదయం పిల్లల్ని తీసుకుని తను ఓ పార్టీకి వెళ్ళారు. నాకు ఓపిక లేకపోవడంవల్ల నేను వెళ్ళలేదు. పిల్లలూ, ఆయనే వెళ్ళారు. తిరిగి వచ్చేసరికి రాత్రి అయింది. దారిలో అటకాయించి విక్కీదాదా మనుషులు మా కారుకు దారుణంగా లారీతో డాష్ ఇచ్చి యాక్సిడెంట్ అయ్యేలాచేశారు. కారు పప్పుపప్పు అయ్యింది. పిల్లలూ, ఆయనా అక్కడికక్కడే..." అంటూ వెక్కి వెక్కి హేమ ఏడుస్తుంటే మౌనిక ప్రాణం గిలగిలాకొట్టుకుంది.

"పోయారా?" అంది మెల్లగా.

"అవును..." అని, "ఆ షాక్‌ని నేను తట్టుకోలేకపోయాను. అసలే అమ్మానాన్న రెండేళ్ళ తేడాతో పోయారు. నాకు నాఅన్నవాళ్ళెవరూ లేరు. దానికితోడు పిల్లలూ, భర్తా ఒకేసారిపోవటంతో ఒకవిధంగా జీవితంమీద విరక్తి, నిరాశ, బ్రతకాలన్న కోరికా పోయాయి. కానీ చావు కూడా నాకు దూరంగానే నిలుస్తూ నన్ను కౌగిలిలో బంధించలేదు ఇవాటికీ... ఇలా జీవచ్ఛవంలా నాలు గేళ్ళనుంచి గడుపుతున్నాను ఒంటరిగా. ఇంతలో నీ సంగతి తెలిసింది. కనీసం నీ పిల్లలకి న్యాయమైనా మిగల్చాలని నీ కేసు టేకప్ చేయటానికి సిద్ధపడ్డాను. ఈ కేసు గెలిస్తే నీకు పిల్లలు, పిల్లలకి నువ్వు తోడుగా వుంటారని నా ఆశ. దయ వుంచి ఏమీ దాచక నాకు నిజంచెప్పు. నా కేసు గెలిపించటానికి సహాయపడు" అంది హేమ.

మౌనిక ఏమీ మాట్లాడలేదు.

హేమ "సరేలే కాస్త పాలు తాగి - కాస్త విరామం ఇచ్చాక నీ సంగతి చెప్పువుగాని... పాలు తెప్పిస్తా సరేనా" అంటూ అవతలి గదివైపుకు నడిచింది.

మౌనిక 'సరే' అన్నట్టుగా తల ఊపింది.

మౌనిక కిటికీ తెర తొలగించి వరండాలోకి చూసింది. అక్కడ ఎవరివో మాటలు, గట్టిగా కేకలు వినిపిస్తుంటే!

"ఎన్నిసార్లు చెప్పాలమ్మా లాయర్‌గారు ఇప్పుడప్పుడే రారు. బాగా చీకటవుతుంది. బహుశా ఊరెళ్ళారేమో కూడా. ఒకవేళ ఊళ్ళోనే వున్నా ఏ రాత్రికి వస్తారో... మీరెళ్ళండి ఇంక" అంది వంటమనిషి.

"లేదు... ఆవిడ్ని నేను కలుసుకోవాలి ఎంతరాత్రయినా, ఎందుకంటే మా అమ్మని జామీనిచ్చి తీసుకురాగలిగిన శక్తి - కేసు వాదించి విడిపించగల శక్తి ఆవిడకే వున్నాయి. పైగా ఆవిడ అమ్మ స్నేహితురాలట కూడా!" అన్న మాటలు వినంగానే మౌనిక హృదయం రగిలిపోయింది.

ఆ వచ్చినదెవరో కాదు - రాణి అని తెలుసుకుంది. బహుశా రాణిని, మాష్టారినీ అడగకుండా, చెప్పకుండా వచ్చి వుంటుంది. రాణి వచ్చిందనగానే ఆమె మాటలు వినగానే తన గుండె దడదడలాడిపోయింది. వణుకు వచ్చింది. హేమతో ఎక్కడ మాట్లాడు తుందో, ఏంచెప్తుందో, తనిక్కడ వున్నట్టు తెలుసుకుంటుందేమోనని భయపడిపోయింది. ఆమె వెళ్ళిపోతే బాగుండుననిపించింది. వంటమనిషి మరింత గదమాయించి పంపేస్తే బావుండుననిపించింది.

"వెళ్ళమ్మా బాబూ, వెళ్ళు విసిగించక..." మరోసారి హెచ్చరించింది.

"అమ్మగారు వచ్చి అన్ని విషయాలు వినేదాకా నే వెళ్ళను. ఇక్కడే వుంటాను" అంది రాణి మొండిగా.

అప్పుడు వాచ్‌మెన్ వచ్చి ఆమెకేదో నచ్చచెప్పి పంపించబోయాడు.

"లాయర్‌గారిని కలవాలి... చాలా అర్జెంటు మేసేజ్ అందించాలి" అంది మొండిపట్టుగా రాణి.


"ఆమె ఊరెళ్ళారు. నాల్గురోజుల వరకూ రావని ఇప్పుడే ఫోన్ చేశారు" అంటూ పనిమనిషి కూడా వచ్చి చెప్పింది.

"అమ్మయ్య!" అనుకుంది ఇవతలి నుంచి అంతా వింటున్న మౌనిక.

రాణి అందర్నీ తలోసారి చూసి కదిలింది.


(సశేషం)

## బెల్లంవల్ల బోలెడన్ని ఉపయోగాలు!




బెల్లం ఒక ఔషధ భాండాగారం అని చెప్పొచ్చు. ఇందులో విటమిన్-బి, ప్రొటీన్, కాల్షియం, ఫాస్ఫరస్, ఐరన్ వున్నాయి. కఫం వున్నవారు అల్లంతో కలిపి బెల్లం తినడం ఉత్తమం. వాత రోగులు బెల్లంతో శొంఠిని కలిపితినాలి. ఎనీమియా రోగులు, రక్తం తక్కువున్న వారు బెల్లం తినటం ఉత్తమం. పిల్లల మానసిక, శారీరక వికాసానికి బెల్లం పెట్టాలి. అలసట దూరం అవుతుంది. పరిమితంగా రోజూ బెల్లం తింటే వృద్ధాప్యం త్వరగా ముంచుకురాదు. రక్తాన్ని శుద్ధిచేస్తుంది. దీర్ఘాయువుని ప్రసాదిస్తుంది. మూత్రసంబంధ రోగాల నిర్మూలనకి బెల్లం శ్రేష్ఠమైంది. రోజూ 10 గ్రాములు తింటే రక్తపోటు అదుపులో వుంటుంది. మైగ్రేన్‌తో బాధపడేవారు సూర్యోదయానికి పూర్వం, రాత్రి పడుకోబోయేముందు 10 గ్రాముల చొప్పున తినాలి. పిల్లలు పక్కలో మూత్ర విసర్జన చేస్తుంటే నల్లనువ్వుల్లో బెల్లం కలిపి తినిపించాలి. బాలింతలకి పాత బెల్లం తినిపించడం శ్రేష్ఠం. స్కూలుపిల్లలు, కూలిపనివారు, ఆటగాళ్ళు తప్పక బెల్లం సేవించాలి. చలికాలంలో దీన్ని తినడం ఇంకా మంచిది.

- అచ్యుతుని రాజ్యశ్రీ



THE LARGEST CIRCULATED TELUGU WOMEN'S MONTHLY
వనితా జ్యోతి
సచిత్ర మాస పత్రిక
ఆగస్టు 98
రూ. 7/-
హస్తరేఖల్లో వివాహయోగం
వాసిరెడ్డి సీతాదేవి సాహితీ స్వర్ణోత్సవం
అర్ధనగ్న ప్రకటనలకు అంతం ఎప్పుడు?

5

సీరియల్

# మౌనికా ఐ లవ్‌యూ

జి. రామలక్ష్మి



మౌనిక మనసు శాంతపడింది. ఈలోగా గదిలోకి హేమ వచ్చింది పాలగ్లాసులతో. వెనకే పనిమనిషి- వంటమనిషి వచ్చారు.

''అయ్యో, పాలు మీరు కలుపుకుని తెచ్చుకున్నారే- నేను అడుగుదామని మీ గది వరకూ వచ్చేసరికే ఓ క్లయింట్ వచ్చి మీరు లేరన్నా వినక గొడవ పెట్టుకుని మరీ వెళ్ళింది...'' అంటుంటే -

మౌనిక కంగారుపడింది. మిగతా విషయాలు కూడా వాళ్ళు ఎక్కడ చెప్తారోనని.

''భోజనాలు కానిచ్చారా?''

''ఆ. తిన్నామండీ''

''అయితే- లైట్లార్పండి. ఇంక వెళ్ళి పడుకోండి...'' అంది విసుగ్గా.

వాళ్ళు వెళ్ళారు.

మౌనిక, హేమ పాలు తాగారు. అలసటగా నడుం వాల్చారు ఇద్దరూ.

''హేమా, నిద్ర వస్తోందే, నీకేం కావాలో అవన్నీ రేపు చెప్తాను... ప్లీజ్ ఈ పూటకి నన్ను వదిలేయ్'' అంది మౌనిక.

హేమకూడా అలసిపోయి తన గతం గుర్తుకు వచ్చినందుకు విసుగు-బాధ-కసి - చోటుచేసుకోవడంతో మనసు వికలమై డల్‌గా అయిపోయింది.

''సరేలే, అయితే పడుకుందాం....'' అంటూ లైట్లు ఆఫ్ చేసింది.

''నువ్వూ ఇక్కడే పడుకుంటావా?'' అడిగింది మౌనిక.

''ఈ పూటకి నీకు తోడుగా. రేపటినుంచి నా గదిలో నేనే సరేనా?'' అంది.

మౌనిక ఇబ్బందిగా ఫీలయింది. ఆమె తన గదిలోనే పడుకున్నందుకు!

★ ★ ★

తెల్లారింది. హేమకు మెలకువ వచ్చింది. పక్కలో తన స్నేహితురాలిని తడివిచూసుకుంది ఇంకా లేచిందో లేదోనని! కంగారుపడి లేచి అటూ ఇటూ చూసింది. ఆమె కనిపించలేదు. గుండె దడదడలాడింది. ఒకవేళ ముందుగా లేచి ముఖం కడుక్కోవటమో, స్నానానికి వెళ్ళడమో చేసి వుండవచ్చు అని మనసుకి నచ్చచెప్పుకుని బయటికొచ్చి వాష్‌బేసిన్ దగ్గరా, అక్కడ లేనందువల్ల బాత్రూమ్ దగ్గరా చూసింది. ఆమె కనిపించలేదు. హేమకి ముచ్చెమటలు పోసాయి.

పనిమనిషిని, వంటమనిషిని పిలిచి అడిగింది ''మౌనిక ఏది?'' అంటూ



## జరిగిన కథ

''కేవలం ఆ నాలుగుమాటలకే నా జీవితాన్ని నాశనం చేశాయి'' అంటూ ఏడుస్తున్న మౌనిక బోనులో కళ్ళు తిరిగి పడిపోగా ఆస్పత్రిలో చేరుస్తారు. మౌనిక స్పృహలోకిరాగానే శ్రీధర్ మౌనికను కోర్టుకు తీసుకువెళ్తాడు. బోనులో నిలబడిన మౌనిక ''నాకు శిక్ష విధించండి'' అంటుండగా హేమ ప్రత్యక్షమౌతుంది. కేసు వాయిదా పడుతుంది. మౌనికకు బెయిల్ ఇప్పించి ఎస్.ఐ. శ్రీధర్‌ని కలుస్తుంది హేమ. హేమ ఇంట్లో వున్న తమ తల్లిని చూడ్డానికి రాణి, వాణి మాస్టారితో కలిసి వస్తారు. వాచ్‌మెన్ వచ్చి అమ్మగారు ఉండొద్దంటారని అబద్ధమాడి వారిని పంపించేస్తాడు.

(ఇక చదవండి)

''ఏమోనండమ్మా. రాత్రి మీరు వెళ్ళిపడుకోండి అని చెప్పంగానే వెళ్ళి పడుకున్నాం. పొద్దున లేచిందగ్గర నుంచి మాత్రైతే ఆయమ్మ కనిపించ లేదు. ఇంతకీ ఎవరమ్మా ఆవిడ... మీ క్కాయిండా, చుట్టమా...''

''నా బొంద. ఎవరైతేనేం... ఇప్పు డామె ఏదీ? ఇంతమంది వున్నారు... ఇంట్లో వున్న మనిషి ఇంట్లో వుందో, బయటికెళ్ళిందో చెప్పలేరా, చూడ లేరా'' కంగారుపడ్తూ అంది.

ఎవరూమాట్లాడలేదు. భయంగా తలలుకట్టుకుని నిలబడ్డారు.

వాచ్‌మెన్‌ని పిలిచింది. ''నిన్న రాత్రి నాతోవచ్చినావిడని చూసావా?''

''చూసానమ్మా...''

''ఆవిడ కానీ బయటికెళ్ళిందా - రాత్రో, పొద్దున్నో నీ చుుందు నుంచి-''

''వెళ్ళిందమ్మా... పొద్దుగాల నాలుక్కొడుతూండగా.

''నన్ను లేపి 'తలుపు తియ్య ... వచ్చినపని అయిపోయింది. మేడమ్ నన్ను వెళ్ళమన్నారు' అనేసరికి నిజమే కాబోలని గేటుతీసి పంపించాను'' అన్నాడు అతి వినయంగా.

''ఎంతపనిచేశావ్? తెల్లారకుండా చీకటివేళలోనే ఓ ఆడమనిషిని నేవెళ్ల పొమ్మంటాననుకున్నావ్? వచ్చి అడగవ్వుకదా నన్ను. ఇప్పుడామె ఎక్కడికిపోయిందో ఏమో ఎక్కడికని వెళ్లాలి, ఎక్కడని వెతకాలి?'' అంది కంగారుగా.

''అమ్మా ఆయమ్మ తమకి బాగా దగ్గరివారా'' వంటమనిషి అడిగింది.

''అవును! అదీగాక పిచ్చిమనిషి వదలకూడదు! ఎక్కడికెళ్తుందో ఏం చేస్తుందో తనకే తెలియదు. నాకు బాగా దగ్గర రిలేషన్, తెలిసిందా? ఇంకే మైనా కావాలా వివరాలు?'' అంటూ మళ్ళీ తన రూమ్‌లోకి వచ్చింది. కారు కీస్ తీసుకోవాలనుకుంటూ -

'''అమ్మగారూ ముందు ముఖం కడుక్కోండి. కాఫీ తెస్తాను. లాగా ఆయమ్మకోసం చూడవచ్చు'' వంటమనిషి కాస్త చొరవగా అంది.

అది విని హేమ 'కేసు బాధ్యత పూర్తిగా పువ్వుకుని పోలీస్‌స్టేషన్‌లో బెయిలిప్పిమరీ తీసుకొచ్చాను. ఇలా మౌనిక పారిపోతుందనుకోలేదు. ఇప్పుడు పోలీసువాళ్ళకి, ఎస్.ఐ.కి తనేం చెప్పుంది జవాబు ...' అని మనసులో అనుకుని ఆమెతో, ''సరే ముందు అర్జంటుగా కాఫీ ఇవ్వు. వచ్చాక స్నానం, మొఖం సంగతి చూస్తాను. నాకసలే మనసు బాగో లేదు, మైండ్ తిరిగిపోతోంది. కాళ్ళు వణుకుతున్నాయి. గుండె దడదడ లాడిపోతోంది. షైకం వస్తున్నట్టుగా పిచ్చిగా వెర్రిగా వుంది'' అంది ఆవేదనగా.

''పాపం అమ్మగారి చుట్టం - అందులోను పిచ్చిదంట ... వెళ్ళిపోతే కంగారేకదా'' అంది పనిమనిషి వంటమనిషితో.

అదివిన్నా హేమ ఏమీమాట్లాడ లేకుండావుంది చిరాకుతో.

ఆమె కాఫీ తెచ్చిచ్చింది. హేమ గబగబా తాగేసింది వేడివేడిగా వున్నా. కీస్‌కోసం బల్లదగ్గరకు వెళ్ళింది. కీస్ కింద రెపరెపలాడుతున్న ఒకకాగితాన్ని చూసి ఆత్రంగా చదవసాగింది.

''డియర్ హేమ ... నేను నీ మౌనికను రాసే ఈ ఉత్తరం పూర్తిగా చదువుతావుకదూ ...'' అని వుండటం చూసి 'అమ్మయ్య. కనీసం ఉత్తరమైనా రాసింది' అనుకుంది మనసులో. వెళ్ళి మంచంమీద కూర్చుంది. కంగారుగా కళ్ళను



లెటర్‌లోని లెటర్స్‌మీదకు మళ్ళించింది. మనసు ఆత్రంగా పరుగు తీసింది పదాలమీదికి ...

''డియర్ హేమ ,... నీవూ, నేనూ చిన్ననాటి క్లాస్‌మెట్స్‌మి. ఇంటర్ చదివాకా ఇద్దరం విడిపోయాము. అప్పటినుంచి నీదో చరిత్రగా, నాదో చరిత్రగా జీవితాలు మరలిపోయాయి. తిరిగి ఈనాడు కలుసుకున్నాము. నీవు నా గతం తెలి యక నాకు సహాయం చెయ్యడానికి సిద్ధపడ్డావు. నా గతం చాలా భయంకర మైనది - అయితేనేం ఓ హత్యచేసిన ముద్దాయిని, హంతకురాలిని. అలాంటి నేను నీ ఇంట అతిథి రూపంగా వుండటం నాకిష్టంలేదు. నాదిగెలిచే కేసుకాదు - అయినా టేకప్ చేస్తున్నావు నువ్వు! కఠికనేలమీద పడుకుంటూ, చిప్పకూడు తినాల్సిన తదుపరి జీవితం నాది. అలాంటి నా శరీరానికి సుఖం, భోగం, మంచి భోజనం అలవాటుచేయకూడదు. అవన్నీ నీ దగ్గరుంటే తప్పవు నాకు. అదీకాక నా గురించిన జాడ నావాళ్ళకు తెలియడం - వాళ్ళ పరామర్శలు, విచారణలు నాకిష్టంలేదు. ముఖ్యంగా మా పిల్లలకి - అందులోను రాణికి. అందువలన నేను దూరంగా వెళ్ళి పోతున్నాను. నాకు తెలుసు - పొద్దున్న నువ్వు లేచి నేను లేకపోవడం చూసు కుని కంగారుపడతావని! అందుకే ఈ లెటర్ రాత్రి నువ్వు పడుకోగానే రాసి పెట్టి, తెల్లారి నీవు లేవకుండానే లేచి వచ్చేశాను. నీవు నాకు సహాయం-


ప్రాణభిక్షపెట్టాలని ఆశించావు. రిస్కు తీసుకున్నావు నాకు బెయిల్ ఇచ్చి! అలాంటి నిన్ను కష్టాలకు పోలీసులకు గురిచేసి వెళ్ళిపోతాను? నా శరీరానికి సుఖం, నా నోటికి రుచి, నా పిల్లలకు నా జాడచూపడం ఇష్టంలేక వంటరిగా వచ్చేశాను. అలాఅని నీకు ద్రోహం చెయ్యను. పోలీస్‌స్టేషన్‌కి వచ్చి సంతకంపెట్టి వస్తుంటాను. కోర్టు పిలిచినప్పుడు నాకు నేనుగానే వచ్చి హాజరవుతాను. కానీ నీకుమాత్రం కష్టం కలిగించను. ఇది నా హామీ నీకు.

దోషిగా నాకు శిక్షపడాల్సిందే! నా చరిత్ర వినటంవలన నీకు ఎటువంటి లాభంవుండదు. అయినా వింటా నంటే నీ ఇష్టం - అదైనా ఎవరికీ నా జాడ చెప్పకూడదు. ఎవరినీ నన్ను చూడ్డానికి ఇక్కడికి తీసుకురాకూ డదు. అలాగైతేనే నేను నీకు ఫోన్ చేసినప్పుడు నా జాడచెప్తాను. లేదంటే కనిపించకుండా పోలీస్‌స్టేషన్‌కి, కోర్టుకి వచ్చి నాకు శిక్షపడేలా బ్రతిమాలుకుంటాను. మళ్ళీ నేను నీకు ఫోన్ చేస్తాను. నా ఫోన్‌కోసం వెయిట్‌చెయ్యడమే నీ కర్తవ్యం అంతే!!

ఇట్లు

నీ స్నేహితురాలు

ఉత్తరం గబగబాచదివింది ఒకటికి నాలుగుసార్లు హేమ. మౌనిక ప్రవర్తన, ఆమె ఉద్దేశం ఎంత ఆలోచించినా హేమకు అర్థంకాలేదు. తను ఆమెని ఎక్కడ రక్షిస్తానా, ఆ కేసు వివరాలు బయటకుతీస్తానా అని ఎందుకు




భయపడుతోంది? నిజంగా చేసినా, చెయ్యకున్నా నేరాలూ దొంగతనాలు ఈరోజుల్లో దోషులు ఎలా బయట పడాలాఅని చూసుకుంటారు. అలాంటిది తనేమిటి తన నుంచి పారిపోతోంది. ఇంతకీ ఈ హత్యవెనక వున్న హస్తం ఎవరిది? ఎవరు బాధ్యులు? 'నేనే దోషిని - నేనే దొంగని - నేనే హంతకురాలిని' అంటూ వాదనలకే తావివ్వకుండా మరీమరీ చెబుతోందంటే స్ట్రాంగ్ పాయింట్, స్ట్రాంగ్ రహస్యం ఏదో దీనివెనక వుండి వుండాలి! బహుశా ఈ హత్య తను చెయ్యకపోయినా ఎవరినో రక్షించాలన్న తాపత్రయంతో ఆమె కొట్టుకుంటోంది అసలు నిజాలు ఎక్కడ ఎవరిద్వారా బయటపడతాయోనని. ఏది ఏమైనా అసలు రహస్యం ఆమె కథ విన్నాకే తెలుసుకోగలుగుతాను. అందాకా ఆమె ఫోన్‌కోసం వెయిట్ చెయ్యడం, ఫోన్ వచ్చాక ఆమె నివాసం తెలుసుకోవడం, అనక కథ వినడం, అసలు క్లూ కనిపెట్టడం, అలాగైతేనే నేను నా స్నేహితురాలికి న్యాయం చేకూర్చగలను' ఇలా ఆలోచించి ఓ నిర్ణయానికి వచ్చాకకానీ హేమ మనసు కుదుటపడలేదు.

ఆమెలేచి మొఖం కడుక్కుని మరోగ్లాసు కాఫీ అందుకుని తాగి తర్వాత స్నానాలగదిలోకి వెళ్ళింది. స్నానం ముగించి, తయారై టిఫిన్ అయిందనిపించి వెళ్ళి మళ్ళీ మంచం మీద వాలిపోయింది. ఏ క్షణాన తనకు మౌనికనుంచి ఫోన్ వస్తుందోనని. వంటమనిషి వచ్చి "మజ్జిగ పులుసు, బెండకాయ వేపుడు, కొబ్బరి-మామిడి పచ్చడి. చెయ్యమంటారమ్మా?" అని అడిగింది.

"అవి చేసి నా నెత్తిమీద గుమ్మరించులావా? అవి తినే అమ్మ వెళ్ళిపోయిందిగా" అంది కోపంగా మంచంమీద అటువైపుకి తిరిగి పడుకుంటూ.

★ ★ ★

వాణీ, రాణీ, మాష్టారు పోలీస్ స్టేషన్‌కి వచ్చారు. ఎస్.ఐ.ని కలిసారు-

"సార్, మా అమ్మపేరు మౌనిక. మీరు అరెస్ట్‌చేసి తీసుకొచ్చి మీ కస్టడీలో వుంచుకుంటున్న నేరస్తురాలు."

"అయితే ..."

"ఆమెని మేము కలుసుకోవచ్చా, చూడవచ్చా, మాట్లాడవచ్చా" అడిగింది రాణి.

"మీరు ఆమె కూతుళ్ళా?"

"అవును ..."

"మీరు?"

"నేను ఆమెని తండ్రిలా చేరదీసి, ఆదరించిన గురువును."

"ఐసీ. బట్ షి ఈజ్ నాట్ హియర్ నవ్"

"ఏమిటిసార్ మీరనేది? కోర్టు నుంచి సరాసరి అమ్మని ఇక్కడికేకదా తీసుకువచ్చారు?" అంది వాణి కంగారుగా.

"అవును, కానీ మీ అమ్మని ఓ లాయర్ బెయిల్‌మీద తీసుకెళ్ళింది. ఆమె రోజూ ఇక్కడికి వచ్చి సైన్‌చేసి వెళ్తుంది. కేసు పున్నరోజున కోర్టుకి డైరెక్ట్‌గా వస్తుంది."

ఎస్.ఐ. కాస్త నిర్లక్ష్యంగా, సీరియస్‌గా మాట్లాడాడు. వాళ్ళను చూస్తూ ఓ హంతకురాలి కూతుళ్ళా వీళ్ళు అన్న భావనతో "పర్వాలేదు తల్లీఅందగత్తే-కూతుళ్ళూ అందగత్తెలు. ఈ అందాన్ని అందంగానే వుంచుకుంటే బావుంటుంది అందంగా! అంతేకానీ అహంకారంతో హత్యలకు దారితీస్తే అంతేగతి మరి ..." గొణుక్కుంటూ అనుకుంటున్నట్టుగానే అంటున్న ఆ మాటలు అందరికీ స్పష్టంగా వినిపించకపోలేదు.

కానిస్టేబుల్స్ నవ్వారు వెకిలిగా, గట్టిగా.

వాణి తలదించుకుంది. రాణి మాత్రం ఎస్.ఐ.ని గుర్రుగా కోపంగా చూసింది. మాష్టారు ఇద్దరినీ భుజం తట్టారు ఊరుకోండి అన్నట్టుగా -

కానీ ఎస్.ఐ. "ఏమిటే గుర్రుగ్ర చేస్తున్నావు? కొడతావా, పొడుస్తావా మీ అమ్మలాగా ..." అంటూ లేచాడు.

మాష్టారు అడ్డువచ్చి "సార్, అసలే వాళ్ళు వాళ్ళమ్మని ఆ హత్య జరిగినప్పటినుంచి కలుసుకోలేక పోయామని దిగులు-బాధపడుతున్నారు. ఆమెని ఎక్కడకలుసుకోడానికి వెళ్ళినా క్షణాల ఆలస్యంతో మిస్సవుతోంది. దయవుంచి మన్నించి ఆమె ఇప్పుడు ఎక్కడుందో చెప్తే వెళ్ళి చూస్తాం, మాట్లాడతాం. అసలైన కోర్టుతీర్పు వచ్చాక ఎటువంటి శిక్ష పడుతుందో, అసలు బతుకుతుందో లేదో కూడా తెలియదు. కనీసం ఈ బ్రతికిన నాలుగురోజులైనా పిల్లలకి తల్లిని చూడాలన్న తపన వుంటుంది కదాసార్" అంటూ బ్రతిమిలాడారు కళ్ళనీళ్ళు తుడుచుకుంటూ.

ఇంతలో ఫోన్ రావడంతో ఎస్.ఐ. ఫోన్ ఎత్తి మాటల్లో పడిపోయాడు.

కానిస్టేబుల్స్ "వెళ్ళండమ్మా, వెళ్ళండి. దోషి అమాకీ, అడ్రసులు చెప్పం, చెప్పకూడదు. కోర్టులో చూడండి మీ అమ్మని. అక్కడ వినండి ఆమె భాగోతం. మా ఎస్.ఐ. మంచివారుకాబట్టి సరిపోయింది, లేదంటే లాకప్ రేప్ మీకు గతి" అంటుంటే -

ఎస్.ఐ. ఫోన్‌పెట్టి కానిస్టేబుల్ నెత్తిన ఒక్కటేసి "నన్ను తిడుతున్నావా, పొగుడుతున్నావా" అని "మీ అమ్మ కేసు ప్రస్తుతం లాయర్ హేమ టేకప్ చేస్తున్నారు. ఆవిడ హైకోర్ట్ సీనియర్ లాయర్. ప్రస్తుతం ఆవిడ ఆధీనంలో వుంది మీ అమ్మ" అన్నాడు.

మాష్టారు ఆ ఇద్దరినీ తీసుకుని గబుక్కున బయటపడ్డారు - ఇంకా అక్కడ వుంటే ఆ ఎస్.ఐ. రాణిని ఏవిధంగా బుకింగ్ చేస్తాడోనన్న భయంతో.

రాణికి కోపం ఆవేశం ఎక్కువ! ఆ ఆవేశం వచ్చినప్పుడు ఆమె నోరు, పెదవి, చెయ్యి, కాలు అదుపుతప్పుతాయి. ఏంచేస్తుందో ఒక్కొక్కసారి తనకే తెలియదు. ఎవరినైనా నయం భయం లేకుండా నిర్భయంగా నిష్పంకోచంగా నోటికొచ్చినట్టు కళ్ళెర్ర జేస్తూ అనేస్తుంది. చేతికొచ్చిన ఆయుధాలు ఉపయోగించేస్తుంది. అందుకే గత ఎనిమిదేళ్ళుగా ఆమె తీరు చూస్తున్న మాష్టారుకి ఆమె నడకవల్ల భయం, కంగారు. ఆలోచిస్తూ మాష్టారు వాళ్ళని తీసుకెళ్ళి ఎదురొచ్చిన ఆటో ఎక్కించేశారు ఆ ఎస్.ఐ. కళ్ళు పడకుండా.

★ ★ ★

హేమ కాలుగాలినపిల్లిలా తిరుగు

గ్రౌండ్ హాల్లో అటూ ఇటూ. ఏ పనీ, ఏ ఆలోచనా తోచటంలేదు.

మధ్య మధ్యలో ''అమ్మగారూ పళ్ళరసం తెమ్మంటారా, కాఫీ కలుపుకురమ్మంటారా!'' అంటూ వచ్చిన వంటమనిషిని

''ఏంవద్దు పో'' అంటూ విసుక్కుంది. తనకు తెలీకుండానే తాను ఆమెమీద అనవసరంగా కోపం, చిరాకు ప్రదర్శిస్తోంది. రింగైన ప్రతి కాలీ చాలా ఆదుర్దాగా ఎత్తుతూ - అవతలిగొంతు మౌనికది కాదని తెలుసుకుని పెట్టేస్తోంది.

తను భరోసా ఇచ్చి మరీ బెయిల్ ఇచ్చి తీసుకొచ్చింది. అలాంటిది తనకే టోపీ పెట్టి వెళ్ళిపోతుందనుకోలేదు. ఒకవేళ స్టేషన్‌కి ఫోన్‌చేసి 'ఆమె వచ్చి సంతకంచేసి వెళ్ళిందా' అని అడుగుదామనుకుని, అయినా తన పిచ్చికానీ ఆమె వెళ్ళి సైన్‌చేసి రాకపోతే ఈపాటికే ఎస్.ఐ.నుంచి తనకి ఫోన్ రాకపోనా ... ఆమే కనక వంటరిగానే వెళ్ళి సైన్ చేసినా తన విజాయితీని తాను చూపించుకున్నట్లేమరి! కానీ తన తలకి కుచ్చుటోపీ, మనశ్శాంతి లేకుండాచేయటం ఇదేం బాగుంది. తనూ, ఆమె కాలేజీలో చేరినప్పటి నుంచి ప్రతిక్షణం కలిసి వుండేవాళ్ళం. ఆమెని ఏనాడైనా ఆ రెండేళ్ళూకూడా ఓ గంటైనా విడిచి గడిపిందా! ఉయ్యాలలాంటి కుర్చీలోకూర్చుని ముందుకీ వెనక్కీ ఊగుతున్న హేమ మనస్సు కాలేజీలైఫ్‌లోకి జరజరా జారిపోయింది.

★ ★ ★

కాలేజీ వదలగానే హేమ, మౌనిక, మరో నలుగురు కలిసి సినిమా ప్రోగ్రాం వేసుకున్నారు ఆరోజు.

ఆ సంగతి తెలిసిన డేవిడ్ ''మీతో పాటు మేమిద్దరుగురంకూడా వస్తాం. లేదా మౌనికను నాకు వదిలి మీరంతా కలిసి వెళ్ళిరండి ఈరోజు సినిమాకు. అర్జంటుగా మాట్లాడవలసిన పనుంది తనతో. ఏమంటావు మౌనికా?'' కన్నుగీటుతూ అడిగాడు వాళ్ళ ప్రోగ్రాంకి అడ్డువస్తూ-

అందరూ ఒకరి మొఖాలు ఒకరు చూసుకున్నారు.

హేమ ''సరే, మేం ఆడపిల్లలు మాత్రం వెళ్తాం. మీరిద్దరూ వెళ్ళండి మీ ఇష్టంవచ్చినచోటుకి'' అంటూంటే, మిగతా అబ్బాయిలు ''మరి మేమో'' అంటూ అడిగారు.

''ఆ మీరా! ఇళ్ళకుపోయి హాయిగా టీవీ చూడండి'' అంది.

అందరూ పకపకా నవ్వారు. డేవిడ్‌బైక్‌మీద మౌనిక వెళ్ళింది. హేమ తన మిగతాఫ్రెండ్స్‌తో కదిలింది.

ఆ అబ్బాయిలు ఉడుకుమోత్తనంగా చూశారు వాళ్ళవంక. 'రేపు చెప్తాం మీ పని - మళ్ళీ మా అవసరం రాదా' అనుకుంటూ.

గేటు దాటంగానే బైకు ఆగిపోయింది. ఎంతకీ స్టార్టవటంలేదు. మళ్ళీ వీళ్ళే వచ్చి స్టార్ట్‌చేసి, మరొకరిని బండిలోని పెట్రోలు కాస్త డేవిడ్ బండికి దానంచేసి ''వెళ్ళిరండి ప్రేమపక్షుల్లారా ...'' అన్నారు నవ్వుతూ

★ ★ ★

ఆరోజు కాలేజీ ఆవరణంతా సందడిగా, గోలగా వుంది. క్లాసులకెళ్ళే వాళ్ళు వెడుతున్నారు. బయటకు వచ్చేవాళ్ళు వచ్చేస్తున్నారు. ఆవరణలో కొంతమందిస్టూడెంట్స్ బైటాయించి కబుర్లేసుకుంటున్నారు.

మౌనిక, హేమ బోటనీక్లాసు బోరనుకుంటూ ఇవతలకొచ్చారు.

''పద ఆ గార్డెన్లో కూర్చుందాం హాయిగా ...'' అంది మౌనిక.

ఇద్దరూ కబుర్లుచెప్పుకుంటూ వచ్చి గార్డెన్‌లో కూర్చున్నారు.

అప్పుడే తనగ్రూపుతో అటుగా వచ్చిన డేవిడ్ మౌనికను చూశాడు.

హేమ సైగచేస్తూ ''ఏయ్ నీ లవర్ వచ్చాడు'' అంది.

''చూశా ...''

''మరి వెళ్ళు ...''

''నీవు వంటరిగా.. ఇక్కడ ...''

''అతను నీకోసం అక్కడ వైట్ చేస్తున్నాడు వెళ్ళమంటే...'' విరుకోపంగా అంది హేమ.

''అయితే నేనిప్పుడే వెళ్ళి వచ్చేస్తా. అందాకా ఈ పల్లీలతో కాలక్షేపం చెయ్యి'' అంటూ పర్సులోంచి తను తెచ్చిన పల్లీలు గుమ్మరించింది. దాంతోపాటు ఓ తెల్లకాగితం పడింది.

దాన్ని మడతలు విప్పి చూసి ''ఓ, ఇదా ...'' అంది హేమ.

''ఏమిటి ... ఏమిటే అది?'' కంగారుగా అడిగి, లాక్కోబోయింది.

హేమ గబుక్కున వెనక్కి చేతులు పెట్టుకుని ''నేను చూపించను'' అంది.

''ప్లీజ్ ... ఏమిటే అది చూపించవా'' ఆమె చేతులు ముందుకు లాగుతూ అంది మౌనిక.

హేమ చూపించింది.

**'మౌనికా ఐ లవ్ యూ'** అన్న లవ్‌లెటర్. తొలిగా డేవిడ్ మౌనికకు వ్రాసిన ప్రేమలేఖ! ఒక్కక్షణంపాటు ఆమె మనసు పాత తీపిగుర్తులకు లోనై వెనక్కి వెళ్ళింది.

ఆరోజు హడావిడిగా ఇంగ్లీష్ క్లాసుకు పరుగులాంటి నడకతో వెళ్తుంటే మధ్యలో తనదారికి అడ్డువస్తూ డేవిడ్ ''మౌనికా ఐ లవ్ యూ'' అన్నాడు.

మౌనికకి అర్థంగాక అటూ ఇటూ దిక్కులు చూసింది.

''ఏయ్ నిన్నే నేను లవ్ చేస్తున్నాను'' అన్నాడు డేవిడ్ నవ్వుతూ.

''ఓహో తమరిది వన్‌సైడ్ లవ్వన్నమాట'' ఎగతాళిగా అంది.

''నో ... యూ ఆర్ ఆల్సో ...''

''వాటెబౌట్ ...''

''అందుకేనా అమ్మాయిగారు దొంగచూపులు, కొంటెచూపులూ చూస్తుంట క్లాసులో నాకేసి అనుమానం.''

''ఏమో నాకుతెలీదు ... దానర్థం లవ్వో గివ్వో.''

''అలాగా! అయితే ఎందుకమ్మా నేనొక్కరోజు కాలేజీకి రాకున్నా దిగాలుపడిపోయి 'డేవిడ్ రాలేదా, డేవిడ్‌రాలేదా' అంటూ నా ఫ్రెండ్స్‌నందరినీ అడుగులావుట. అది ప్రేమ మొలకకాక మరేమిటంట?''

''...''

''అయితే నే చెప్తున్నాగా విను ... అదే ప్రేమంటే. కావల్సిన మనిషి కోసం ఆదుర్దాగా కళ్ళు వెతుక్కోవటం, మనసు ఆరాటపడటం, నోరు ప్రశ్నలవర్షం కురిపించడం, తపన, తడబాటు ఇవన్నీకూడా ప్రేమకి నిదర్శనాలు'' కొంటెగా ఆమె బుగ్గమీద చిటికేస్తూ అన్నాడు. అంతే కాదు లవ్‌లెటర్‌కూడా అందిస్తూ ''ఇది తాపీగా చదువుకో'' అంటూ చల్లగా జారుకున్నాడు.

ఆనాటినుంచీ ఆ లెటర్ తన పర్సులో అలాగే వుండిపోయింది. ప్రేమ చిగురించింది. రోజూ ఒకరినొకరు కలుసుకుంటూ మాట్లాడుకుంటూ ప్రేమవృక్షాన్ని పెంచసాగారు ఇద్దరూ.

''ఏయ్‌మొద్దూ ఏమిటాలోచిస్తున్నావు...అంతలా. పక్కన స్నేహితురాలు, ఎదురుగా ప్రియుడు వున్నా నీ మనసు మరెక్కడికో పోయిందా ఏం?'' అంటూ హేమ మౌనికని తట్టి పలకరించింది.


అప్పటికికానీ మౌనిక ఆ ఊహాలోకంలోంచి ఇహలోకంలోకి రాలేకపోయింది. ఉలిక్కిపడి ''ఆ. ఏమన్నావ్?'' అంది.

''తల్లీ నేనేమనడంలేదు. అవతల నీ ప్రియుడే నీకోసం చూడలేక తెగబాధపడిపోతున్నాడు.''

''ఆ. అవునుకదా, వెళ్తొస్తా ... ఇప్పుడే వస్తా. ఇదిగో బ్యాగు, పుస్తకాలు, పర్సు నీదగ్గరే వుంచు'' అంటూ అవి హేమ ఒళ్ళో పడేసి పరుగున డేవిడ్‌ని చేరింది మౌనిక.

(సశేషం)




The Largest circulated Telugu women's Monthly
వనితా జ్యోతి
సచిత్ర మాసపత్రిక
సెప్టెంబరు
రూ.7/-
విజయదశమి వైశిష్ట్యం
పండంటి బిడ్డకు పసందైన ఆహారం

6

సీరియల్

# మోనికా ఐ లవ్ యూ

జి.రామలక్ష్మి



"ఏయ్ మోనీ ఈరోజు నిన్నో సర్‌ప్రైజ్‌చోటికి తీసుకెళ్తున్నా తెలుసా" అన్నాడు డేవిడ్ ఊరిస్తూ.

"ఎక్కడికీ?"

"చెప్పను ..."

"అయితే నేను రాను."

"రాకుంటే నేను చచ్చినంతఒట్టే."

"అవేంమాటలు డేవిడ్. సరేపద వస్తా" అంది మోనిక.

ఇద్దరూకలిసి బయలుదేరారు. అతనికో చిన్నఫ్యాక్టరీలాంటిది, కంపెనీలాంటిది వుంది. మరికాసేపట్లో అక్కడికి తీసుకెళ్ళాడు. అందరినీ పరిచయంచేశాడు. అందరికీ ఆమెని నా గర్ల్‌ఫ్రెండ్ ప్లస్-లవ్వర్ అంటూ పరిచయంచేశాడు. అన్నీ అయినాక గెస్ట్‌హౌస్‌కి తీసుకెళ్ళాడు ఆమె రానంటున్నా వినక.

"ఏంపర్వాలేదు. మళ్ళీఇంతదూరం ఏంవస్తాం ఈ గెస్ట్‌హౌస్ చూడ్డానికంటూ. ఎలాగో వచ్చాంకాబట్టి అదికూడా చూపించేస్తే ఓ పనైపోతుంది బాబూ" అంటూ పాటలా పాడాడు.

ఆమెకి చీకటవుతోందని లోపల చాలాభయంగా, దిగులుగా వుంది. అయినా అతనిది మొండిస్వభావం. చెప్పినా ఎలాగూ వినడని గెస్ట్‌హౌస్ చూడ్డానికి వచ్చింది.

తీరా చూసి కాఫీ, టిఫిన్ లాగించేసరికి బయట వర్షం మొదలైంది. అది క్రమేపీ పెరిగిందేకానీ తగ్గుముఖం పట్టలేదు. గంటలు గడిచాయి. ఆఖరికి ఆ రాత్రికి వాళ్ళక్కడే వుండిపోవలసి వచ్చింది.

మోనిక దిగులుపడింది : 'మమ్మీ, డాడీ ఏంకంగారుపడుతున్నారో ఇంట్లో' అంటూ! ఆఖరికి చేసేదిలేక చలికి ముడుచుకుపోతూ దుప్పటి కప్పుకుని కూర్చుంది. సడన్‌గా ఓ పెద్ద ఉరుముఉరిమి పిడుగుపడింది. ఆ చప్పుడుకు భయపడిపోయిన మోనిక అమాంతంవచ్చి డేవిడ్‌ని వాటేసుకుంది. అంతే విపరీతమైన చలి, బయటి వాన కలిసి ఆ ఇద్దరిలో షాక్‌ట్రీట్‌మెంట్ ఇచ్చి ఒకటయ్యేలా కలిపాయి - ఆ రాత్రికి వాళ్ళని.

★ ★ ★

ఆ మర్నాడు ఉదయమే జానకి, రఘునాథం హేమకి ఫోన్ చేశారు వాళ్ళింటికి రమ్మనమని.

రఘునాథం ఇంటికి హేమ వచ్చింది.

"మా అమ్మాయి రాత్రి మీ ఇంట్లో వుందనుకుని ఊరుకున్నాం. ఎలాగో దానికి అప్పుడప్పుడు మీ దగ్గర వుండిపోవడం అలవాటేకదా! అందులోనూ పెద్ద వాన, ఫోన్సుకూడా అందుబాటులో లేక ఆమె మాకు ఫోన్ చెయ్యలేక పోయుండవచ్చు అనుకున్నాం. మరి మౌనిక ఎక్కడికి వెళ్ళినట్టు? నీకేమైనా చెప్పిందా?" అడిగారాయన.

"మౌనిక సాయంత్రం డేవిడ్‌తో కలిసివెళ్ళింది. అంతవరకే నాకు తెలుసు ఆమె సంగతి."

"డేవిడ్ ఎవరు?"

"మా కాలేజీలో పి.జి. లాస్టియర్ చేస్తున్నాడు. వీరిద్దరికీ బస్టాండ్‌లో పరిచయమైంది."

"పరిచయమంటే ఎలాంటి పరిచయం? స్నేహమా, ప్రేమా..."

"వాళ్ళిద్దరూ ప్రేమించుకుంటున్నారు ..."

"అందుకని ఎత్తుకుపోయాడా దొంగతనంగా పెళ్ళి చేసుకుందామనా, పాడుచేసివదిలేద్దామనా" కోపంగా అరిచారు రఘునాథం గారు.

"ఇంకా చూస్తారేంటండీ, ముందు పోలీస్‌కంప్లైంట్ ఇవ్వండి. అయినా మీ గారాబంవల్లే అది అలా పెంకిగా, మొండిగా మగరాయుడిలా తయారయ్యింది" అంది జానకి.

తమ పరువు బజారుకీడ్చినందుకు ఇద్దరూ రెచ్చిపోయారు.

రఘునాథంగారు పోలీస్ కంప్లైంట్ ఇద్దామని పోలీస్‌స్టేషన్‌కి ఫోన్ చెయ్యబోయారు. తల్లీతండ్రీ హోదాలకు, పరువుకీ ఈనాడు తన కూతురు అవరోధం కలిగించిందనుకుని ఇద్దరూ విలవిలలాడిపోయారు.

సరిగ్గా ఫోన్ రింగ్ చేయబోయే సమయానికి ఇంటిముందు బైక్ ఆగింది. మౌనిక, డేవిడ్ ఇద్దరూ కలిసి లోపలికొచ్చారు.


జానకి ఆవేశంగా "ఎక్కడికెళ్ళావే రాత్రంతా ... ఈ ఇంటి పరువు ఏంచేద్దామని నీ ఉద్దేశం?" అంటూ చాచి చెంపదెబ్బ కొట్టింది.

అయినా మౌనిక తొణక్కుండా "డేవిడ్, నేను ప్రేమించుకున్నాం. పెళ్ళిచేసుకోవాలనుకున్నాం..." అంది.

అది విని రఘునాథంగారు కూడా బాగా రెచ్చిపోయారు. "ప్రేమ-పెళ్ళి విషయాలు మీరే నిర్ణయించేసుకుంటే మరింక మా పెద్దరికాలెందుకు? మీ ఆర్థిక ఇబ్బందులకిఆదుకోడానికా? మీరు వేషాలువేస్తుంటే చూడ్డానికా?"

"అతను ఆర్థికంగా స్థిరపడిన వాడె. మీ దయాభిక్షతో మేం బ్రతకక్కర్లేదు. నేను అతన్ని తప్ప మరెవర్నీ చేసుకోను."

"ఈ కులంగానివాడిని మనింటి అల్లుడిగా తెస్తానంటే మేం ఒప్పుకోం. పైగా నీకూ ఈ ఇంట్లో స్థానం వుండదు" తండ్రి అన్నాడు ఆవేశంగా.




"పర్వాలేదు. మా ప్రేమ ముందు కులం, గోత్రం, డబ్బు, హోదా, పెద్దరికాలు ఇవేం అడ్డురావు."

"జీవితంలో నీ ముఖం మాకు చూపించకూడదు. మా గడపతొక్కకూడదు. నీవు మేం చచ్చామనుకో, మేము నీవు చచ్చావనుకుంటాం. లేదా అతన్ని వదిలి ఇటురా! మాకు నచ్చిన, మన అంతస్తుకు తగిన సంబంధం చూసి చేస్తాం. అందాకా చదువుకూడా మానేసి ఇంట్లో పడుండు. లేదా మమ్మల్నికాదని వెళ్ళి అడుక్కుతిన్నా, చచ్చినా మేంచూడం, రానివ్వం" అని జానకి అంటుంటే-

"మోడండీ! నేను బ్రతికుండగా మౌనికకు అలాంటి గత్యంతరాలేంపట్టవు. ఆమె అందానికి దాసుడ్ని, ఆమె మనసుకు శరణాగతుడ్ని, ఆమె నా పంచప్రాణాలు. మీఆస్తులు, అంతస్తులు, హోదాలు మీవి మీరే వుంచుకోండి. మా ప్రేమకి మమ్మల్ని, మా బ్రతుకులకి మమ్మల్ని వదిలెయ్యండి" అని ఓ దణ్ణంపెట్టి వాళ్ళిద్దరికీ -

"ఈ పెద్దవాళ్ళకు అంతస్తుల హోదాలు పోయి, కులాల పట్టింపులు వదిలి - ప్రేమికులని కంపాలని, పిల్లల మనసులని అర్థంచేసుకోవాలన్నజ్ఞానం ఎప్పుడొస్తుందో" అంటూ "రా మౌనికా పోదాం.." అన్నాడు డేవిడ్.

మౌనిక అతని వెంబడే బయటికి నడుస్తుంటే తల్లీతండ్రే కాక హేమ కూడా ఆశ్చర్యపడింది. అలా మౌనిక నిజంగా తెగతెంపులు చేసుకుని వెళ్ళిపోతుందని ఆమె కలలో కూడా ఊహించలేదు.

కూతురుమొండితనం తమకు తెలిసినా పరువునీ, పదవులనీ, హోదాలను, అంతస్తులనే నమ్ముకున్న మనస్తత్వం మూలంగా కూతురికి బదులు పరువుకే ఓటేసి మనసు రాయిచేసుకున్నారు.

ఎటూ మాట్లాడలేని హేమ మౌనంగా బయటికినడిచింది. మౌనికకు తనమీద కోపం వచ్చి వుంటుంది. తన ప్రేమ వివరాలే చెప్పానో లేక ఆమెమీద ఈర్ష్యతో చాడీలే చెప్పానో అని మౌనిక

## జరిగినకథ

"కేవలం ఆ నాలుగుమాటలే నా జీవితాన్ని నాశనంచేశాయి" అంటూ చెప్పున్న మౌనిక బోనులో కళ్ళుతిరిగిపడిపోగా అస్పత్రిలో చేరుస్తారు. మౌనిక స్పృహలోకి రాగానే శ్రీధర్ మౌనికను కోర్టుకు తీసుకువెళ్తాడు. బోనులో నిలబడిన మౌనిక "నాకు శిక్ష విధించండి" అంటుండగా హేమ ప్రత్యక్షమౌతుంది. కే వాయిదా పడుతుంది. బెయిల్ ఇస్తానన్న హేమ ఇంటికి రాణి, వాణి మాస్టారితో కలిసి వెళ్ళగా హేమ కలవలేకపోతుంది. హేమకు చెప్పకుండా మౌనిక వెళ్ళిపోతుంది. వెళ్తూ వెళ్తూ మౌనిక వ్రాసి వుంచిన లెటర్ని బల్లపై చూసిన హేమ అందులోని విషయాన్ని అర్థంచేసుకోలేకపోతుంది. హేమ గతంలోకివెళ్ళి కాలేజీ జీవితాన్ని, డేవిడ్, మౌనిక ప్రేమ వ్యవహారాన్ని నెమరువేసుకోసాగింది.

(ఇక చదవండి)

అనుకుమంటుంది. ఎవీహోవ్ వారి ధైర్యానికి, ప్రేమకి, ఒకే మాటకి, ఒకేబాటకీ జోహార్లుఅని మనసులో అనుకోకుండా వుండలేకపోయింది.

★ ★ ★

"అమ్మగారూ ... కనీసం కాఫీ అయినా తాగండి. ఉదయం నుంచి అలా ఆలోచనలో పడిపోయారు. తిండికూడా తినలేదు" అంటూ చొరవగా పలకరించిన వంటమనిషి పిలుపుతో ఆలోచనలు తెగి ఇహ లోకంలోకి వచ్చింది హేమ.

వద్దనకుండా గ్లాసు నీళ్ళు తాగి కాఫీకప్పు అందుకుంది. సిప్ చేస్తూనే వుంది. ఆలోచిస్తూనే వుంది. 'ఆ తర్వాత తనకు మళ్ళీ కనబడలేదు. కనీసం ఫోనైనా చెయ్య లేదు. జాబైనా రాయలేదు. ఏంజరిగింది, ఎక్కడి కెళ్ళింది-అంతలా ప్రేమించిన డేవిడ్‌ని చంపవలసినంత అఘాయిత్యమేం జరిగింది? తల్లితండ్రీ చూస్తూ ఊరుకున్నారే కానీ, ఆమె విషయం ఈనాటికీ పట్టించుకోవడంలేదంటే, ఇంకా వారిలో పాతకక్ష, కసి అలాగే వున్నాయన్నమాట... మైగాడ్ నేనిప్పుడేం చెయ్యాలి. పట్టించుకున్న నాకు మాత్రం ఏంమిగిల్చింది మౌనిక పూర్తి అశాంతి, టెన్షన్ తప్ప!

మౌనిక ఇంకా మారలేదు. తాను అందగత్తెనన్న అహం, పొగరు, అభిమానం ఇంకా ఆమెలో చావలేదు. ఏమాటకామాటే చెప్పుకోవాలి. నిజంగా ఈనాటికీ మౌనిక అప్సరసే! వయసుపైబడ్డా ఆమెలో నిగారింపు, అందం, ఆకర్షణ, నునుపుతనం ఏమాత్రం చావలేదు. ఇప్పటికీ కాలేజీగర్ల్‌లా వుంది. ఆ పొడవాటిజడ, పచ్చటిశరీరచ్ఛాయ, పచ్చనినడుము, అందమైనకళ్ళు, పొడవాటిముక్కూ- వహ్ ఆడవాళ్ళకే మతులు చెడుతున్నాయి దాని అందానికి. అందుకేకదా డేవిడ్




లైనులోకి వచ్చేవరకూకూడా దాని అందానికి ఎందరో దాసులై కాలేజీలో దాన్ని ఏడిపించుకుతినేవారు. ఈ అందం సమస్య అప్పుడేకాక ఇప్పుడూ దాన్ని వెన్నంటే ఈ దారుణం చేయించలేదుకదా - ఒక వేళ డేవిడ్ ఆమె అందంతో ఏదైనా కాని వ్యాపారం ... ఛీఛీ, డేవిడ్ అలాంటివాడుకాడు. ఏంటి నాకీ పాడు ఆలోచన. మరెందుకీ సంఘటన జరిగివుంటుంది?

ఇలాఆలోచనలు చెలరేగ్గా హేమ బుర్రని తొలిచేస్తోంటే కప్పులో కాఫీ అయినట్టుకూడా తెలుసుకోక అలా సిప్‌చేస్తూనే వుంటే -

"అమ్మగారూ, కప్పులో కాఫీ అయిపోయి చాలాసేపైంది.అంతగా బుర్రతొలిచేస్తున్న మీ ఆలోచన ఏమిటమ్మా?" అడిగింది వంటమనిషి కాఫీకప్పు తీసుకుంటూ.

"ఏంలేదులే" అంది.

వంటమనిషి వెళ్ళిపోయింది.

ఇంతలో ఫోన్ రింగైంది. హేమ ఆదుర్దాగా ఫోన్ ఎత్తింది.

"ఏయ్ హేమా ... నేనూ మేరీని" అంది అవతలి గొంతు.

"హాయ్ మేరీ నువ్వా! వాట్ ఎ సర్‌ప్రైజ్! ఎక్కడినుంచి నువ్వు మాట్లాడేది?"

"అశోక్‌నగర్‌నుంచి. నాకీ మధ్యనే తెలిసింది, మీ ఇంటి అడ్రస్, నీ ఫోన్‌నెంబర్, నువ్వో పెద్ద లాయర్‌వయ్యావని ... ఇంక నా ఆనందం అంతాఇంతా కాదనుకో" అంది మేరీ.

"నా జాడ తెలుసుకునికూడా ఒకే ఊళ్ళోవుండికూడా మా ఇంటికి ఎందుకురాలేదు."

"మేమిన్నాళ్ళూ ఢిల్లీలో వున్నాం. వచ్చి మూడునెలలే అయింది. మొన్న రాధిక కనిపించి నీ అడ్రస్, ఫోన్‌నెంబర్ ఇచ్చి నీగురించి చెప్పింది."

"అయితే రాధికకూడా ఇక్కడే వుంటోందా!".

"నా శ్రీమతీజీ ఏ పోలీస్‌ఆఫీసర్. కంట్రోల్‌రూమ్‌లో వుంటుంది ఒక జోన్‌లో."

"ఐ.సీ. ఒకేసారి నాబెస్ట్‌ఫ్రెండ్స్ జాడ తెలిసేసరికి నాకు చాలా ఆనందంగా, రిలీఫ్‌గా వుంది."

"అయితే వస్తావా ఇప్పుడు. ఓ అరగంటైనా నాతో గడిపి వెడుదువుగాని..."

"అడ్రస్ చెప్పు. వెంటనే వస్తాను. నాకూ కాస్త మనశ్శాంతి కావాలి" అంది ఆనందంగా.

మేరీ అడ్రస్ చెప్పింది.

హేమ వెంటనే బయలుదేరింది.

★ ★ ★

హేమ, రాధిక, మేరీ, మౌనిక, మరో ఇద్దరమ్మాయిలు - వీళ్ళంతా ఇంటర్‌లో బెస్ట్‌ఫ్రెండ్స్. తర్వాత గ్రాడ్యుయేషన్‌లో ఎవరికిష్టమైన కోర్సుల్లో వారువేరై విడిపోయారు. ఇంటర్‌లో మొదలైన మౌనికా, డేవిడ్‌ల లవ్ మౌనిక ఇంటర్ పూర్తి చేయడం, డేవిడ్ పి.జి. పూర్తిచేయడంతో పెళ్ళిగా మారిపోయింది. తర్వాత ఎవరిదారివాళ్ళది, ఎవరి బ్రతుకులు వారివిగా విడిబడ్డాయి.

మళ్ళీ ఇంతకాలం తర్వాత చిన్ననాటి స్నేహాలు, చిన్ననాటి స్నేహితులు కలుసుకోవడం, రావడం, ఆమాకీలు తెలవడం అంటే చాలా ఆశ్చర్యంగానూ, ఆనందంగానూ అనిపించింది హేమకు. పైగా చిక్కుల్లోపడింది. ఒంటరిజీవితం. మంచిచెడ్డ చూసేవాళ్ళుకానీ, అడిగేవాళ్ళుకానీ, బాధపడేవాళ్ళు కానీ, పట్టించుకునేవాళ్ళుకానీ తన కంటూ ఎవరూలేరు. తల్లిదండ్రులు తన పెళ్ళయిన కొద్దిరోజుల్లోనే కొంచెం కొంచెం ఎడంలో మరణించారు. భర్తా, పిల్లలూ యాక్సిడెంట్‌లో పోయారు. లంకంతకొంప, బోలెంత ఆస్తి వున్నా అనుభవించేందుకు ఎవరూ లేరు. నాఅన్న ఆత్మీయత కరువైంది. తోడుగా ఆ పనివాళ్ళు తప్ప తనకంటూ దగ్గరవాళ్ళు లేరు. బ్రతుకు వృధాగా, భారంగా అనిపించినా, చావటం, ఆత్మహత్య మహాపాతకం అన్న మూఢనమ్మకం తన నరనరాల జీర్ణించుకుపోవడం మూలంగా బ్రతికి వుంది. బ్రతికువున్నందుకు మనశ్శాంతికి టైంపాస్‌కే తన వృత్తిధర్మం చేపట్టి కాస్త వర్క్‌హడావిడి, క్లైన్ట్స్ సందడి అలవాటు చేసుకుని తనకులాను బిజీలైఫ్ ఏర్పాటుచేసుకుంది. అయినా ఆమెలో అసంతృప్తి, విరక్తి చోటు చేసుకునే వున్నాయి.

ఈరోజు తన ప్రాణస్నేహితుల

జాడ, అడ్రస్ తెలిసేసరికి రవ్వంత ఆనందం పోటువేసుకుని కలవాలి, మాట్లాడాలి, ఫ్రెండ్షిప్ పెంచుకోవాలి అన్న యాంగ్జైటీ ఆమె హృదయాన్ని కుదిపివేయసాగింది.

కారు ఎంతస్పీడ్ అందుకుంటో కూడా ఆమె గ్రహించేస్థితిలో లేక రయ్యమని దూసుకుపోతోంది. మనసుకన్నా కారువేగాన్ని పెంచుతూ ...

★ ★ ★

మాష్టారు పిల్లలిద్దరినీ తీసుకుని హేమ ఇంటికి వచ్చారు. గేటు దగ్గర వాచ్మెన్ అడ్డుకుని "అమ్మగారులేరు. ఇప్పుడే బయటికెళ్ళారు" అన్నాడు.

"ఎప్పుడు వస్తారు?"

"తెలవదు"

"కనీసం భోజనం టైమ్కైనా వస్తారా?"

"తెలీదు ..."

"నీకేం తెలీకుంటే లోపలికి వెళ్ళి అక్కడున్నవాళ్ళని కనుక్కుని వస్తాం..." అంటూ రాణి దుడుకుగా మాట్లాడి గేటుతీసుకుని లోపలికి వచ్చింది.

"ఏం కావాలమ్మా?" పనిమనిషి అడిగింది.

మెట్లెక్కుతున్న రాణి "లాయర్గారు ఎప్పుడొస్తారు..." అంది.

"ఇప్పుడేకదా వెళ్ళింది. వస్తే రెండింటికి భోజనానికి వస్తారు. లేదంటే లేదు."

"అలాగా! అయితే రెండింటి వరకేఅయితే ఇక్కడ కూర్చుంటాం కూర్చోవచ్చా?" అడిగింది పనిమనిషిని.

"కూర్చోండి. మీ ఇష్టం... కానీ కూకొని కూకొని మొన్న కూడా లేచివెళ్ళిపోయారేకాని ఆ అమ్మ రానేలేదు. మీరటు ఎళ్ళంగానే ఆయమ్మ ఇటు వచ్చింది. మేం చెప్పాం మీరు వచ్చినట్టు. సరేలే అంది ఆ అమ్మ" అని చెప్పి ఆమె లోపలికి వెళ్ళింది.

రాణి అక్కనీ, మాష్టారినీ పిలిచింది వచ్చి కూర్చోమని. వాళ్ళు వచ్చి కూర్చున్నారు.

తర్వాత చాలాసేపు ఎదురు చూశారు. రెండుకాదు, మూడైనా హేమ రాలేదు, ఈలోగా రెండు సార్లు ఫోన్లు వచ్చాయి. వంటమనిషి ఎత్తింది. అవతలిగొంతు "హేమ వుందా?"

"లేరండీ. మీరెవరూ?"

"ఎప్పుడు వస్తుంది?"

"ఏమోనండీ తెలీదు. మీరెవరూ?!"

"మళ్ళీ ఫోన్ చేస్తానులే..." అవతలిమనిషి పెట్టేసింది.

వంటమనిషి ఒకటికి రెండు సార్లు బయటికి వచ్చి వీళ్ళను చూసి జాలిపడి "తిన్నారామ్మా? తినే వచ్చారా? చాలాసేపైంది · మీరు వచ్చి...పోనీ రేపురండి. అమ్మగారికి చెప్పి ఇంట్లోనే వుంచుతా" అంది.

వాళ్ళకీ ఇంక కూర్చునే ఓపిక నశించి లేచారు వెళ్ళడానికి.

"రేపు నిజంగా అమ్మగారిని వుండమంటావుగా" అడిగింది వాణి.

"చెప్తానమ్మా."

"అవునూ అమ్మగారు ఒక్కరే వెళ్ళారా, మరెవరైనా వున్నారా?" రాణి అడిగింది సందేహంగా.

"లేరమ్మా, అమ్మగారొక్కరే వుంటున్నారుకదా ఇంట్లో. కూడా వెళ్ళేందుకైనా ఎవరున్నారు చెప్పండి?"

"అదే ఎవరైనా ఆడమనిషి"

"ఉన్నది నేనూ, రత్తాలు, అమ్మగారేనండి. మరే ఆడమనిషీ లేదు."

"అలాగా" నిరుత్సాహంగా అంది రాణి.

వాణి భయపడింది. తాము ఓ హంతకురాలి కూతుళ్ళమని తెలిస్తే వీళ్ళు ఈమాత్రంకూడా రానివ్వరు, కూర్చోనివ్వరు. అది ఈ రాణివల్ల ఎక్కడ బయటపడుతుందో ఈ ఆరాలవలన అని కంగారుపడింది. అక్కడితో టాపిక్ కట్చేస్తూ "పదండి పోదాం" అంది. ముగ్గురూ మెట్లుదిగివచ్చి గేటుదాటి రోడ్డెక్కారు మౌనిక గురించే ఆలోచించుకుంటూ.

ప్రతిక్షణం - ప్రతి విషయంలో త్రుటిలో తల్లిని కలుసుకోవడంలో దాటిపోతున్నందుకు విచారంగా అడుగులేశారు తారురోడ్డుమీద ఆ ఎర్రటిఎండలో మండుతూ -

★ ★ ★

హేమ కారుదిగి సరాసరి బంగళాలోకి వచ్చింది. చాలా పెద్ద బంగళా. చాలా బావుంది మంచి రిచ్నెస్ చూపిస్తూ. ఇంటిముందు లాన్కూడా చాలా ఆకర్షణీయంగా వుంది. తోటమాలి తోటని, గడ్డిని, మొక్కలని, చెట్లని నీళ్ళతో తడుపుతున్నాడు. ఓ పక్కగా కట్టేసిన ఆల్సేషన్ తననుచూసి మొరగటం ఆరంభించింది. మేరీ అదిలించి బయటికొచ్చింది.

వరండాలోకొచ్చిన హేమకి మేరీ ఎదురొచ్చి "హాయ్ హేమా అప్పుడనగా వస్తున్నానని ఫోన్లో చెప్పి ఇప్పుడా రావటం? ఇంక రావేమో చెయ్యిచ్చేసావేమోనని కంగారుపడ్డాననుకో" అంది. ఆమెను చెయ్యిపుచ్చుకుని లోపలికి తీసుకెళ్తూ.

"మీ ఇల్లు, తోట చాలా బావుందే" అంది హేమ వచ్చి సోఫా కూర్చుంటూ - చుట్టూ అంతా కలియచూస్తూ.

(సశేషం)


ఉచితం

FREE FREE
FREE FREE
FREE FREE
FREE FREE
FREE FREE
FREE FREE
FREE FREE
FOREIGN BOOKS, TOURIST GUIDES SCENERIES BULLETINS LITERATURES
FREE FREE
FREE FREE
FREE FREE
FREE FREE
FREE FREE
FREE FREE
FREE FREE

మీరు చేయవలసిందల్లా ఒక్కటే!

ఒక ఉత్తరం వ్రాయడం

అవును

ఇక మీ ఇంటికి వస్తోంది

ఉచితంగా

విదేశీ పుస్తకాలు, టూరిస్టు గైడ్లు, సీనరీలు, బులిటిన్లు, లిటరేచర్లు


★ 200 పైగా ఉచితంగా విదేశీ పుస్తకాల చిరునామాలు

★ వీటితో పాటు మోడల్ లెటర్స్

పూర్తి వివరాలు పొందుపరచిన కంప్లైట్ ప్రొఫైల్ వివరాల కొరకు పోస్టల్ కవరు పంపగలరు.

M.RAJENDRAN
6-161, ELAMA STREET
SANTHAPET
NORTH CHITTOOR-517004
(A.P.) Phone: (08572) 24275

RAGVIN ADS, CTR. Ph: 27001



The Largest circulated Telugu women's Monthly
వనితా జ్యోతి
మాస పత్రిక
రూ. 7/-
అక్టోబరు '98
దర్శనీయ క్షేత్రం లేపాక్షి
హీరో చెల్లెలు
(అనుబంధ నవల)

సీరియల్

# మోనికా ఐ లవ్యూ

జి. రామలక్ష్మి



"ముందు కాఫీలు టీలు ముగించుకుని ఆ తర్వాత కబుర్లలో పడదాం. అవును ఇంతకీ ఫోంచేశావా?" అడిగింది మేరీ ఆప్యాయంగా.

"ఆ ..." తలవూపుతూ అంది హేమ.

"ఎప్పుడు - ఎక్కడ?" అనుమానంగా అడిగింది.

"ముందు నీ దగ్గరకనే నీవు ఫోన్ చెయ్యంగానే బయలుదేరాను. తీరా ఒక ఘమస్యలో నా హితోభిలాషి మా సీనియర్ లాయర్‌గారిని కలవడం అత్యవసరమై వెళ్ళివస్తున్నా... అక్కడే ఫోంచేశా ఆయన బలవంతంమీద" చెప్పింది.

"అయితే టీ తాగి కూర్చుందాం ... ఓకే?" అంది మేరీ.

"సరే" అంది హేమ.

మేరీ మనిషిని పిలిచి టీ, బిస్కెట్స్ ఆర్డర్ చేసింది.

అవి ఆమె క్షణాల్లో తెచ్చిపెట్టింది. ఐస్‌వాటర్‌కూడా తెచ్చిచ్చింది. అవి తిని, టీత్రాగి ఇద్దరూ వెనకవైపు మేరీ బెడ్‌రూమ్‌వైపుకు నడిచారు.

ఇద్దరూ బెడ్‌మీద నడుంవాలుస్తూ - "ఇంక నీ విశేషాలు చెప్పు" అంటే "నీవిశేషాలే ముందుచెప్పు" అంటూ అనుకున్నారు-నవ్వుకున్నారు.

"ఓకే ... నేనే చెప్తానులే ముందు ..." అంటూ స్టార్ట్‌చేసింది మేరీ.

"మా ఆయన ఓ పెద్ద బిజినెస్‌మేన్. ఇన్నాళ్ళూ ఢిల్లీలో సాగించిన ఆయన బిజినెస్‌ని అన్నిచోట్లా బ్రాంచిలు ఓపెన్‌చేసినట్లే ఇక్కడా చేశారు. అయితే డెవలప్‌మెంట్‌కి ఇక్కడ మకాంపెడితే బావుంటుందని, అన్ని ఊళ్ళకీ సెంటర్ హైద్రాబాదేనంటూ ఇదిగో ఇక్కడికి తీసుకువచ్చారు. ఇది మా మామగారి బంగళానే. ఆయన ఈమధ్యనే పోయారు. వారసత్వంగా వచ్చిన బిజినెస్సు ఆయన ఇప్పుడు డెవలప్ చేస్తున్నది. మా పెద్దబ్బాయి మదన్ ఈ ఊళ్ళోనే వాళ్ళ తాతగారుండబట్టి ఆయనకి తోడుగా ఇక్కడే వుండి చదువుకుంటున్నాడు. ఇప్పుడాయన లేకున్నా వాడి చదువుమాత్రం కంటిన్యూ అవుతూనే వుంది. ప్రస్తుతం డిగ్రీ చేస్తున్నాడు. ఇంక మేం వచ్చాంగా. వాడికి పర్వాలేదు. రెండవవాడు ఇంటర్, మూడవవాడు టెన్త్ చేస్తున్నారు."

"అయితే ముగ్గురు కొడుకులన్నమాట! ఆయన ఊళ్ళోనే వున్నారా?" అడిగింది హేమ.

"లేదు - బెంగుళూరు వెళ్ళారు. వచ్చేస్తారు ... ఇవ్వాళో రేపో"

అంటూ ''ఇంక నీ విశేషాలేమిటి? ఎంతమంది పిల్లలు? మీ శ్రీవారు ఏంచేస్తున్నారు?'' అంది.

హేమముఖంమాడిపోయింది. ''ఆయన లేరు ... ఇద్దరు మగపిల్ల లుండేవారు. ముగ్గురూకూడా ఈమధ్యనే కారు యాక్సిడెంట్‌లో పోయారు. ఆయన బాగా పేరు మోసిన ఓ లాయర్. ఒంటరిగా, మోడుగా,చావలేక బ్రతుకుతున్నా-అనుక్షణం వారి తీపిగుర్తులు, పిల్లల అల్లరిచేష్టలే గుర్తుకువస్తూ నన్ను పిచ్చిదాన్ని చేస్తున్నాయి.

ఒక్కొక్కసారి చచ్చిపోదామను కుంటాను. కానీ చావడానికికూడా ధైర్యంకావలిగా. అదిలేక, నాఅన్న వాళ్ళు ఎవరూలేక బ్రతుకుతున్నా. టైంపాస్‌కోసం, ఓ వ్యాపకం అవసరంకాబట్టి లాయర్‌గా కేసులు టేకప్ చేస్తున్నా. దట్సాల్ అంటూ, నేను చచ్చినా ఎవరూ బాధపడే వారూ, ఏడ్చేవారు లేరుకానీ, నాకన్నా దయనీయమైన జీవితం గడిపి ఉచ్చులో బిగుసుకుంది మన మౌనిక. పాపం దానిగురించే నా బాధంతా ...'' అంటుంటే మాట మధ్యలో

''మౌనిక ఇక్కడేవుంటోందా? నీకు కనిపిస్తోందా? ఏమైంది దాని జీవితానికేం? హాయిగా డేవిడ్‌తో గడిపిందే నాకు తెలిసినంతవరకూ. అయితే చిన్నచితుకు పొరపొచ్చాలు వచ్చాయనుకో వారి సంసారజీవి తంలో. ఎంత ప్రేమించి పెళ్ళి చేసుకున్నా, పెళ్ళయ్యాక మగాడికి ఆడది లోకువేకదా. కానీ మేం ఢిల్లీకి వెళ్ళిపోవడంతో ఆ తర్వాత ఏంజరిగిందో నాకూ తెలీలేదు. పైగా ఉత్తరాలు రాసినా ఒక్కనాడూ సమాధానం రాయలేదు అది. నేను మా ఢిల్లీ ఇంటి అడ్రస్ ఇచ్చాను. అయినా అది లెటర్స్ రాయలేదు. ఇంతకీ ఏమైందే? వాళ్ళిద్దరూ హాయిగానే వున్నారా?'' ఆదుర్దాగా ప్రశ్నలవర్షం కురిపించింది మేరీ.

''నేను దాని గురించి అంతా చెప్తానుగాని, నాకు కొన్ని వివరాలు కావాలి. దాచకుండా నీకు తెలు సున్నమటుకైనా చెప్తావా? దానివలన దాని జీవితం నిలబడుతుంది. ఆడపిల్లలకు అండగా తల్లయినా మిగుల్తుంది'' ,అడిగింది రిక్వెస్ట్ చేస్తున్నట్టుగా హేమ.

''అసలేం జరిగిందే? ...''

''మౌనిక డేవిడ్‌ని మర్డర్ చేసింది. ఆమెపై కేసు నడుస్తోంది. నేనే బెయిల్ ఇచ్చి తీసుకొచ్చాను. తీరా ఆమె తెల్లారేసరికి నాకు చెప్ప కుండా లెటర్‌రాసి పారిపోయింది. బెయిల్ ఇచ్చిన నేను దానివలన ఇప్పుడు చిక్కుల్లోపడ్డాను. దానికి కేసు నేను వాదించడం, గెలిపిం చడం ఇష్టంలేదు. కోర్టులో తనే ఈ హత్య చేశానంటూ బల్లగుద్ది చెప్తోంది! విచారణ పూర్తికానిదే పూర్వాపరాలు తెలవందే ఆమె ఒప్పుకున్నా న్యాయంచేసినట్లు కాదు. పూర్తివివరాలు నేను సేకరించి కోర్టుకి సబ్‌మిట్ చేస్తాను. అందాకా కేసు వాయిదా వేయించ మని జడ్జ్‌ని బ్రతిమిలాడుకుని దాన్ని పోలీస్‌స్టేషన్‌లో నా వకల్తా మీద బెయిల్ ఇచ్చి మరీ తీసుకు వచ్చా. ఇప్పుడు దాన్ని రక్షించా లంటే పూర్తి వివరాలు కావాలి. అది చెప్పకుండా తప్పించుకుంది'' అంటుంటే -

మధ్యలో అందుకని మేరీ ''పాపీ పిల్లల్ని అడగలేకపోయావా విషయాలు?'' అంది.

''అసలా పిల్లలు ఎక్కడుంటు న్నారో కూడా తెలియదుకదా నాకు. మౌనిక దోషిగానే కోర్టులో కలిసింది నాకు. ఇంక దాని విష యాలుకాని, పిల్లలుంటున్న చోటు కాని నాకేం తెలియవు. తెలిస్తే ఇంకేం..కథాఅంతా లాగెయ్యనూ'' అంది హేమ.

''బహుశా నేను చెప్పే విషయా లనుబట్టి నాకు తెలుసున్నంత వరకూ అందించే సమాచారాన్ని బట్టీ, కొంచెమైనా నీకీ కేసులో ఉపయోగం వుండవచ్చు'' అంటూ అక్కడ గ్లాసులో మూతపెట్టి వున్న మంచినీళ్ళగ్లాసు అందుకుని - తాగి అంది -

''మౌనిక ఆరోజు కాలేజీలో మనముందే డేవిడ్‌తో వెళ్ళిందికదా ఆ రాత్రి వర్షం మూలంగా అక్కడ అతని గెస్ట్‌హౌస్‌లో ఆగిపోయిం దట. మర్నాడు ముందుగా ఇద్దరూ నీ దగ్గరకు వస్తే ఇంటికి తాళం వేసుండడంతో ఆమె భయపడి పోయిందట ఇంటిదగ్గర అమ్మా నాన్నా ఏంకంగారుపడిపోతున్నారో, ఏం డోసు ఇచ్చేస్తారోనని. డేవిడ్ ఆమెకి ధైర్యంచెప్పి 'నేనే వచ్చి స్వయంగా మీ అమ్మానాన్నలకి మన విషయం చెప్తాను. ఎలాగూ ఎప్పటికైనా మన ప్రేమ వ్యవహారం తెలవాల్సిందే, పెళ్ళికి పర్మిషన్ అడగాల్సిందే కాబట్టి - అదేదో ఆ పనేదో ఇప్పుడే చేసేస్తా ...' అంటూ ధైర్యం చెప్పి తీసుకొచ్చా డట. తీరా వాళ్ళువచ్చేసరికి మొత్తం హిస్టరీ నువ్వు వాళ్ళిద్దరిమీదా కుళ్ళుకుని చెప్పేసి వుంటావని, లేదంటే నీ ఇంట్లోనే రాత్రంతా అది వుందని చెప్పడానికైనా ఇంట్లో వుండివుండేదానివని వాళ్ళకి కోపం వచ్చిందట. పైగా వాళ్ళ పెద్దలు

## ఆర్యభట్టు సున్నా విలువ

'సున్న - 0' దాని విలువ కనిపెట్టడం అంటే గణితంలో తేలికైన విషయంకాదు. గణితశాస్త్రంపై ఆధారపడివున్న మన నేటి యాంత్రికజీవనం, యుద్ధాలు కొత్తగా కనుగొనబడిన అపూర్వసాధనాలు,వింతలు మొదలైనవన్నీ 'శూన్యం'వల్లే సాధ్యమై నాయి. 12వ శతాబ్దాలకు పూర్వం భారతీయ గణిత మేధావి ఆర్యభట్టు గణితశాస్త్రంలో 'సున్న'కు విలువ కనిపెట్టాడు.




– పి.హిమజ

## జరిగినకథ

''కేవలం ఆ నాలుగుమాటలే నా జీవితాన్ని నాశనంచేశాయి'' అంటూ ఏడ్చిన్న మౌనిక బోనులో కళ్ళుతిరిగిపడిపోగా ఆస్పత్రిలో చేరుస్తారు. మౌనికన్యూహాల్‌లోకి రాగానే కోర్టుకు తీసుకువెళ్తాడు శ్రీధర్. బోనులో నిలబడిన మౌనిక ''నాకు శిక్ష విధించండి'' అంటుండగా హేమ ప్రత్యక్షమౌతుంది. కేసు వాయిదాపడు తుంది. బెయిల్ ఇస్తానన్న హేమ ఇంటికి మాస్టారితో కలిసి వెళ్ళిన రాణి, వాణిలు ఆమెను కలవలేకపోతారు. హేమకు చెప్పకుండా మౌనికవెళ్ళిపోతుంది - ఓ లెటర్ వ్రాసిపెట్టి. ఆ లెటర్ చదివిన హేమ గతంలోకి వెళ్ళి కాలేజీ జీవితాన్ని, డేవిడ్, మౌనిక ప్రేమ వ్యవహారాన్ని గుర్తుకుతెచ్చుకుంటుంది. డేవిడ్, మౌనికలు పెళ్ళి కాకుండానే ఏకమౌతారు. మౌనికతల్లిదండ్రులు ఆమె ప్రేమవ్యవహారం తెలుసుకుని మతాంతర వివాహానికి ఒప్పుకోకపోవడంతో,వాళ్ళతో తెగతెంపులుచేసుకుని మౌనిక డేవిడ్‌తో కలిసి వెళ్ళిపోతుంది. ఈ ఆలోచనలు సాగుతుండగా హేమ మరో ఫ్రెండ్ మేరి హేమకి ఫోన్‌చేసి వాళ్ళింటికి రమ్మంటుంది. హేమ మేరి ఇంటికి వెళ్తుంది.

(ఇంక చదవండి)

## బుల్లి పుస్తకం!

ప్రపంచంలో ముద్రించబడిన అతిచిన్న పుస్తకం 'ఓల్డ్‌కింగ్ కోల్' 1985లో బ్రిటన్‌లోని గ్లెనిఫెర్ ప్రెస్‌వారు దానిని ముద్రించారు. అప్పుడవి 85 కాపీలు ప్రచురించబడ్డాయి. ఒక్కొక్క పుస్తకం పొడవు 1 మి.మీ, వెడల్పు 1 మి.మీ. ఇవి పిల్లలకోసం ప్రచురణకాబడ్డాయి. ఒక సూది సహాయంతో వాటి పేజీలను తిప్పవలసి వుంటుంది.




– కొడిమెల

ఎదురుతిరిగి ఇంట్లోంచి గెంటేరు వాళ్ళనాన్నగారు. ఆ పరిస్థితిలో స్నేహితురాలిగా ఆ ఒక్క రోజా నువ్వు ఆదుకునుంటే కాస్త నిలబడి, ఓ రూట్ వేసుకుని, చదువులు పూర్తయ్యాక పెళ్ళి చేసుకోవాలనుకున్నారట. ఆఫ్‌కోర్స్ అతను కొద్దోగొప్పో వున్నవాడే కాబట్టి సరిపోయిందనుకో! డేవిడ్‌కి తల్లిలేదు. తండ్రే వున్నాడు. ఆయన వీరి పెళ్ళికి ఇష్టపడడు. అందువలన అతన్ని అడిగీ లేదనిపించుకోటం, గొడవా గోలలు ఇష్టంలేక డేవిడ్ సరాసరి మా ఇంటికి తీసుకొచ్చాడు మోనికని. ఇద్దరికీ చర్చిలో వివాహం జరిగింది. ఆ సంగతి ఫాదర్ ద్వారా విన్న అతని తండ్రి ఫాదర్ నచ్చచెప్పడంతో ఇంకేం మాట్లాడలేక, వున్న ఒక్క కొడుకునీ వదులుకోలేక వాళ్ళని తనదగ్గరకు తీసుకెళ్ళాడు. రోజులు గడుస్తున్నాయి. అతను పక్షవాతం వచ్చి లాక్కుని పీక్కుని కొన్నాళ్ళు మంచంమీద వుండి కోడలిచేత సపర్యలు చేయించుకుని-చేయించుకుని మరీ పోయాడు.

ఆ తర్వాత ఆస్తి, ఫ్యాక్టరీ, గెస్టుహౌస్ డేవిడ్‌చేతిలోకి వచ్చాయి. బాగానే డెవలప్‌చేశాడు. మోనికను చాలా అభిమానంగా ప్రాణంగా ప్రేమగా చూసుకునేవాడు. ఏడాది ఏడాది గ్యాప్‌ల్లో ఇద్దరూ అమ్మాయిలే పుట్టారు. ఇక తనకి కనే ఓపిక, పెంచే ఓపికా లేదంటూ మోనిక అతన్ని ఒప్పించి ఆపరేషన్ కూడా చేయించేసుకుంది. పిల్లలిద్దరూ కొంచెం ఎదిగారు పర్వాలేదు, కష్టం సుఖం అర్థమయ్యే వయసుకు చేరుకున్నారు'' అంటూ ఆగింది.

''ఆ తర్వాత ... ఆ తర్వాతేం జరిగిందే?'' ఆదుర్దాగా అడిగింది హేమ.

''చెప్తానుండు-''

''అబ్బ చెప్పవేం ... చెప్పు ... ఆపవద్దు. ప్లీజ్'' అంది.

మేరీ చిన్నగా నవ్వింది. హేమ బుగ్గమీద చిన్నగా చరిచింది.

''అంటే ఈ అలవాటు ఇంకా నీకు పోలేదా?'' అంది తనూ నవ్వుతూ హేమ.

''పోదు. పుట్టుకతో వచ్చింది కదా, మధ్యలో ఎలా పోతుంది'' అంటూ నవ్వి ''రంగీ రెండు టీలు పట్రా...'' అంటూ రెండు టీలకు ఆర్డరేసింది.

''నీకు బాగా ఈ టీలు తాగే అలవాటుకూడా పోలేదేం'' అంది హేమ గిల్లుతూ.

టీలు వచ్చాయి. ఇద్దరూ తీసుకుని తాగటం పూర్తిచేశారు.

''ఆ ఇప్పుడు చెప్తావా తల్లీ ... యాంగ్జైటీతో చంపక ...'' అంది హేమ.

''చెప్తాను. కోప్పడకు ఇంక. తర్వాత డేవిడ్ రోజా వలలో పడ్డాడు'' అంటూండగా

''రోజానా! ఎవరామె?''

''అతని సైనో ప్లస్ పర్సనల్ అసిస్టెంట్ ఆల్సో. ఇద్దరిమధ్యా స్నేహం-సంబంధంముడిపడ్డాయి. అది ఆఫీసువరకే పరిమితం కాకుండా ఇంటివరకూ కూడా వెళ్ళాయి. మోనిక తిరగబడేది. రోజా పర్మనెంట్‌గా ఇంట్లో సెటిలై పోయింది డేవిడ్ అండ, ఆధారం, ఆదరణ చూసి. దాంతో డేవిడ్-మోనికలమధ్య ఘర్షణలు ప్రారంభమయ్యాయి. దీనిముందే వాళ్ళు తిరగటం, తినటం, కులకటం చేస్తోంటే నోరెత్తకుండా వుండలేక పోయింది. నోరెత్తితే డేవిడ్ కొట్టేవాడు, తిట్టేవాడు. 'నా ఇష్టం. పది మందితో కులుకుతా ... మగాడిని' అంటూ కొడుతుంటే రోజాకి మరింత లోకువై వెకిలిగా హేళనగా నవ్వేది. సరిగ్గా ఇలాంటి సమయంలోనే నేనొకరోజు వెళ్ళాను. అదీ ఆరోజే మేము ఢిల్లీ వెళ్తున్నామని చెప్పి, అడ్రస్ ఇవ్వడానికి. నేను వెళ్ళే సమయానికి అది అరుస్తోంది. 'మోనికా ఐ లవ్ యూ, మోనికా ఐ లవ్ యూ అంటూ నా వెంటపడి, నన్ను రెచ్చగొట్టి, ప్రేమ నటించి, కన్నవాళ్ళను దూరంచేసిందేకాక, ఇద్దరాడపిల్లలకు తల్లినిచేసి, మోజు తీరిందేతడవుగా మరొకత్తెను తెచ్చుకుని కులుకుతున్నారా, పైగా తిట్టి, కొట్టి నన్ను దాసీదానిగా చూస్తూ ఈరోజు ఇంట్లోంచికూడా పొమ్మంటున్నావా రాస్కెల్' అంటూ అతన్ని - 'ఏమే ఐలవ్ యూ అంటూ ఇంతకంటే అధికంగా నన్ను ప్రేమించేస్తూ, ఆఖరికి నా జీవితం పాడయ్యేదాకా ఆగి, ఈనాడు మోజుతీరి నీ వలలో పడి నన్ను ఎలాకాలదన్నుతున్నాడో, ఈ మగాడు అదేపని, అదే శాస్తి నీకూ చేస్తాడు. వీడు డేవిడ్ కాదు డెవిల్ లాంటివాడని నేనేకాదు నువ్వూ తెలుసుకో. నీమీద మోజుతీరంగానే మరో ఆడదానిని తెచ్చుకుని నీకూ ఇదేగతి పట్టించకముందే వెళ్ళిపో' అంటూ ఆవేశంగా అరుస్తోంది.

నేను వెళ్ళి కూల్ చేశాను. విషయం చెప్పాను, అడ్రస్ ఇచ్చాను. సర్దుకుపోఅన్నాను. మోజుతీరగానే ఆమెని అతడే గెంటేస్తాడనికూడా నచ్చచెప్పాను. అలా జరిగిందా రోజా. అయినా అతను 'ఇంట్లోంచి వెళ్ళిపో. వెళ్ళిపోతావా లేదా. దిక్కుమాలిన ఇద్దరాడపిల్లల్ని కని నా మొఖానపడేశావు. ఒక మగపిల్లాడినైనా నాకు వారసుడిగా కనివ్వలేక పోయావు. మగపిల్లాడికోసమే నేను రోజాని తెచ్చుకున్నాను. నీకు విడాకులిచ్చి ఆమెని చేసుకుని ఆమెద్వారా పిల్లాడ్ని కని నా కోరిక తీర్చుకుంటాను' అంటూ రెచ్చి పోయాడు. సరేలే ... మొగుడూ పెళ్ళాంగొడవ తర్వాత దానంతటదే సర్దుకుంటుంది. ఇద్దరూ ఆవేశంలో వున్నారు. పిల్లలు బిక్కుబిక్కుమంటూ చూస్తున్నారు. రోజాకి నవ్వులాటగా వుంది. నేనేం చెప్పినా ఎవరూ వినే పరిస్థితిలోలేరు ఆ సమయంలో అని నేను వెనక్కి వచ్చేశాను.

ఆ తర్వాత ఏంజరిగిందీ, అది ఎక్కడికెళ్ళిందీ ఏఉత్తరాలద్వారాను రాబట్టలేకపోయాను. ఢిల్లీ వెళ్ళిన మేము మళ్ళీ వచ్చేసరికి ఎవరి అడ్రసులు, జాడలూలేవు. అదీ సంగతి'' అంటూ ముగించింది మేరీ.

ఇంతలో రెండు, మూడు

సంతానం వచ్చారు. హేమని పరిచయం చేసింది వాళ్ళకి.

పిల్లల్నిచూసి ముచ్చటపడింది హేమ.

వాళ్ళు వెళ్ళేసి లోపలికెళ్ళారు.

''అంతా నీ పోలికే వాళ్ళకి'' అంది హేమ.

''పోలిక నాదేకానీ నెమ్మదితనం తండ్రిది వచ్చింది. నాఅంత ఫాస్ట్‌నెస్ పిల్లలకురాకున్నా నా పెద్దకొడుకు మదన్‌కి వచ్చింది'' అంది సంబరపడిపోతూ.

''నీనుంచి కొంతవరకు సమాచారం అందినట్లే. పో వాళ్ళిద్దరికీ పడటంలేదన్నది తేలింది? తర్వాత అక్కడే వుందా, బయటపడిందా, అతని బాధలకు తట్టుకోలేక అన్నది తెలియాలి'' అంది హేమ.

''ఏమో నాకు తెలీదు'' అంది మేరీ.

''సరే, నే తెలుసుకుంటాలే. ఎనీహౌ థాంక్స్ ఫర్‌యువర్ ఇన్ఫర్మేషన్. అండ్ కైండ్‌నెస్'' అంటుంటే

''నీవేకాదే, నేనూ మానికకు ఫ్రెండ్‌నే. ఇందులో థాంక్స్ చెప్పాల్సిందేముంది?'' అంది.

''మరి నేవస్తా. ఫోన్‌చేస్తుంటా. నువ్వూ రా మా ఇంటికి. కాస్త నాకూ రిలీఫ్‌గా వుంటుంది. నీకూ కాస్త ఛేంజ్‌గా వుంటుంది'' అంటూ బయలుదేరింది.

అప్పటికే చీకటిపడవచ్చింది. హేమ కారెక్కిన తర్వాత మేరీ, హేమ ఇద్దరూ ఒకరికొకరు చేతులూపుకుంటూ టాటాలు చెప్పుకున్నారు. కారు స్పీడందుకుంది.

★ ★ ★

హేమ ఇంటికొచ్చింది డ్రెస్ మార్చుకుంది. ఒంటకు బాగా అమృతాంజనం పెట్టినా పెక్కి మీదకు వాలిపోయింది. ఎందుకో

## మడతపెట్టే కారు!



కార్లను నిలపడానికి తగినచోటు లభించక నేడు కార్ల యజమానులు ఎన్నో అవస్థలు పడుతున్నారు. అటువంటివారికోసం స్విట్జర్లాండ్‌లోని మాక్స్ అనే యువకుడు ఒకకారును రూపొందించాడు. 'బ్రైవ్' అనే ముద్దుపేరుగల ఆ కారును హాయిగా మడతపెట్టవచ్చును. ఇదొక ఎలక్ట్రిక్‌కారు. మామూలుకారుకన్నా ఈ కారును 1/7 సైజుకు తగ్గించి పార్కింగ్‌ప్లేస్‌లో వుంచవచ్చును. ఈ బుల్లికారులో ఇద్దరికి చోటు వుంటుంది. గంటకు 40 కిలోమీటర్ల వేగంతో పరుగులుతీస్తుంది. బరువు 180 కేజీలు..ఆ అందాల కారు మనకున్నూడా తొందర్లో వచ్చేస్తే బావుణ్ణు.

— కొడిమెల

ఆ క్షణాన ఆమెకు పిల్లలు బాగా గుర్తుకువచ్చారు. తలనెప్పి రావటం అమృతాంజనం ముట్టుకోవటం చూస్తేచాలు పిల్లలు 'అమ్మా నేను రాస్తానంటే నేను రాస్తా'నంటూ పోటీపడుతూ చెరోయింత ముద్ద తీసి తన తలనిండా పూసేస్తే తెగ మండిపోయేది తనకి. ఆ కాస్త తల నెప్పికే తనకెంతో పెద్దరోగం వచ్చి నట్టుగా ఫీలైపోతూ బాధపడిపోతూ మంచంమీదనుంచే దిగనిచ్చేవారు కాదు. ప్చ్ అలాంటి అమ్మమీద అతిప్రాణం పెట్టుకున్న తన పిల్లలు తనకికలేరు. తనుంచి తనేం తప్పు చేయకున్నా ఏ నేరం తనది లేకున్నా తండ్రిని తీసుకునిమరీ దూరంగా వెళ్ళిపోయారనుకుంటూ పిల్లల మాటలు, పిల్లల రూపాలు, భర్త ఆలోచనా రాగా వెక్కి వెక్కి ఏడ్వకుండా వుండలేకపోయింది.

పనిమనిషి వచ్చి చూసింది. పరుగున వెళ్ళి వంటమనిషి, తోటమాలిని, గేట్‌కీపర్‌నీ పిలుచుకొచ్చింది.

అందరూ చేతులుకట్టుకుని నిలబడితే అది చూసి హేమ సిగ్గుపడిపోయింది.

''ఏమిటిరా, మీరంతా చేరి వినోదం చూస్తున్నారా?''.

''లేదమ్మా!''

''అయ్యగారూ, పిల్లలూ బాగా గుర్తుకొస్తున్నారమ్మా?'' అడిగింది వంటమనిషి.

''అవును'' అంది హేమ.

''ఊరుకోండమ్మా. వాళ్ళు దేవుడు పిలిస్తే ఎల్లినారు. మంచోళ్ళను ఆ దేవుడు మరీ కన్నుకుట్టే లాక్కుపోతాడు'' అంది పనిమనిషి.

''నేను కాసేపు పడుకుంటాను. ఎవరొచ్చినా పిలవకండి, నన్ను లేపకండి. ఫోన్‌మాత్రం వస్తే లేపు రత్తమ్మా'' అంది హేమ.

''అమ్మగోరూ పాపం మీకోసం ఎవరెవరో క్లయింట్ వచ్చి పోతున్నారమ్మా ... కూకుని కూకుని మరీ పోతున్నారు'' అంది పనిమనిషి.

''సరేలే. అంత అవసరం వున్న వాళ్ళయితే మళ్ళీ వస్తారు. కంగారెందుకు?'' అంది హేమ.

''అమ్మగారూ మీకోసం రెండుసార్లు ఫోన్లు వచ్చాయి''

అంటుండగానే ఆదుర్దాగా ''ఎక్కడినుంచి, అవతలిగొంతు ఆడా? మగా?'' అని అడిగేస్తోంటే ముందు ఆశ్చర్యపడినా -

''ఆడమనిషేనమ్మా.. పేరడిగితే మళ్ళీ చేస్తాలే అంటూ రెండు మార్లూకూడా పెట్టేసిందేకాని ఫోను, పేరు మాత్రం చెప్పలేదు.

''బహుశా మానికే అయివుంటుంది'' మెల్లగా గొణుక్కుంది.

''ఏంటమ్మా?''

''ఏంలేదు. ఒకవేళ నేను పడుకున్నప్పుడు కనక ఫోన్‌వస్తే నన్ను లేపు. తప్పనిసరిగా లేపు, లేస్తాను'' అంటూ ఒకటికి రెండుసార్లు హెచ్చరించింది.

వాళ్ళు బయటకు వెళ్ళిపోయారు.

తలుపు దగ్గరగా వేసి మానిక గురించే ఆలోచిస్తూ హేమ పడుకుంది.

★ ★ ★

రాంగ్‌ట్రాక్‌లో వెళ్ళటం - పైగా ఓ సైకిల్‌వాలాని గుద్దేయడం మూలంగా మదన్‌ని పోలీసులు పట్టుకుని స్టేషన్‌కి తీసుకెళ్ళారు.

తెల్లారి ఆ వార్త తెలియంగానే మేరీ ''తన కొడుకుని ఎలాగైనా విడిపించమని, తన భర్త సమయానికి ఊళ్ళో లేడని'' రాధికకు ఫోన్‌చేసింది.

రాధిక ఎస్.ఐ. శ్రీధర్‌కి ఫోన్ చేసింది ''అతను మా క్లాస్‌మెట్, నా క్లోజ్‌ఫ్రెండ్ మేరీ కొడుకే, అతన్ని వెంటనే వదిలిపెట్టండి, కేసు రాసుకోకుండా'' అంటూ.

శ్రీధర్ మదన్‌కి వార్నింగ్ ఇచ్చి మరీ పంపాడు.

మరో గంటకల్లా అతను ఇంటికొచ్చాడు.

జరిగింది తల్లిద్వారా తెలుసుకుని సిగ్గుపడ్డాడు. అతను తడబడుతూ లోపలికి గబగబా వెళ్ళబోయాడు. చేతిలోని పుస్తకం జారి కిందపడింది. ఆ పడటంలో అందులోవున్న ఫోటో జారిపడింది.

(సశేషం)

THE LARGEST CIRCULATED TELUGU WOMEN'S MONTHLY

# వనితా జ్యోతి

సచిత్ర మాస పత్రిక


నవంబరు '98

రు.7 /-

సుందరతీరం
లక్షద్వీప్

కోనకళ్ళవారి
కోడలుపిల్ల


నేను స్లిమ్‌గానే వున్నాను...
- రవళి



సీరియల్

# మోనికా ఐ లవ్ యూ

జి. రామలక్ష్మి



అవతలగావచ్చి గబ్బుక్కున దాన్నందుకుని చూసిన మేరీ ''ఎవర్రా ఈ అమ్మాయి ... ఇంత అందంగా బొమ్మలా వుంది'' అంది.

అది తల్లి మెచ్చుకోలనుకుని ''నా లవ్వరమ్మా... బావుందా'' అన్నాడు.

అంతే! అతని చెంప చెళ్ళున పేలిపోయింది.

క్షణంపాటు తల దిమ్మెక్కిపోయి, కళ్ళు బైర్లుకమ్మేసి సోషవచ్చినట్లయి ''అమ్మా!'' అన్నాడు బాధగా.

''అమ్మా... అంటూ పిలవడానికి సిగ్గులేదు. నిజంగా నీకు అమ్మమీద ఏమాత్రం అభిమానం, ప్రేమ వున్నా ఇలా ఏ ఆడపిల్లా వెంటా పడవు. నీ వయసెంత? నీవెంత ఇలా అప్పుడే ఓ లవర్‌ని సెలెక్ట్ చేసుకుందుకు? ఏంపెట్టి పోషిస్త్రా, మీకు మీరుగా మీమీ కాళ్ళమీద నిలబడలేనివాళ్ళు? మీ మగవాళ్ళు ఎందుకురా ప్రేమా ప్రేమాఅంటూ ఆడవాళ్ళ జీవితాలతో ఆడుకుంటారు. ఇది ప్రేమించే వయసురా? ఎవరా అమ్మాయి?''

''తెలీదు''

''మరి?''

''కాలేజీలో పరిచయమైంది. ఇంటర్ సెకెండియర్ చేసింది.''

''ఇల్లెక్కడా? ఎవరి పిల్ల?''

''తెలీదు. సెలవులుకదా కాలేజీకి రావడంలేదు. ఎక్కడా కనిపించడం లేదు. మళ్ళీ కాలేజీ తెరిస్తేనే ఆమె కలిసేది...

''అప్పుడైనా వివరాలు కనుక్కో ...''

''ఎందుకూ?''

''జాడించేస్తాను, ఉప్పుపాతర పెట్టేస్తాను. అందుకు!'' అంటుంటే అతను లోపలికి వెళ్ళిపోయాడు.

మేరీకి అసలే గతం - గతంలోని తన స్నేహితురాళ్ళ బాధలు బాగా వంటబట్టి బాధతో మనసు నిండిపోయి. అలాంటిది తన కొడుకు ద్వారా మరో ప్రేమకథ వినాల్సివస్తే ఒళ్ళు జలదరించి పోయింది. అలా కళ్ళుమూసుకుని మంచంమీద వాలిపోయింది.

★ ★ ★

తన క్లాస్‌మేట్స్‌తో దిగిన ఫోటో చూస్తూ, మౌనిక ఫోన్‌కోసం ఎదురుచూస్తూకూర్చుంది హేమ.

ఇంతలో ఫోన్. ఆనందంగా రిసీవరెత్తి "హలో" అంది హేమ.

"హలో హేమగారున్నారా?" అంటూ అడిగిన మగగొంతు విని నీరుకారిపోయింది.

"ఆ. నేనే ... మీరెవరు?"

"మీతో పనుంది. వచ్చి కలవచ్చా మేడమ్."

"ఇప్పుడా?"

"అవును. ప్లీజ్ మేడమ్."

"సరే రండి. ఎంతసేపటిలో రాగలరు?"

"అర్ధగంటలో అక్కడుండ గలను" అన్నాడతను.

అనడమేమిటి? మరో అర గంటకల్లా వచ్చాడా వ్యక్తి. హేమకు నమస్కరించి కూర్చున్నాడు.

"మీ పేరు? మీరెవరు? ఏంపనిమీదవచ్చారు?" అడిగింది హేమ.

"నా పేరు అజాద్. ఆస్తి వ్యవహారంలో నా తమ్ముడికీ, నాకూ ఘర్షణ వచ్చింది. నాకు చాలా అన్యాయంగా వాటావచ్చింది ఆస్తిలో. ఆ విషయంలో కోర్టుకెక్కాలను కుంటున్నాను. కిషోర్‌గారు నాకు బాగా తెలుసు. ఆయన పోయినా మీరు వారి వారసత్వంగా ఆ భర్తకి తగిన భార్యగా కేసులు టేకప్‌చేస్తూ ఎదాపెదానెగ్గించేస్తున్నారనివిన్నాను. అందుకే సరాసరి వచ్చాను. ప్లీజ్ మేడం కాదనకండి. ఎంత ఖర్చైనా పర్వాలేదుకానీ నాకు న్యాయం జరగాలి..." అన్నాడు.

ఆమె ఒళ్ళోపెట్టుకున్న ఫోటో జారి కిందపడింది.

ఆమె తీసేంతలో "నే తీస్తా లెండి" అంటూ ఫోటో తీసి ఆమెకి ఇవ్వబోతూ దానివంక చూసిన అతను ఆశ్చర్యపోతూ "ఈ ఫోటోలో మీ ప్రక్కనున్నవాళ్ళెవరు మేడమ్?" అన్నాడు ఆత్రుతగా.

"నా ఫ్రెండ్స్. ఒకామె మేరీ, మరొకామె మౌనిక" అంది.

"మౌనిక మీకు కాలేజ్‌మేటా.. మీకు బాగా తెలుసా?"

"ఏ మీకు తెలుసా?"

"అఫ్‌కోర్స్ ..."

"అంటే?"

"ఆమె నాతో కొన్నాళ్ళు గడిపి వెళ్ళిపోయింది. అంతకుముందు నాకు మ్యారేజ్‌కాలేదు. ఆమె వెళ్ళి పోయాకకూడా నేను ఎలోన్నే."

"వాట్? మౌనిక మీతో గడిపిందా? ఎలా? ఎక్కడ? ఎప్పుడు? ఎందుకు? వివరంగా గడిపింది?

"లైక్ దట్ వైఫ్!"




"వాట్? మీరు చెప్పేది నిజమేనా?"

"అవును."

"ఆగండి. నాకు మీతో పనుంది. వెదకబోయిన తీగ కాలికే వచ్చి చుట్టుకున్నట్టయింది" అంటూ ఆనందించి వంటమనిషి చేత వెరోకప్పు కాఫీ తెప్పించింది.

కాఫీ తాగడం పూర్తయ్యాక హేమ "ఈమె నా ఫ్రెండ్. అయినా ఓ లాయర్‌గా నాకు ఈమె గురించిన కొన్ని వివరాలు దొరక్క చాలా మదనపడుతున్నాను" అంటుంటే

"ఆమె వివరాలు దేనికి?" అర్థంకాక అడిగాడతను.

"మీకు తెలుసున్నంతలో తప్పక చెప్పాలి..."

"ష్యూర్ ... ష్యూర్..."

"ఆమె తన భర్త డేవిడ్‌ని హత్యచేసిందన్న నెపంతో అరెస్ట్ చేయబడి ప్రస్తుతం బెయిల్‌మీద బయటకొచ్చి ఒకచోటుంది. ఆమెపై కోర్టులో కేసు నడుస్తోంది. ఆమెకి సరైన న్యాయం జరిగేలా ఫ్రెండ్‌గా నా కర్తవ్యం నేను చేయా లనుకున్నాను. కానీ ఆమె ఏ వివరాలు చెప్పక నింద తనమీదే వేసుకుంటోంది. పూర్తి వివరాలు సేకరించేవరకు. కేసు వాయిదా పడింది. అందువల్ల ఆమె పూర్తి వివరాలు తెలిస్తే క్షమాభిక్ష దొరక డానికి వీలవుతుంది" అంది హేమ.

"నా వరకూ తెలిసిన విషయా లన్నీ చెప్తాను..." అంటూ ఓ నిమిషం ఆలోచనలోపడినా ... చెప్పడం ప్రారంభించాడు అజాద్.

ఆ రోజు నేను బెజవాడ వెళ్దా మని స్టేషన్‌కి వచ్చాను. ట్రైన్ రావడా నికి ఇంకా చాలా టైముంది. ఈలోగా క్యాంటీన్‌లో టిఫిన్‌చేసి, బాటిల్‌నిండా నీళ్ళు నింపుకుందా మని వెళ్తున్న నాకు స్తంభందగ్గర కూర్చుని ఓ స్త్రీ వెక్కివెక్కి ఏడు స్తుండటం, ఇద్దరాడపిల్లలు ఆమెని ఓదారుస్తుండటం చూశాను. చూడబోతే రిచ్ ఫ్యామిలీ లేడీలా వుంది. ఏదో బలమైన కారణం వుండబట్టే ఆమె అలా ఏడుస్తోం

## జరిగినకథ

"క్షేమం అనే నా ఊతమాటలే నా జీవితాన్ని నాశనంచేశాయి" అంటూ చెప్తున్న మౌనిక కోమాలో కన్నుమూసినదానిగా ఆస్పత్రిలో చేరుస్తారు. మౌనిక వ్యవహారంలో కిరాతకుడైన కోర్టుకు తీసుకువెళ్తారు శ్రీధర్. కోమాలో నుంచి బయటపడిన మౌనిక "నాకు శిక్ష విధించండి" అంటుండగా హేమ ప్రత్యక్షమౌతుంది. కేసు వాయిదాపడుతుంది, బెయిల్ ఇప్పిస్తున్న హేమ ఇంటికి మార్గంలో కలిసి వెళ్ళిన రాణి, వాణిలు ఆమెను కలవలేకపోతారు. హేమకు చెప్పకుండా మౌనిక వెళ్ళిపోతుంది ఓ లెటర్ వ్రాసిపెట్టి. ఆ లెటర్ చదివిన హేమ గతంలోకి వెళ్ళి కాలేజీ జీవితాన్ని, డేవిడ్, మౌనిక ప్రేమ వ్యవహారాన్ని గుర్తుచేసుకుంటుంది. డేవిడ్, మౌనికలు పెళ్ళికాకుండానే విడిపోతారు. మౌనిక తల్లిదండ్రులు ఆమె వ్యవహారం తెలుసుకుని మతాంతర వివాహానికి ఒప్పుకోకపోవడంతో వాళ్ళతో తెగతెంపులు చేసుకొని మౌనిక డేవిడ్‌తో కలిసి వెళ్ళిపోతుంది. ఈ ఆలోచనలు సాగుతుండగా హేమ మరో ఫ్రెండ్ మేరీ హేమకి ఫోన్‌చేసి వాళ్ళింటికి రమ్మంటుంది. హేమ మేరీ ఇంటికి వెళ్తుంది. మౌనిక వివరాలు ఏమైనా తెలుసాని మేరీనడుగుతుంది. మౌనికకు ఇద్దరు అమ్మాయిలు. డేవిడ్ ఆఫీసులో పనిచేసే అమ్మాయితో తిరగటం ఎక్కువయ్యింది. మౌనికను వెళ్ళిపొమ్మన్నాడు. డేవిడ్ స్టైక్ రోజాతో కలిసి మగపిల్లాడిని కంటానని తీసుకెళ్ళాడు. ఆ సమయంలో నేను వాళ్ళింటికెళ్ళాను. తర్వాత ఏం జరిగిందో నాకు తెలియదని మేరీ చెబుతుంది. మౌనిక డేవిడ్‌ని హత్యచేసిన కేసులో ఉంది. నేను బెయిల్‌మీద మౌనికను తీసుకొచ్చాను. చెప్పకుండా మౌనిక వెళ్ళిపోయిందని మేరీకి చెబుతుంది హేమ.

(ఇక చదవండి)



## 'మాధురి' దీక్షిత్ పోలికలున్న మహిమాచౌదరి

రాంగోపాల్‌వర్మ డైరెక్షన్‌లో 'సత్య'లో హీరోయిన్‌గా బుక్ అయి కొన్నికారణాల వల్ల నటించలేకపోయిన నూతన హిందీతార మహిమాచౌదరి అచ్చం మాధురీదీక్షిత్ లానే వుంటుందట. ప్రస్తుతం పలు హిందీ చిత్రాల్లో నటిస్తున్న మహిమా తన కెరీర్‌ను బాగా తీర్చిదిద్దుకుంటోంది. జర్నలిస్టులడిగే ప్రశ్నలకు చాలా సిన్సియర్‌గా, సీరియస్‌గా సమాధానాలు చెప్తుంది. అయితే ఎందుకు 'సత్య' చిత్రంలో నటించడం మానుకున్నారని అడిగితే డైరెక్ట్‌గా సమాధానం చెప్పలేకపోయిందట.

\- శిల్ప, స్వాతి

దనుకున్నాను. నాకెందుకులే అనిపించినా మానవత్వం ఊరుకోక పలకరించాను. "ఏం జరిగింది? నేనేమైనా సహాయం చేయగలనా?" అంటూ చొరవతీసుకుని అడిగాను.

ఆమె ఏం మాట్లాడలేదు.

"ఏం పాపా అమ్మ ఎందుకేడుస్తోంది" అంటూ పిల్లల్ని అడిగాను.

వాళ్ళూ చెప్పలేదు. పైగా వాళ్ళిద్దరూకూడా ఏడుపు ప్రారంభించారు.

దాంతో ఆవిడ నాకేసి కోపంగా చూసి "మేమెందుకు ఏడిస్తే మీకెందుకండీ మీదారిన మీరు పోక" అంది.

"సాటి మనిషిగా మీ బాధ తెలుసుకుని, మీకేదైనా హెల్ప్ చేద్దామని మేడమ్" అంటూ అక్కడే నిలబడ్డాను.

"చలిగా వుంది. మంచుపడుతోంది. ఏ ట్రైన్‌కి వెళ్ళాలి." అన్నాను. మళ్ళీ నేనే "చలికి పిల్లలు గజగజా వణికిపోతున్నారు. మీకు అంత పట్టుదలెందుకు? వాళ్ళకోసమైనా వచ్చి వెయిటింగ్‌రూమ్‌లో కూర్చోండి" అంటూ బలవంతం చేశాను.

ఆమె పిల్లల్ని చూసింది. వాళ్ళు వణుకుతున్నారు. ఇంకేం మాట్లాడక కదిలింది. నేను వాళ్ళ సూట్‌కేస్ పట్టుకున్నాను.

అందరం వెయిటింగ్‌రూంకి వెళ్ళి కూర్చున్నాం. "పాపా కాఫీ తాగుతారా? అలవాటుందా?" అని అడిగాను వాళ్ళని.

"ఊ" అన్నారు వాళ్ళు.

నా దగ్గరున్న ఫ్లాస్కులో కాఫీ నింపుకొచ్చి అందరికీ తలో కప్పు ఇచ్చాను.

ఆమె శాంతపడిందని తెలుసుకున్నతర్వాత అడిగాను "మేడమ్ ఎక్కడికెళ్తున్నారు? చెప్పండి మేడమ్ ప్లీజ్"

"నాకే తెలియదు ..."

"అంటే?"

"ఇంట్లోంచి మావారు పిల్లలతోసహా న్నన్ను ఈ రాత్రివేళ గెంటేశారు ..."

"ఆయనకు నచ్చచెప్పక - ఇలా ఎక్కడికని పిల్లల్తో బయల్దేరారు?"

"ఏంచెప్పినా, ఎంత బ్రతిమిలాడినా లాభంలేకపోయింది."

'ఇంతటి పుత్తడిబొమ్మను, అందాలరాశిని వదులుకున్న ఆ మూర్ఖుడెవరో' అనుకోకుండా వుండలేకపోయాను.

"పోనీ మీ పుట్టింటికో, అత్తవారింటికో వెళ్ళి జరిగింది చెప్పి, వాళ్ళచేత అతనికి బుద్ధిచెప్పించలేకపోయారా?" అన్నాను కాస్త చనువు తీసుకుని.

"మానికా ఐ లవ్‌యూ అంటూ తెగ వేధించి ఆఖరికి నన్నూ ప్రేమలోకిదించి పెళ్ళి చేసుకున్నాడు. ఇది మా పెద్దలకు ఇష్టంలేక ఆనాడే నన్ను ఇంట్లోంచి గెంటేశారు. నేను చచ్చాననుకుంటానన్నారు. అతనివైపున్న తండ్రి కాస్తా ఈమధ్యనే పోయారు. ఒకసారి బయటకొచ్చాక మళ్ళీ ప్రాణముండగా మావాళ్ళగడప తొక్కను" అన్న ఆమె మాటల్లో పట్టుదల, మొండితనం కనిపించాయి నాకు.

"వాళ్ళెక్కడుంటారు?" అని అడిగాను. విషయం రాబట్టి ఆమె పరిస్థితి వాళ్ళకి తెలియపరచాలని.

కానీ ఆమె చెప్పలేదు. చెప్పడం ఇష్టంలేనట్టు ముఖం అటు తిప్పుకుంది.

"మీకిష్టంలేకుంటే చెప్పొద్దులెండి. పోనీ ఓ పనిచేస్తారా?"

"ఏమిటది?"

"నేను ఒంటరివాడిని. బిజినెస్ చేస్తున్నాను. పెద్ద ఇల్లుంది. ఏదైనా ఓ ఉద్యోగం చూపించి ఆధారం కల్పించేవరకూ మీరు మా ఇంట్లో వుండండి. పనిమనిషి, వంటమనిషి వున్నారు. మీరేం చెయ్యక్కర్లేదు. నానుంచి కాస్త ఆసరా అంతే" అన్నాను.

ఆమె పిల్లలవంక చూస్తూ ఆలోచనలోపడింది.

"అమ్మా వెళ్దామమ్మా. ఈ అంకుల్ మంచివారులా వున్నారు" అన్నారు పిల్లలు.

ఆమె అతనికేసి సందిగ్ధంగా చూసింది.

"మీకేం పర్వాలేదు. నానుంచి ఎటువంటి హానీకలగదు" అన్నాను భరోసా ఇస్తూ.

"అయితే సరే. కానీ ఒక్క షరతు. నాకు ఉద్యోగం త్వరగా చూపించాలి. ఉద్యోగం రాగానే మేము వేరే వెళ్ళిపోతాం" అంది.

"సరే మీ ఇష్టం..." అన్నాను.

"మరి మీ ప్రయాణం?" అంది ఆమె.

"అంత అవసరమైనదేం కాదులెండి. తర్వాతెప్పుడైనా వెళ్ళొచ్చు" అంటూ ఆమె సూట్‌కేస్ అందుకున్నాను.

"అంకుల్ మీ బ్రీఫ్‌కేస్ నాకివ్వండి. నేను పట్టుకుంటా" అంది వాళ్ళ పాప.

నాకు ముచ్చటేసింది వాళ్ళ మర్యాదకి. తల్లేకాదు పిల్లలూ అందంలో అపరంజిబొమ్మలు అని మనసులో అనుకుంటూ "మీ పేర్లేంటమ్మా" అన్నాను పిల్లల్ని.

"రాణి, వాణి. మా అమ్మ పేరు..." అంటుండగా

ఠక్కున "మానిక" అన్నాను నేను.

"నా పేరెలా తెలుసు?" ఆశ్చర్యపోతూ అడిగిందామె.

"ఇందాకా మీరే చెప్పారు, మిమ్మల్ని అతనేమని పిలిచి లవ్ చేశాడో" అంటూ నవ్వాను.

ఆమె తలవంచుకుంది.

అందరం కలిసి ఆటోలో మా ఇల్లుచేరాం. తిరిగివచ్చిన నన్ను చూసి మా వంటమనిషి ఆశ్చర్యపోతూ "అదేంటిబాబూ వెనక్కి వచ్చేశారు? ఏంజరిగింది" అంది.

"ఏంలేదుకానీ, త్వరగా వంట చెయ్యి. వీళ్ళు మనకి బాగాకావల్సిన వాళ్ళు. ఇక్కడే వుంటారు. బాగా చూసుకోవాలి. ఏలోటూ రాని వ్వద్దు" అంటూ హెచ్చరించాను.

అందరం స్నానాలు, భోజనాలు ముగించాం. వాళ్ళకు కేటాయించిన గదిలో హాయిగా పడుకున్నారు వాళ్ళు.

ఆ మర్నాటినుంచి ఆమె కాస్త ఇంట్లో చొరవగా తిరగడం, పనులు

పురమాయించడం అలవాటుచేసుకుంది. పిల్లల్ని దగ్గరున్న స్కూల్లో చేర్పించాను. ఆమెకోసం ఉద్యోగ ప్రయత్నాలు ప్రారంభించాను.

ఉద్యోగం ఇప్పించాను ఆమెకి. నెలజీతం అందుకోగానే "నాకేదైనా పోర్షన్ చూపించరా, మేము వేరే వుంటాం" అంది ఆమె.

ఆమాట నాకు చాలా బాధనిపించింది. ఒంటరిగా వున్న నాకు ఆమె ఓ తోడుగా, పిల్లల సందడి అలవాటై, వాళ్ళు వెళ్ళడం ఇష్టంలేకపోయింది. ఆమాట ఆమెతో అనలేక వేరేవిధంగా అన్నాను.

"మీకొచ్చే జీతంతో ఇంటి అద్దె కట్టడం, పిల్లల్ని చదివించడం, ఇల్లు గడపడం చాలాకష్టం. పిల్లల చదువు ఖర్చు నేను భరిస్తాను. మీ ఆదాయం మీ ఖర్చులకుంటుంది లేదా దాచుకోండి" అంటూ నచ్చచెప్పాను.

ఆమె ఒప్పుకోలేదు.

నేను ఇల్లు వెతకడం ప్రారంభించాను. కానీ ఎక్కడా చవకలో ఇల్లు అద్దెకి దొరకలేదు.

ఆమె ప్రయత్నించింది. లాభం లేకపోవడంతో ఆమె దారికొచ్చింది. మా ఇంట్లోనే వుండి జాబ్ చేసుకుంటోంది. పిల్లలు చదువుకుంటున్నారు. రోజులు గడుస్తున్నాయి. మా మధ్య మంచి స్నేహం ఏర్పడింది. అది ప్రేమగా మారింది. ఒకరికొకరు ఇష్టపడే ఆనందంగా గడపడంప్రారంభించాం. మనసులు కలిసి శరీరాలు ముడిపడ్డాయి. పెద్దపిల్ల పది పాసైంది. చిన్నపిల్ల పదిలో జాయినైంది. ఒకవిధంగా హ్యాపీగా వుంది మా అందరికీ.

అలాంటిది ఒకరోజు తెల్లారేసరికి ఆమె, ఆమె పిల్లలూ కనిపించలేదు. ఆలోచిస్తే అర్థమైంది. రాత్రి ఆమె నాచేత పాలు బలవంతంగా తాగించింది. అందులో స్లీపింగ్‌పిల్స్ వేసి మరీ ఇచ్చిందని తెలిసింది.



## ఎక్స్‌పోజింగ్‌వల్ల హిందీలో నటించడంలేదు - **హీరా**

ఇదివరలో పలు హిందీ చిత్రాలు, తమిళ, తెలుగుచిత్రాలలో నటించిన హీరా మనస్తత్వశాస్త్రంలో డిగ్రీ చేసింది. ఇదివరలో హిందీ చిత్రాల్లో నటించి, ప్రస్తుతం తెలుగుచిత్రాలకే ఎందుకు పరిమితమయ్యారని ఎవరైనా అడిగితే హిందీచిత్రాల్లో ఓవర్ ఎక్స్‌పోజింగ్ చేయమంటున్నారు. అది నా మనస్సుకు సరిపడదు. అందుకే హిందీలో నటించడం మానేసా అంది హీరా.

– శిల్ప, స్వాతి

అయినా హాయిగా సాగుతున్న జీవితాన్ని వదులుకుని మళ్ళీ రోడ్డెక్కి కష్టాలెందుకు తెచ్చుకుందో ఎంత ఆలోచించినా అర్థంకాలేదు. ఆమె కోసం వెదికానుకానీ జాడ తెలియలేదు" అంటూ చెప్పాడతను.

"మీ సాంగత్యాన్నీ, పిల్లలకు లభించిన మీ అండనీ వదులుకుని వెళ్ళిపోవడమంటే ... ఏదో జరిగి వుంటుంది. లేకుంటే అలా వెళ్ళిపోదు" అంది హేమ.

"అంటే?" అన్నాడతను.

"ఏ కారణంలేనిదే కష్టాలెవరూ కొనితెచ్చుకోరుకదా ..."

"మీరు నన్నే అనుమానిస్తున్నట్టున్నారే. మీ లాయర్లింతే కేసుల్లో ఇరికించాలని చూస్తారు" అన్నాడు.

"లేదు అజార్‌గారు నేను మిమ్మల్ని అనుమానించడంలేదు. ఏ కారణంచేత అలా వెళ్ళి వుంటుందా అని ఆలోచిస్తున్నాను. చాలా థాంక్సండీ కొంతైనా ఆమె విషయాలు తెలియజేసినందుకు. టీ, కాఫీ ఏం తీసుకుంటారు" అంది నవ్వుతూ.

"నో థాంక్స్" అన్నాడతను లేస్తూ.

"మరి మీరొచ్చిన కేసు విషయం ..." అడిగింది హేమ.

"మరొకసారివస్తాను. ప్రస్తుతం మూడ్‌పాడైంది. మరో నాలుగు రోజులాగి వస్తాను. ఈలోగా మీరు ఆమె సంగతి చూడండి" అని ఒకక్షణం ఆగి "హేమగారూ మీరేం అనుకోనంటే నాకోసారి మౌనికను చూసే అవకాశం కలిగిస్తారా?" అన్నాడు ఆశా.

'ఆమె కనపడితే నాకీ టెన్షన్ ఎందుకు?' అని మనసులో అనుకుంటూ "సారీ... ప్రస్తుతం ఆమె ఎవరికీ కనిపించదు. ఈ కేసు విషయం తేలేదాకా" అంది.

"సరే ... నేను వస్తాను" అంటూ అతను వెళ్ళబోతుంటే

"మీ ఫోన్‌నెంబర్, మీ అడ్రస్ ఇస్తే నాకు కాంటాక్ట్ చేయడానికి వీలవుతుందికదా" అంది.

"ఓకే" అంటూ అతను విజిటింగ్‌కార్డ్ ఇచ్చాడు.

అతను వెళ్ళినవైపే చూస్తూ 'మగవాళ్ళు ఎంత తెలివైనవాళ్ళో' అనుకుంది హేమ.

★ ★ ★

మౌనిక ఫోన్‌కోసం ఎదురుచూస్తూకూర్చున్న హేమను భోజనానికి రమ్మంటుంది వంటమనిషి.

భోజనంచేస్తూకూడా ఆలోచిస్తోంది హేమ. మౌనిక ఈ ఊళ్ళోనే వుండివుంటుంది. రోజూ వెళ్ళి సంతకంచేసి వస్తుండాలి. లేకుంటే వాళ్ళు తనకి ఫోన్‌చెయ్యరూ వెంటనే. ఆరోజుకి తప్పకుండా కోర్టుకి హాజరవుతుంది. ఏదో ఆవేశంలో ఈ హత్య చేసుండాలి. దానికి ఆవేశం, కోపం, మొండితనం ఎక్కువ. ఈలోగా తనకి తప్పనిసరిగా ఫోన్ చేస్తుంది. ఒకవేళ రివర్స్ తిరిగితే కథ? ఆ ఆలోచన రాగానే మనసు పాడై ఇక ఒక్క మెతుకు ఎక్కక కంచంలో చెయ్యి కడిగేసింది.

చెయ్యి తుడుచుకుంటూ వస్తుంటే ఫోన్ మోగింది. ఫోన్ తీసింది మౌనికేమోనని ఆశా.

"హలో హేమగారున్నారా?"

"నేనే. ఎవరు మాట్లాడేది?"

"అయామ్ ఎస్.ఐ. శ్రీధర్."

"గుడీవినింగ్ సర్. చెప్పండి."

"మౌనిక ఈరోజు వచ్చి సంతకం చేయలేదు. ఇప్పటివరకూ చూసి మీకు ఫోన్ చేస్తున్నాను."

"అలాగా నేను మరో గంటలో వస్తున్నాను."

"మీరు రాకుంటే నేనే రావాల్సి వుంటుంది."

"నో ... నో నేను వస్తాను" అంటూ రిసీవర్ పెట్టిన ఆమెకి కళ్ళుతిరిగినంత పనైంది. ఎంతపని చేసింది మౌనిక. తను భయపడినంతా జరిగింది. ఇప్పుడు తనేం చెయ్యాలి. ఈ సమస్యలో ఇరుక్కున్న తనకెవరుదిక్కు? ఆ ఎస్.ఐ. అసలే పరమ కోపిష్టి. చెప్పేదేమిటోకూడా వినిపించుకోకుండా అంతెత్తున లేస్తాడు? ఎలా? కాళ్ళూచేతులూ పనిచెయ్యడం లేదామెకు.

మళ్ళీ ఫోన్ రింగైంది. కంగారుగానే రిసీవర్ తీసింది హేమ.

(సశేషం)

THE LARGEST CIRCULATED TELUGU WOMEN'S MONTHLY

# వనితా జ్యోతి

సచిత్ర మాస పత్రిక

డిసెంబరు '98

రూ. 7/-



ప్రముఖ న్యూరో సర్జన్
శ్రీమతి ప్రీతికాచారి

నెంబర్‌వన్ టెన్నిస్ క్రీడాకారిణి
లిండ్సే డావెన్


ప్రముఖ చిత్రకారుడు
కీ.శే. వడ్డాది పాపయ్య.

సీరియల్

# మోనికా ఐ లవ్ యూ

జి.రామలక్ష్మి

9



''హోయ్ హేమా! ఎలా వున్నావ్?''

''ఎవరూ?''

''నేను చెప్పను – నీవే తెలుసుకో!''

''మోనికా... అవునా?''

''...''

''ఏమీమాట్లాడవు–మోనికా..ప్లీజ్ మాట్లాడు'' అంటుండగా ఫోన్ కట్అయింది. మరోగంటలో శ్రీధర్ దగ్గరకు వెళ్ళాలి. అక్కడికెళ్ళినా శ్రీధర్‌కి ఏంసమాధానం చెప్పుకోవాలో తెలీటంలేదు. ఈ లోగా ఈ ఫోనెవరిదో తెలియని టెన్షన్.

దేవుడా నాకీ టెన్షన్ బ్రతుకు వద్దు- బ్రతికి ఎవరినో ఉద్ధరించాలని, బావుకోవాలని సంఘసేవచేయాలని ఆశించాను. దానికి ఫలితం మనోవ్యధ. అంతకన్నా నన్ను నా భర్తా, పిల్లలదగ్గరకి తీసుకెళ్ళు తండ్రీ. చావురాని, చావలేని పిరికిదాన్ని భగవాన్ అంటూ కళ్ళనీళ్ళు పెట్టుకుంది హేమ.

అంతలో. మళ్ళీ ఫోన్ రింగయింది. హేమ చాలా ఆశగా; ఆనందంగా రిసీవర్ అందుకుని ''హలో...'' అంది.

''హలో... నేనెవరో గుర్తుపట్టారా?''

''లేదు చెప్పు - ప్లీజ్ - మోనికవేనా?''

''...''

''నేను కంగారుతో, టెన్షన్‌తో చస్తున్నానే, దయతలచి నీ ఆచూకీ చెప్పు ప్లీజ్. మోనికా మోనికా...'' అంటూ అరుస్తున్నట్లే మాట్లాడింది హేమ.

''ఏయ్ మొద్దు...ఎందుకే దానిగురించి అంతగా కలవరిస్తున్నావ్? అంటే నీకు అదీ, మేరీ తప్ప వేరే ఫ్రెండ్స్ లేరా? ఒకసారి కాలేజీ

జీవితాన్ని గుర్తుచేసుకో...''

''నువ్వు... నువ్వు... నువ్వు రాధికవా?''

''ఆ... ఇప్పటికి గుర్తు పట్టావా?''

''నా టెన్షన్ - నేనున్న పొజిషన్ అటువంటిదే!''

''ఏమయింది?''

''ఫోన్‌లో మాట్లాడలేను కదా? నువ్వు వీలుంటే ఒకసారి రాకూడదూ?''

''ఇప్పుడా?''

''అవునే ప్లీజ్ నా కోసం... ఇప్పుడు ఫోన్‌చేసింది ఎక్కడి నుంచి ఇంటి దగ్గరముంచా?''

''అవును. నీ నెంబరు, అడ్రస్సు మేరీ ఇచ్చింది. అందుకే వెంటనే చేస్తున్నా. బై లక్ ఫోన్‌లో దొరికావు. లేదంటే ఎప్పుడు బిజీగా వుంటావటకదా?''

''ఈమధ్యకాదులే అదంతా ఓ పెద్ద కథ! తీరిగ్గా చెప్తానుకాని, ముందు నువ్వు వచ్చి తగలడు'' అంది. రాధికకోసం ఆదుర్దాగా ఎదురుచూస్తోంది వాకిట్లో నుంచుని.

మరి కాసేపట్లో కారు వచ్చి ఆగింది. రాధిక లోపలికొచ్చింది. వస్తూనే ఆమె జబ్బ గట్టిగా ఒక్కసారి చరుస్తూ ''ఎలా వున్నావ్? ఏంటే బాగా వళ్ళు చేసావు?'' అంది తనే మాట్లాడేస్తూ.

హేమ నవ్వి ఆమెని లోపలికి తీసుకెళ్ళింది. కాఫీలు తెప్పించింది. ఇద్దరూ తాగారు. పరిస్థితి చాలా టూకీగా చెప్పింది.

రాధిక ఆశ్చర్యపోయింది. ''ఇప్పుడెక్కడికీ మరి ప్రయాణం?'' అంది

హేమ చెప్పింది.

రాధిక మళ్ళీ ఆమెనో దెబ్బ జబ్బమీద గట్టిగా చరుస్తూ నవ్వింది గట్టిగా.

హేమకి ఆమె ఎందుకు నవ్వుతుందో అర్థంకాక ''అబ్బా ఈ కొట్టేజబ్బు ఇంకా వదల్లేదా నీకు? అందుకే పోలీస్ ఆఫీసర్‌వి అయ్యావు. అంత మొరటు తనంకాబట్టి'' అంది జబ్బరాసుకుంటూ.

''అదికాదే పిచ్చిమొద్దు... ఇప్పుడు నువ్వు కలవాలని కంగారుపడుతూ వెళ్ళేది ఎవరి దగ్గరకోకాదు... మా ఆయనే ఆ ఎస్.ఐ. శ్రీధర్'' అంది మళ్ళీ నవ్వుతూ.

హేమ ఆశ్చర్యపోయింది. అమితమైన ఆనందం, ధైర్యం ఆమెలో ఆక్షణాన చోటుచేసుకున్నాయి. ''అలాగా? మరి నువ్వూ వస్తావా నాతో, నన్ను చెప్పటానికి అతనికి?''

''ఇద్దరం వెళ్ళొద్దు.. ఫోన్‌లో మాట్లాడతాను. ఇంటికివచ్చాక తీరుబడిగా అన్ని విషయాలు చెప్తాను. సరేనా?''

''అలాగే! థాంక్స్... నీ మేలు ఎన్నటికీ మరువను'' అంది.

ఇదివరలో తెలుగు, తమిళ చిత్రాల్లో నటించి దక్షిణాది చిత్రాలను పొగిడిన నగ్మా మాటమార్చి ''హిందీ చిత్రాల్లో పనిచేయడం పిక్‌నిక్‌కు వెళ్ళినంత ఆనందంగా వుంటుంది. దక్షిణాదిన పనిచేయాలంటే మానసికవత్తిడిని ఎదుర్కోవాలి'' అంటోంది. ''ఆంధ్రాలో పని ఎక్కువ. ఫలితంగా అలసిపోయి ఎప్పుడు నిద్రపోదామా అనిపిస్తుండేది. బొంబేలో పని వాతావరణం ఆహ్లాదకరంగా, రిలాక్స్‌డ్‌గా వుంటుంది. దక్షిణాదిన 9 సంవత్సరాలు పనిచేసి బోర్‌కొట్టింది. మార్పుకోసం బొంబాయి వచ్చాను'' అంది నగ్మా.



– యస్. శిల్ప, స్వాతి

రాధిక ఫోన్‌చేసి శ్రీధర్‌తో మాట్లాడింది. ''అది నా బెస్ట్ ఫ్రెండే... ఇప్పుడు వస్తానందిట మీ స్టేషన్‌కి. కానీ నేను వచ్చి వున్నాను దానింట్లో - అందుకని రేపు వచ్చి కలుస్తుంది. ఈలోగా మీరు ఇంటికివచ్చాక అన్ని విషయాలు వివరపరుస్తాను. ఓ.కె. వుంటాను'' అంటూ రిసీవర్ పెట్టేసింది.

''ఏమన్నారే?'' ఆదుర్దాగా అడిగింది హేమ.

''ఏమంటారు? ఒక ప్రక్క అర్థాంగిని. ఒకపక్క పైఆఫీసర్‌ని సరే అన్నారు. డోంట్ వర్రీ.. అన్నీ అవే సర్దుకుంటాయి. లేదంటే నేనున్నానుకదా నీకు, కేసు నుంచి తప్పించటానికి. మానిక వస్తుంది. అది ధోకా చెయ్యదు, చెయ్యి ఇవ్వదు. మన స్నేహంఅలాంటిది. నలుగురిలో ముగ్గురం కలిసాం. అదీ వస్తుంది కేసు గెలిచి. మన నాలుగుస్తంబాలాట ఎప్పటికీ మూడుగా మిగలదు. లేదంటే ఇంతకాలంతర్వాత మనం ఇలా కలుస్తామని కలలో అయినా అనుకున్నామా? మన నలుగురినీచూసికాలేజీలోఅంతా కుళ్ళిపోయేవారు గుర్తులేదా?''

''అవును. నిజమే!'' అంది హేమ రాధికా కాలేజీ విషయాలు గుర్తుచేస్తుంటే.

ఆ తర్వాత అవీ ఇవీ కాస్సేపు ముచ్చటించుకున్నారు. మేరీకి ఫోన్ చేశారు. ఫోన్‌లో ఏవేవో విషయాలు, ఎన్నో కబుర్లు చెప్పుకున్నారు. హేమ బలవంతంమీద రాధిక భోజనం చేసింది.

''టెన్షన్ పడకు. డైలీ ఫోన్‌లో కంటాక్ట్‌లో వుంటాను. అవసరమైతే వస్తాను'' అంటూ బయలుదేరింది రాధిక.

హేమ వచ్చి కారెక్కించింది. ఆమెలో ఇప్పుడు కాస్త టెన్షన్ తగ్గింది. 'అమ్మయ్య రాధికా, మేరీ సమయానికి నాకు తోడుగా

## జరిగినకథ

''కేవలం ఆ నాలుగుమాటలే నా జీవితాన్ని నాశనంచేశాయి'' అంటూ చెప్తున్న మానిక రోదనలో కన్నీటిగిరిపడిపోయింది. తిరిగి మానిక వ్యూహాలో కిరాగానే ''నాకు శిక్ష విధించండి'' అంటుంది. కేసు వాయిదాపడుతుంది. బెయిల్ ఇప్పిస్తున్న హేమ ఇంటికి మాస్టారితో కలిసి వెళ్ళిన రాణి, నాగేలు ఆమెను కలవలేకపోతారు. హేమకు చెప్పకుండా మానిక వెళ్ళిపోతుంది- ఓ లెటర్ వ్రాసిపెట్టి. ఆ లెటర్ చదివిన హేమ గతంలోకి వెళ్ళి కాలేజీ జీవితాన్ని, డేవిడ్, మానిక ప్రేమ వ్యవహారాన్ని గుర్తుచేసుకుంటుంది. డేవిడ్, మానికను పెళ్ళిచేసుకుందామని నిర్ణయించుకుంటారు. మానిక తల్లిదండ్రులు మతాంతర వివాహానికి ఒప్పుకోకపోవడంతో వాళ్ళతో తెగతెంపులు చేసుకొని మానిక డేవిడ్‌తో కలిసి వెళ్ళిపోతుంది. ఈ ఆలోచనలు సాగుతుండగా హేమ మరో ఫ్రెండ్ మేరీ హేమకి ఫోన్‌చేసి వాళ్ళింటికి రమ్మంటుంది. హేమ మేరి ఇంటికి వెళ్తుంది. మానికకు ఇద్దరు అమ్మాయిలు. డేవిడ్ ఆఫీసులో పనిచేసే అమ్మాయితో తిరగటం ఎక్కువయ్యింది. మానికను వెళ్ళిపొమ్మన్నాడు. ఆ సమయంలో మేము వాళ్ళింటికెళ్ళాము. తర్వాత ఏంజరిగిందో నాకు తెలియదని మేరీ చెబుతుంది. మానిక డేవిడ్‌ని హత్యచేశానని కోర్టులో చెప్పింది. మేము బెయిల్‌మీద మానికను తీసుకొచ్చాము. మానిక చెప్పకుండా వెళ్ళిపోయిందని చెబుతుంది హేమ మేరీకి. లాయర్ హేమ ఇంటికి వచ్చిన ఆజాద్ అనే వ్యక్తి మానిక గురించి ఇలా చెప్తాడు. భర్త డేవిడ్- ఇంటి నుంచి వెళ్ళగొట్టగా - రైల్వే స్టేషన్లో ఉన్న ఇద్దరు పిల్లలతో ఆజాద్‌ని ఆకర్షించిన మానిక - అతని ఆహ్వానంపై అతనితో అతనింటికి వెళ్తుంది. పిల్లలు స్కూల్లో చేర్తారు. కొంత కాలానికి ఆమె ఉద్యోగంలో చేరి, ఆ తర్వాత ఆజాద్‌కి చెప్పకుండా ఇల్లువిడిచి వెళ్ళిపోతుంది. (ఇక చదవండి)



''నేను ఎవరికోసమో మడిగట్టుకొని కూర్చోను. నా పార్టీల గురించి, దుస్తుల గురించి ఎవరో ఎందుకు బాధపడాలి? సినిమా షూటింగ్ తర్వాత నా అలవాట్లు నావి'' అంది నటి హీరా. ''నేను చెప్పింది మీకు పూర్తిగా అర్థమైందని నేననుకోను. మనం కొద్దిగా దిగజారామా మన నెత్తిన ఎక్కి కూర్చుంటారు. అందుకే ఎవర్ని ఎక్కడ వుంచాలో అక్కడ వుంచుతాను'' అంటోంది హీరా.

**– యస్.శిల్ప, స్వాతి**

దొరికారు. థాంక్‌గాడ్' అనుకుంది మనసులో. అయినా మౌనిక ఏమైంది, ఏమైనట్లు, కనీసం వాళ్ళ పిల్లలెక్కడున్నట్లు? అది వస్తే ఎంత బావుంటుంది. పూర్తి సాక్ష్యధారాలు, జరిగినకథ రాబట్టేదాన్నికదా... ఆలోచింప సాగింది కుదుటపడనిమనసులో గుబులు చెలరేగగా.

★★★

మర్నాడు స్టేషన్ నుంచి ఫోన్ వచ్చింది. గంటలో అక్కడుంటా అంటూ రిసీవర్‌ని పెట్టేసింది హేమ. కొద్దిగా కంగారనిపించినా- రాత్రి రాధిక అన్నీ చెప్పి పరిస్థితిని అదుపుచేసి వుంటుందిలే అని మనసులో అనుకుంది. స్నానం ముగించి టిఫిన్ అయిందని పించుకుని మెల్లగా మెట్లు దిగి ఆలోచిస్తూ కార్లో కూర్చుంది. మరికాస్సేపట్లో పోలీస్‌స్టేషన్ ముందు ఆగింది కారు.

ఎస్.ఐ. శ్రీధర్ ఆమెని చూసి ''రండి కూర్చోండి...'' అన్నాడు.

ఆమె మౌనంగా కూర్చుంది.

మళ్ళీ అతనే-''రాధిక అంతా చెప్పింది నాకు. పైగా ఓ గంట క్రితం మౌనిక దగ్గర్నుంచి ఫోన్ కూడావచ్చింది'' అంటుండగా-

మధ్యలో ఆనందంగా ''వాట్ మౌనిక ఫోన్ చేసిందా? ఏమని? ఎక్కడుందిట? సంతకం చెయ్యటానికి ఇక్కడికి ఇప్పుడు వస్తానందా?'' ఆదుర్దాగా అడుగుతుంటే -

శ్రీధర్ నవ్వి ''ఓ స్నేహితురాలిగా ఆమె లైఫ్ నిలబెట్టి-ఆమెనాదుకోవా లని మీ రిస్క్‌తో బెయిలిస్తే ఆమె పారిపోయి మీకు ఇంత టెన్షన్ పెట్టిందన్నమాట చివరికి. కాని ఆవిడ 'నేను దోషిని, నాకు శిక్షపడాలి - నన్ను రక్షించాలనిమీరనటం నాకిష్టం లేదు. హేమ నానుంచి అన్ని విషయాలురాబట్టి నన్ను రక్షించాలని చేసే ప్రయత్నం వృధా. అందుకే నేను వెళ్ళిపోయాను. ఆమెని మీరు బాధించకుండా వుండేందుకే ఈఫోన్‌చేస్తున్నాను. కోర్టిచ్చిన డేట్‌కి నేను తప్పక వస్తాను' అంటూ నాకు ఏం మాట్లాడే అవకాశం ఇవ్వకుండా ఫోన్ పెట్టేసింది'' అన్నాడు ఎస్.ఐ.

''ఎక్కడినుంచి చేసిందో కనుక్కున్నారా?''

''ఏదో పబ్లిక్‌బూత్ నుంచి చేసింది.. ఎక్స్‌ప్రెక్ట్‌చేయని ఫోన్ కాబట్టి ముందుజాగ్రత్త చేసుకోలేకపోయాను. ఏదేతే మీకు మరొక న్యూస్...'' అన్నాడు.

''ఏమిటది?''

''నాకు ట్రాన్స్‌ఫరైంది''

''ఎక్కడికి?'' కంగారుగా.

''విజయవాడకి''

''మరి ఈ కేసు ఎవరు చూస్తారు?''

''అక్కడి నుంచో ఒక ఎస్.ఐ. ఇక్కడికి వస్తున్నారు''

''పేరు?''

''సుధాకర్''

''అలాగా! మరి ఈ కేసు ఆయన టేకప్ చేస్తారా?''

''అవును''

''అలా అయితే మౌనిక పారిపోయిన విషయం, నేను బెయిల్ ఇచ్చి ఇరుక్కున్న విషయం తెలుస్తుంది కదా. పరిస్థితి ఎలా వుంటుందో మరి?'' కంగారుగా అడిగింది.

''డోంట్‌వర్రీ! ఇంతకు ముందు రాధిక అక్కడే పని చేసేది. అక్కడినుంచి ట్రాన్స్‌ఫరై ప్రొమోషన్‌తో ఇక్కడి కంట్రోల్ రూమ్‌కి వచ్చి జాయినైంది. వచ్చి ఏడాది అవుతోంది. వీరిద్దరికీ బాగా పరిచయంవుంది. పైగా ఆమె పెద్దాఫీసరు ఇతని మీద కాబట్టి విషయం చెప్పి కాపాడ గలదు. మీరేం బెంగపడకండి'' అన్నాడు.

ఆమె ఆలోచనలోపడింది తల రాసుకుంటోంది.

అదిచూసి అతను ''మీకూ-మాకు ఇలాంటి టెన్షన్‌లు తప్పవు. ఆమె కోర్టుకి సరాసరి వస్తానంటూ హామీ ఇస్తోందిగా. ఈలోగా విషయాలు సేకరించండి మీరు..'' అన్నాడు.

''ఓ.కె. మరి నే వెళ్ళొస్తా.''

''ఎస్...''

హేమ బయటికి నడిచింది. మెల్లగా వచ్చి కారు స్టార్టు చేసింది. సరాసరి ఇంటికి వచ్చింది. అప్పటికే బయట వరండాలో మేరీ వచ్చి కూర్చుంది. ''హాయ్'' అంది హేమ. చెయ్యి ఊపి దగ్గరకొస్తూ

''హాయ్'' అంది మేరీ.

హేమ వచ్చి ఆమెని లోపలికి తీసుకెళ్తూ ''చాలా సేపైందా వచ్చి?'' అంది.

''లేదు''

''నేనే వద్దామనుకున్నాను మీ ఇంటికి ఇప్పుడు. కానీ మనసు బాగోక ఇంక అటు రాలేక ఇటు తిప్పాను కారు. ఇంకానయం వెళ్ళానుకాదు'' అంది.

ఇద్దరూ లోపలికెళ్ళి కూర్చున్నారు. మేరీ ఇల్లంతా కలియ తిరిగింది. ఇల్లు, తోట, లాన్, ఇంటిలో ఒద్దికగా అమర్చిన బొమ్మలు, శిల్పాలు, లైట్లు, అందమైన కార్పెట్లు ఆమెకెంతో నచ్చాయి. ప్రశాంతంగా వుంది వాతావరణం. అదేమాట హేమతో అంటే -

''ఏం లాభం వాతావరణం ప్రశాంతంగావున్నా, మనసు శాంతంగాలేక, అల్లకల్లోలంగా వుంది. అనుభవించటానికి మనుషులులేరు, ఆదరించటానికి బంధువులు లేరు'' అంది కాస్త విరక్తితో, నిరుత్సాహంతో కూడిన మనసుతో.

''బాధపడకే. మేమున్నాం కదా నీకు. మా పిల్లలు నీ పిల్లలనుకో. ఆ మాటకొస్తే పాపం రాధికకు పిల్లలే పుట్టలేదుకదా, నైతే వుండీ లేకుండాపోయారు. మౌనికకున్నా తల్లి దూరమైంది

పిల్లలకి! ఏంచేస్తాం?'' అంది ఆమెని ఊరడిస్తూ.

ఇద్దరూచాలాసేపుమాట్లాడుకున్నారు. మౌనిక విషయాలు, రాధిక విషయం అలా వారి మాటలమధ్యలో ఎన్నో దొర్లిపోయాయి. చిన్ననాటి విషయాలు నెమరువేసుకున్నారు. కాలేజీ విషయాలు వర్ణించుకున్నారు.

మేరీ భోజనంచేసి బయలుదేరింది.ఆమె వెళ్ళంగానే హేమ వెనక్కి వచ్చింది.

ఇంతలో ఫోన్ రింగయింది. ఆమె వెళ్ళేసరికి అది ఆగిపోయింది. ఆమె అక్కడే వెయిట్ చేయసాగింది.

మరి కాస్సేపటికి మళ్ళీ ఫోన్ రింగయింది. ఆదుర్దాగా హేమ ''హలో...'' అంది.

''హలో మేడమ్, మిమ్మల్ని కలవాలనుకుంటున్నాను ఇప్పుడు రావచ్చా...''

''ఇప్పుడా?''

''ప్లీజ్ మేడమ్...''

''సరే, రండి...'' అంటూ పెట్టేసిన తర్వాత అనుకుంది మీరెవరు, మీ పేరేమిటి అని అడగలేదే, మళ్ళీ తనలో తానే అనుకుంది వస్తుందిగా ఆదుర్దా ఎందుకు. అయినా ఈ మధ్యన తనకి కంగారు, ప్రతి విషయానికి టెన్షన్,ఆదుర్దాఎక్కువై ఆలోచన తగ్గింది. తనకెవరూ ఆత్మీయులు, బంధువులు నాఅనే వాళ్ళు లేరనే దిగులు ఈమధ్య బాగా కనిపిస్తోంది. జీతానికి పనిచేస్తున్నవాళ్ళు తనకెలా సొంత మనుష్యులవుతారు?

అన్ని రాజభోగాలున్నాయి కానీ ఏంలాభం? అనుభవించే వాళ్ళు, 'అమ్మా' అని పిలిచే పిల్లలు, 'హేమూ-హేమూ'

## తెలివిగల దొంగ




న్యూజిలాండ్‌దేశంలో సిరంజీలలో ఎయిడ్స్ క్రిములున్న రక్తం ఎక్కించుకుని ఒక ఘరానా దొంగలముఠా ఒక బ్యాంక్‌లో ప్రవేశించింది. దానిలో ఒక దుండగుడు ఎదుటి క్యాషియర్‌ను సిరంజీలోని ఎయిడ్స్‌క్రిములున్న రక్తంపైన వేస్తానని బెదిరించి 2000 న్యూజిలాండ్ డాలర్లు లాక్కుని పరారయ్యాడు. విషయం తెలిసిన పోలీసులు బ్యాంకుకు చేరుకుని బ్యాంకు సిబ్బందిపై కోప్పడ్డారు. ఇంతకూ విషయం ఏమిటంటే ఎయిడ్స్ రక్తం శరీరంమీద పడినంతమాత్రాన ఎయిడ్స్ అంటుకోదని, ఎయిడ్స్ గురించిన కొన్ని విషయాలను పోలీసులు తెలియజేశారు.

– పట్నం శేషంశెట్టి

అంటూ ఆప్యాయంగా పిలిచే భర్తా ఏరి? తన ఖర్మ కాకుంటే ఇంత చిన్నవయసులోనే తన నుంచి దూరంగా! అందనంత దూరంగా వెళ్ళిపోయారు. తనేం పాపంచేసిందని వాళ్ళలా తనని ఒంటరిగా వదిలి వెళ్ళిపోయారు. తనెందుకిలా దేవుడువంటరిగా మిగిల్చి కుమిలిపొమ్మంటూ శిక్షించాడు. అనుకుంటూ కన్నీళ్ళుపెట్టుకుంది. లోపలికెళ్ళి మంచంమీద వాలిపోయింది.

పనిమనిషి వచ్చి మెల్లగా ''అమ్మగారూ'' అని పిలిచింది.

''ఊ''

''ఎవరోక్లయింట్ వచ్చారు''

''నేనున్నానని చెప్పావా?''

''లేదు. వున్నారో లేదో లోన కెళ్ళి చూసొస్తా అన్నానమ్మా''

''అయితే లేనని చెప్పేయ్... అసలే టెన్షన్ కేసుని మెడకి తగిలించుకుని బాధపడుతున్నాను. దానికి తగ్గట్టు మరో కేసు నాకెందుకు...'' అంది కాస్త విరాగ్గా.

పనిమనిషి బయటికొచ్చి-

''అమ్మగారు లేరు. బయటికెళ్ళారు'' అంది.

''నేను ఇప్పుడే ఫోన్ చేసాను... రమ్మన్నారు''

''అయివుండచ్చు, కానీ, ఇంతకన్నా అర్జంటుపని తగలటంతో బయటికెళ్ళకతప్పలేదు''

''ఇప్పుడు మళ్ళీవస్తారుగా''

''చెప్పలేం!''

''అబ్బ-ఎన్నిసార్లు వచ్చినా ఆ దేవుడిదర్శనమైనా నాకు దొరుకుతుందేమోకాని, ఈవిడ దర్శనం దొరకదే...'' అంది కోపంగా.

''ఏమో, నాకేటి తెలుసు?''

''సరేవస్తా''అంటూ చకచకా మెట్లుదిగి వెళ్ళిపోయింది.

ఓ క్షణం ఆలోచించిన పనిమనిషి వెనకే పరుగెత్తికెళ్ళి-

''మీ పేరేంటి?''

''ఎందుకూ?''

''పాపం ఇప్పటికే చాలాసార్లు వచ్చిపోతున్నారు కదా! మీ పేరు, ఏంపనిమీదవచ్చారో చెప్తే అమ్మగారొచ్చాక చెప్తాను'' అంది. ఆమె ఇంట్లోనే వున్నా లేదని చెప్పి ఆశగావచ్చిన ఈమెను తను పంపించేస్తున్నందుకు. అందుకే వివరాలడగాలనిపించి అడిగింది.

''నా పేరు వాణి...మౌనిక మా అమ్మ. ఆమె కేసు ఈవిడ విచారిస్తోందేమోనన్న ఆశతో వచ్చిపోతున్నాం. ఈ లెక్కలో చూస్తే మా అమ్మ కేసు ఈవిడ చేతిలో లేనట్లుంది. పైగా బెయిల్ ఇచ్చి తీసుకొచ్చిందికూడా ఈ మహాతల్లి కానట్లుంది. మళ్ళీ స్టేషన్‌లోనే ఎంక్వయిరీచేస్తాను'' అంటూ వెళ్ళిపోబోతుంటే-

''మళ్ళీ ఎప్పుడొస్తారని చెప్పాలి?''

''ఇంక రాను. ఏంచెప్పక్కర్లేదు'' అంటూ కోపంగా అనేసి వెళ్ళిపోయింది.

ఆమె వెళ్ళేవైపుకి బుగ్గలు నొక్కుకుంటూ చూసి- 'ఏం విడ్డూరం...' అనుకుంటూ గబగబావచ్చి-హేమని లేపబోయింది.

అప్పటికే హేమకి నిద్రపట్టేసింది. బాధలు తట్టుకోలేని గుండెలు బరువుగా మారగా, ఏకధాటిగా కన్నీరు కార్చిన కళ్ళు అలసి సొలసిపోగాయి పక్కమీద వాలగానే నిద్రపట్టేసింది.

హేమకు మెలకువ వచ్చేసరికి రాత్రి ఏడుగంటలు కావచ్చింది. మెల్లగా కళ్ళు తెరిచింది.

హేమ కదలటం చూసిన వంటమనిషి కాఫీ పట్టుకొచ్చి ''అమ్మగారూ కాస్త వేడిగా కాఫీ తాగండి''అంటూఅందించింది.

హేమ కాఫీ తాగి, పేపర్ తిరగేయబోయింది.

అంతలో పనిమనిషి వచ్చి ఇందాక జరిగింది చెప్పింది.

అంతే అది విన్న హేమకి కోపం - ఆశ్చర్యం కలిగాయి.

(సశేషం)


THE LARGEST CIRCULATED TELUGU WOMEN'S MONTHLY

# వనితా జ్యోతి

సచిత్ర మాసపత్రిక

జనవరి '99

రూ. 7/-



కేజీతార 'కాజోల్' కబుర్లు

శాస్త్రవేత్తలకు అంతుబట్టని 'పక్షుల వలస'

స్త్రీలలో మానసిక వ్యాధులు

'ఆంధ్ర అబ్బాయే నా బోయ్ ఫ్రెండ్''
-సాక్షిశివానంద్

సీరియల్

# మౌనికా ఐ లవ్ యూ

జి. రామలక్ష్మి

10



... పనిమనిషి మౌనం.

హేమకి బాగా కోపం వచ్చింది. ''నా కేసుకు తగిన మనిషి, మంచి ఆధారం వస్తే తెలివితక్కువతనంతో జారవిడుస్తావా?''

''మీరు కోపంగా, చిరాగ్గా, ఏడుస్తూ వున్నారమ్మా ఆ సమయంలో నేనేంచెప్పినా వినే పరిస్థితిలోలేకే ఎవరో వచ్చారనగానే పొమ్మనమను అన్నారాయే''

''అంటేమాత్రం..చెప్పద్దా.కేసువిషయం నీకు తెలవకున్నా ఈ క్లైయింటెవరో చాలాసార్లు వచ్చిపోతున్నారని అన్నా, పాపం అనుకుంటూ అయినా వచ్చి కలిసేదాన్ని నా ప్రాబ్లమ్సన్నీ సాల్వయ్యేవి. ఇప్పుడామె ఎక్కడుంటోందో, వాళ్ళిల్లెక్కడో ఎలా తెలుస్తుంది.''

''ఆరోజు మనింటికొచ్చి పారిపోయిన వ్యక్తి కూతురే ఈమె. ఆమెని విషయాలడిగితే చెప్పటం ఇష్టంలేక వెళ్ళిపోయింది. కనీసం, కూతురైనా అన్నీ చెప్పి నా సమస్య తీర్చటమేకాక, నా కేసు విషయంలో ఎంతో ఉపయోగపడేది...'' అంటూ తల బాదుకుంది హేమ.

''ఇంటి అడ్రసు-ఎక్కడుంటున్నదీ చెప్పలేదమ్మా, పేరు మాత్రం చెప్పిందంతే-అదీ, నేను వెనకాలే లొత్తి అడిగేసరికి...''

''ఏడవలేకపోయావు - అయినా మిమ్మల్ని తిట్టుకుని లాభం ఏముంది? ఇదివరకు ఏ క్లైయింట్‌లు వచ్చినా ప్రతి ఒక్కరినీ రిసీవ్ చేసుకునేదాన్ని. ఇదిగో-ఈ మౌనిక కేసు వచ్చినప్పటినుంచే కేసులని, క్లయింట్లనీ నిర్లక్ష్యం చేస్తున్నాను.అందుకే అనుభవిస్తున్నాను. అయినా నా నోట్లో శని వుండబట్టే ఆమెని రమ్మని నేనే అన్నాకూడా. ఇంట్లో వుండే ఆ క్షణాన మనసు పాడయి పొమ్మన్నాను. రాకుంటే కథ వేరేలా వుండేది'' అంటూ తనని తానే తిట్టుకుంది.

కేసు నెగ్గే విషయం ఎలావున్నా ముందు తను పూచీతీసుకున్న

పూచీదారుగా, బెయిలిచ్చిన బాధ్యురాలిగా కోర్టుకేం చెప్తుంది. ఆ వచ్చే ఎస్.ఐ.కేమి సమాధానం చెప్తుంది? ఇలా ఆమె మనసు పరి పరివిధాల తపించిపోయింది. దుఃఖం ఆగటంలేదు. ఎరక్కా పోయి ఇరుక్కున్నానే అని బాధ పడింది. చేతికందిన బంగారం లాంటి ఆధారాలను, సాక్ష్యలను, వివరాలు చెప్పగల వ్యక్తిని దూరంచేసుకున్నానే అని బాధ పడింది.

అలాంటిబాధలోనూ ఆమెకి ఓ ఆలోచన వచ్చింది. ఇంటికెళ్ళి అరెస్టు చేసిన ఎస్.ఐ. శ్రీధర్‌కి ఇల్లు తెలుసుకదా! అడిగి తెలుసు కుంటేసరి. ఈ ఆలోచన బాగానే వుందనిపించింది.

వెంటనే స్టేషన్‌కి రింగ్ చేసింది. ఫోను కానిస్టేబుల్ ఎత్తాడు. "ఎస్.ఐ.గారు ఓ గంట క్రితమే రిలీవయి బెజవాడ వెళ్ళారని చెప్పాడు. ట్రాన్స్‌ఫరై టైము ముందొచ్చినా ఇప్పుడు అర్జంటు టెలిగ్రాం రాగానే సార్ రిలీవ్ అయి వెంటనే బయలుదేరాల్సి వచ్చింది" అని చెప్పి ఫోన్ పెట్టేసాడు అతను.

హేమకి కాళ్ళకింద భూమి కంపించినట్లయింది. కళ్ళు తిరిగాయి. కుర్చీలో డీలాపడి పోయింది - చేయాలో తోచక.

★ ★ ★

సుధాకర్ వచ్చి డ్యూటీలో జాయిన్ అయ్యాడు. ఫైళ్ళన్నీ తిరగేస్తున్నాడు.

కానిస్టేబుల్ చెప్పాడు. "సార్ ఇది చాలా ముఖ్యమైన మర్డర్ కేసు. జామీన్‌మీద హేమ అనే లాయర్ బెయిలిచ్చి తీసుకెళ్లింది. మన సార్ చూశారు ఇన్నాళ్ళు ఈ కేసుని" అంటూ ఓ ఫైల్ ముందుకు తీసి చూపించాడు.

ఎస్.ఐ. అది చదివి వెంటనే హేమకి రింగ్ చేసాడు. హేమ రిసీవర్ ఎత్తగానే వెంటనే వచ్చి కలవమని చెప్పి, ఆమె కోసం ఎదురు చూడసాగాడు.

★ ★ ★

హేమ వెంటనే రాధికకు ఫోన్ చేసింది.

రాధిక ఏదో కేసుమీద అర్జంట్‌గా వెళ్ళిందని, ఎప్పుడు వచ్చేదీ తెలియదని అక్కడివాళ్ళు చెప్పారు.

హేమకి ఏంచెయ్యాలో ఏమీ పాలుపోలేదు. రాధిక చెప్పిన మీదట తను ఆ ఎస్.ఐ.ని కల్పు కుంటే, సమస్య రెట్టింపవదు. కానీ ఆమె ఇప్పుడులేదు. ఎక్కడికెళ్ళిందో, ఎప్పుడు వస్తుందో, ఇలా ఆలోచిస్తూ కూర్చునేసరికి ఓ గంట గడిచి పోయింది.

మళ్లీ ఫోన్‌రింగైంది. హేమలో

## జంతువులు చేసే మేలు!



శాకాహారులైన అనేకమంది తాము శాకాహారాన్ని మాత్రమే భుజించడంవలన, ఏ జంతువులకూ ఎటువంటి అపకారం చెయ్యడంలేదనీ, అవిధంగా తాము జంతువులకు సేవచేస్తున్నామనీ ఆనందిస్తుంటారు. అయితే వాళ్ళు సహితం జంతుజాలానికి అపకారంచేస్తున్నారని గ్రహించాలి. శాకాహారులు కూడా జంతువులకు పరోక్షంగా హాని చేస్తున్నారంటే నమ్మగలరా? మనం ఉపయోగించే కొవ్వొత్తులు జంతువుల కొవ్వునుంచి తయారైనవే. పంచదార శుద్ధపరచాక, దానిని, జంతువుల ఎముకలతో తెల్లదనంవచ్చేలా చేస్తారు. టూత్ పేస్ట్‌లో వుండే క్యాల్షియం జంతువుల ఎముకలనుంచి రూపొందిస్తారు. కొన్ని సబ్బులు జంతువుల కొవ్వుతో నిండివుంటాయి. కొన్నిరకాల వస్త్రములు జంతువుల శరీరంలోని కొన్ని భాగాలనుంచి తయారు చేస్తారు.

– కొడిమెల శ్రీరామమూర్తి

దడ, వణుకు, మొదలయ్యాయి. అదే ఏ కేసులు వాదనలు-గెలుపు ఓటములు అయితే తనంతగా బాధపడేదికాదు. కానీ ఇది ఓ హత్య కేసులో ఇరుక్కున్న ముద్దాయి తనమంచి. పారిపోవటంతో ఓ బాధ్యురాలిగా తను ఎవరికేం సమాధానం ఎలా చెప్పుకుంటుంది. అందులో స్నేహితురాలు కావాలని తానే బెయిలిచ్చి తీసుకొచ్చి వదిలి పెట్టినట్లుగా ప్రూవవుతుంది. అనుకుంటూనే ఫోన్ తీసింది.

ఎస్.ఐ. రమ్మనమని మరో సారి పిలుపు, హెచ్చరిక చేసి రిసీవర్ పెట్టేస్తాడు. గత్యంతరం లేక హేమ బయలుదేరుతుంది.

★ ★ ★

పోలీస్‌స్టేషన్ ముందు కారాగుతుంది. హేమ మెల్లగా లోపలికి వచ్చింది. అక్కడ ఎస్.ఐ. ఆజానుభాహుడిలా, బుర్రమీసాలతో జమాజెట్టిలా కనిపించాడు. ఎర్రబడిన కళ్ళు, వల్లటిశరీరంతో కాస్త చూపరులకు దడ కలిగించేలా వున్నాడు. హేమ అతన్ని చూసి విష్ చేసింది.

అతను విష్ చేశాడు. సీటు చూపాడు. ఆమె కూర్చుంది.

"రమ్మన్నారు..." అంది.

అతను ఓ ఫైల్ ఆమె ముందుంచి "ఈ కేసు మీరే చూస్తున్నారా, బెయిల్ ఇచ్చింది మీరేనా?" అన్నాడు.

అది ఆమె అందుకుని పేపర్లు తిరగేస్తూ-టక్కున ఒక చోట

## జరిగిన కథ

మౌనికకేసు కోర్టులో నడుస్తుంది. మౌనికకు బెయిలిస్తానన్న హేమ ఇంటికి మాస్టారితో కలిసి వెళ్ళిన రాణి, వాణిలు ఆమెను కలవలేకపోతారు. హేమకు చెప్పకుండా మౌనిక ఓ లెటర్ వ్రాసిపెట్టి వెళ్ళిపోతుంది. ఆ లెటర్ చదివిన హేమ గతంలోకి వెళ్ళి కాలేజీ జీవితాన్ని, డేవిడ్, మౌనిక ప్రేమ వ్యవహారాన్ని గుర్తుచేసుకుంటుంది. తల్లిదండ్రులు మతాంతర వివాహానికి ఒప్పుకోకపోవడంతో వాళ్ళతో తెగతెంపులుచేసుకొని డేవిడ్‌తో కలిసి మౌనిక వెళ్ళిపోవడం గుర్తుకొస్తుంది. మరో ఫ్రెండైన మేరీ ఇంటికి వెళ్ళిన హేమకు 'మౌనికకు ఇద్దరు అమ్మాయిలని, డేవిడ్ ఆఫీసులో పనిచేసే అమ్మాయితో తిరుగుతూ మౌనికను వెళ్ళిపొమ్మన్నాడని, తర్వాత ఏంజరిగిందో తనకు తెలియ'దని చెబుతుంది మేరీ. హేమ 'డేవిడ్‌ని హత్యచేశానని కోర్టులో చెప్పిన మౌనికను బెయిల్‌మీద తీసుకురాగా తనకు చెప్పకుండా వెళ్ళిపోయిం'దని చెబుతుంది మేరీకి. లాయర్ హేమ ఇంటికి వచ్చిన ఆజాద్ అనే వ్యక్తి మౌనిక గురించి ఇలా చెప్తాడు. భర్త డేవిడ్ ఇంటినుంచి వెళ్ళగొట్టగా రైల్వేస్టేషన్లో తన ఇద్దరు పిల్లలతో వున్న మౌనికను నా ఇంటికి తెచ్చాను. పిల్లలు స్కూల్లో చేరారు. కొంతకాలానికి ఆమె ఉద్యోగంలో చేరి, ఆ తర్వాత నాతో చెప్పకుండా ఇల్లువిడిచి వెళ్ళిపోయింది. హేమ ఫ్రెండ్ రాధిక హేమను కలిసి తన భర్త మౌనిక కేసు చూసే ఎస్.ఐ. అని తాను మాట్లాడతానని, భయపడవద్దని చెబుతుంది. హేమను కలిసేందుకు మరోమారు వచ్చిన మౌనిక కూతురు ఆమెను కలవకుండానే తిరిగి వెళ్ళిపోతుంది.

(ఇక చదవండి)



## ప్రాజెక్టులు!

వేలాది మధ్యరకవు, చిన్న తరహా ప్రాజెక్టులు వ్యవసాయం అభివృద్ధికొరకు ఏర్పాటుచెయ్యబడ్డాయి. ఈ ప్రాజెక్టులవలన 20 మిలియన్ల ప్రజలు ప్రత్యక్షంగానూ,పరోక్షంగానూ నష్టపోయారు. 1750 ప్రాజెక్టులు నిర్మించినా, తగిన విద్యుచ్ఛక్తిగానీ, అవసరాలకు తోడ్పడే తగినంత నీరుగానీ లభించడం లేదు. ఈ కార్యక్రమంవలన మనం అతివిలువైన అడవులను కోల్పోయాం. అంతేకాక సారవంతమైన భూములను హెచ్చుగా పోగొట్టుకున్నాం. మనదేశంలోని 1 లక్ష 13 వేల గ్రామాల్లోని ప్రజలు 1.6 కి.మీ.ల దూరం నడిచివెళ్లవలసివస్తోంది - త్రాగే నీటికొరకు.

**- కొడిమెల**

కళ్ళను ఆపి-అక్కడ రాసిన అడ్రసును మనసులోనే చదివేసి-తన కంప్యూటర్ మైండ్‌లో స్టోరేజ్ చేసుకుని మనసులో అడ్రసు ఆచూకీ దొరికిందన్న ఆనందం కలిగినా పైకి మాత్రం ''ఎస్ సర్...'' అంది.

''ఈమె మీకు బాగా తెలుసా?'' అడిగాడు ఎస్.ఐ.

''నా స్నేహితురాలు...'' అందామె.

''అంటే, ఈమె విషయాలు పూర్తిగా మీకుతెలుసన్నమాట''

''తెలియకే.వేటలో వున్నాను తెలుసుకోవాలనే తపన పడుతున్నాను కానీ...''

''కానీ,ఆమె మీకే ఆధారాలు దొరకనివ్వకుండా చెక్కేసింది. యామ్ ఐ కరెక్ట్?''

''సర్!''

''ఎస్...నాకన్నీ విషయాలు తెలుసు. రాధిక మేడం నేను నిన్న ఇక్కడికిరాగానే, ఆమె భర్త శ్రీధర్ అటు వెళ్తున్న సమయంలో నన్ను మీటయి అంతా చెప్పారు. శ్రీధర్ కూడా ఈ కేసు గురించి చెప్పాడు...''

''అయితే!''

''నాకన్నీతెలుసు.అంతేకాదు నేను నాకు తెలుసున్న మరికొన్ని విషయాలను మీకు చెప్తాను. ఆ ఆధారంతో మీరు కేసుని డీల్ చెయ్యమ్స''

''థాంక్ యూ సర్. థాంక్ యూ... కొత్త ఎస్.ఐ. వచ్చి ఈ కేసుని టేకప్ చేస్తారంటే నాకు చాలా భయంవేసింది'' అంది.

''నాకు రాధిక మేడం అంటే చాలా అభిమానం. నిన్న నేను రావటంతో మొదటగా మాట్లాడుకుంది ఈ కేసు విషయం గురించే. నిన్న అతను రిలీవ్ అయ్యాడు. నేను ఈరోజు జాయినయ్యాను'' అన్నాడు.

''సర్ మీరెప్పుడు చెప్తారు ఆ విషయాలు?...''

''డ్యూటీదిగంగానే మీ ఇంటికివస్తాను.అక్కడ చెప్తాను''

''సరే సార్. మరి నే వస్తాను'' అంటూ లేచింది.

''ఓ.కె.'' అన్నాడు అతను.

బయటకువచ్చి కారెక్కి హేమ బయలుదేరింది. సరాసరి తను చూసిన అడ్రసు దగ్గరకు వచ్చింది. అక్కడ కనిపించిన తాళంచూడగానే ఖంగుతింది. పక్కవాళ్ళనడిగింది ''వీళ్ళెక్కడికెళ్ళారని''

''తెలీదు. పోలీసులు ఆమెని పట్టుకుపోగానే, ఇంటికి తాళం తగిల్చి ఆ మిగిలిన ముగ్గురు ఎక్కడికో వెళ్ళిపోయారు. సామాన్లు లోపలేవున్నాయి. ఇది మాస్టారి ఇల్లు. ఆయన ఆమె కూతుళ్ళిద్దరినీ తీసుకుని వెళ్ళాడు. ఇంతవరకూ అయిపు లేరు. ఇంతకన్నా ఆ ఇంటి విషయాలు మాకేం తెలియవు...'' అంటూ మరోమాటఅడగనీయకుండా లోపలికెళ్ళిపోయారు చుట్టుపక్కలవాళ్ళు.

'జనం తీరు' అనుకుంటూ మళ్ళీ కారెక్కి తిరుగుప్రయాణం కట్టింది హేమ.

★ ★ ★

సుధాకర్ హేమ ఇంటికి వచ్చాడు.

ఆమె సాదరంగా అతన్ని ఆహ్వానించింది ''రండి రండి'' అంటూ.

సరాసరి ఆఫీసురూములోకి వెళ్ళి కూర్చున్నాడు.

హేమ వంటమనిషిని పిలిచి ''వేడిగా రెండు టీలు, ఒక ప్లేటులో బిస్కెట్లు పెట్టుకొచ్చి ఇచ్చి- మళ్ళీ నేను పిలిచేదాకా ఎవరూ ఈ గదిలోకి రాకండి. ఆ ఫోనువచ్చినా పేరడిగి తెలుసుకో. అలాగే మొన్నవచ్చిన అమ్మాయి తాలూకా ఎవరొచ్చినా నన్ను పిలు'' అంది.

''అలాగేనమ్మా'' అంటూ వెళ్ళి, మరో పది నిమిషాల్లో టీ, బిస్కెట్లతో వచ్చిందామె. అవి వాళ్ళ ముందు టీపాయిమీద వుంచి వెళ్ళిపోయింది.

ఆమె వెళ్ళాక బిస్కెట్స్‌తో టీ కలిపి తాగారు ఇద్దరు.

హేమ పర్మిషన్‌తో సుధాకర్ సిగరెట్ వెలిగించాడు.

అతను అడిగాడు ''మౌనిక మీకు బెస్ట్‌ఫ్రెండనీ, రాధికగారు కూడా మీకు క్లోజనీ నాకు తెలుసు. అయినా అడుగుతున్నాను. మౌనిక నిజంగా హత్య చేసి వుంటుందా?''

''ఆమె మీకూ పరిచయమే కదా?''

''ఆఫ్ కోర్స్... కానీ, మీలా బెస్ట్‌ఫ్రెండ్‌కాదుకదా.. కొన్నాళ్ళు వుంది మా ఇంట్లో. ఆ తర్వాత చెప్పాపెట్టకుండా పిల్లలతోసహా వెళ్ళిపోయింది.''

''మౌనిక మీఇంట్లోవుందా? ఎలావచ్చింది? ఎందుకు వచ్చింది మీ ఇంటికి? మీకెలా తెలుసు? అయినా చెప్పకుండా ఎందుకు వెళ్ళిపోయింది మళ్ళీ? నాకు చాలా ఆత్రుతగా వుంది. ప్లీజ్, వివరించి చెప్పండి'' హేమ గుక్కతిప్పుకోకుండా ఆదుర్దాగా ప్రశ్నలవర్షం కురిపిస్తూ అడుగుతుంటే సుధాకర్‌కి నవ్వొచ్చింది.

''కేసు విషయంలో విష

యాలు దొరికించుకోవాలనే తపనో, మీ ఫ్రెండుని రక్షించుకోవాలనే ఆశా, ఆవేశమోకానీ మీ ప్రశ్నల బాణాలు మరీ స్పీడుగా వున్నాయి'' అంటూ మరోసారి నవ్వి, రిలాక్స్‌డ్‌గా కూర్చుని హేమకేసి ఒకసారి చూసి ''మీరే కాదు, నాకూ మౌనికను కాపాడాలనే వుంది. అందుకే, విశదంగా అన్నివిషయాలు చెబుదామనే మీ ఇంటికే నేనువచ్చా'' అంటూ ఓసారి ఆ ఇంటినీ, ఆ ఇంటి వాతావరణాన్నీ, కనిపిస్తున్న మేరకు పరిసరాలను క్షుణ్ణంగా చూశాడు సుధాకర్.

''ఏమిటలా చూస్తున్నారు'' అడిగింది హేమ.

''ఏంలేదు. ఇంత అందమైన ఇంటినిఎవరుమాత్రంతనివితీరా చూడకుండావుండగలరు?''

''....''

''ఏం మాట్లాడరు?'' అడిగాడు సుధాకర్ ఆమె మౌనంగా వుండడంచూసి.

ఆమె నవ్వి ''నా మనసు మౌనిక గురించి తెలుసుకోవాలని ఆరాటపడుతోంది'' అంది.

''ఓ.కే.'' అంటూ సుధాకర్ చెప్పటం మొదలుపెట్టాడు.

''ఒకరోజు రాత్రి మేము ఓ హోటల్‌లో రైడింగ్‌కి వెళ్ళాం. అందరితోపాటు ఓ రూములో మౌనికనీ పట్టుకుని అరెస్టు చేసాం. ఆమెనక్కడ చలపతితో చూసాం. చలపతి ఆ హోటల్ ప్రొప్రైటర్. అతన్నికూడా అరెస్ట్ చేయాల్సి వచ్చింది. కోర్టులో శిక్షకి బదులు ఫైన్ కట్టి అందరిలా వాళ్ళూ బయటికి వచ్చారు. ఓచెట్టుకింద కూర్చుని మోకాళ్ళ మీద తల ఆన్చి వెక్కివెక్కి ఏడుస్తూ మౌనిక కనిపించింది. నేను దగ్గరకెళ్ళి పలకరించాను.

''ఏడిస్తే ఏంలాభం? జరిగిందేదో జరిగింది. ఇకమీదట ఇలాంటిపనులు చెయ్యకుండా జాగ్రత్తపడు'' అన్నాను.

ఆమె నాకేసి కోపంగా చూసి ''చూడండి నేనేపాపం చెయ్యకున్నా నేను చెప్పున్నది వినకుండా నన్ను అనవసరంగా ఆ బ్రోతల్స్ గ్యాంగ్‌తో కలిపి జీపెక్కించి కోర్టు కీడ్చి రచ్చకీడ్చారు. నేనిప్పుడు సానిదానిలా మీవల్ల ముద్ర వేయించుకున్నాను'' అంటూ ఏడ్చింది.

నాకు ఆశ్చర్యమేసింది.''నీవు దొరికినచోటలాంటిది. చేసినా చెయ్యకున్నా అలాంటిచోట ఆ సమయంలో మరో మగాడితో దొరికావంటే దాన్ని సానితనం కాక మరేమంటారు? అయినా అందగత్తెవు, బాగా చదువుకున్న దానిలాకూడా వున్నావు. నీకు ఈ పనితప్ప సంపాదనకు మరే ఉద్యోగమైనా • దొరకలేదా? సంపాదించటానికి బోలెడన్ని మార్గాలుండగా అందంగా వున్నావనా ఆ మార్గం ఎంచుకున్నావు నీవు'' అంటుంటే

''సార్, దయవుంచి సానివి, సానిదానివంటూ మరొక్కమారనకండి. నేను ఆ హోటల్‌లో కొత్తగా రిసెప్షనిస్టుగా చేరాను. చలపతికి నా మీద కన్ను. నన్ను అనేకసార్లు అడిగాడు. 'నువ్వు నా కీప్‌లా వుంటావా?' అంటూ. ఒకసారి విసిగెత్తి అతనిమీద చెయ్యి చేసుకున్నానుకూడా. ఆ కోపం మనసులో వుంచుకుని కాబోలు అవకాశంకోసం చూసాడేకానీ ఉద్యోగం పీకేయలేదు. అయినా నాకు అనుమానం వచ్చి నా జాగ్రత్తలో నేనుంటున్నాను. ఆ రోజు సైరూమ్ ఖాళీ అయింది. అందుబాటులో బాయ్ లేడు. నన్ను వెళ్ళి గదికి తాళం బిగించిరా అన్నాడు. నేను వెళ్ళి గదంతా సోదాచేసి అన్ని వస్తువులున్నాయో లేదో చెక్‌చేసుకుని వెనక్కి తిరిగేలోపల అతను గదిలోదూరి తలుపేసి నన్ను బలవంతం చేయబోయాడు. అటువంటి సమయంలో రైడింగ్ పేర మీరొచ్చినా, బ్రతికిపోయానురా దేవా వాడి కబంధహస్తం నుంచి అని నేను మనసులో ఆనందించి మీకు జరిగింది చెప్పేలోపల జీపెక్కించేశారు నా మాటలు వినకుండా'' అంటూ మళ్ళీ వెక్కి వెక్కి ఏడ్చింది.

నాకు జాలేసింది. ఎందుకో ఆ అమ్మాయి ఉన్నతకుటుంబంలోని ఓ మంచమ్మాయిగా, నేనే పొరపాటుపడ్డానా అనే ఆలోచనా నాకు కలిగాయి. ''పద నాతో'' అన్నాను.

ఆమె ''ఎక్కడికి?'' అంది,

''మీ ఇంటికి'' అన్నాను.

దానికి ఆమె ''హు, ఈ సంగతి తెలిస్తే మా ఇంటాయన ఇల్లు ఖాళీచేయించేస్తాడు. నేనూ నా పిల్లలూ ఇంక వీధినపడాలి. పైగా ఉద్యోగంకూడాపోయింది'' అంటూ మళ్ళీ బావురుమంది.

''ఏమీ ఇంటాయన అదే నీ భర్త లేడా?'' అని అడిగాను.

''అదంతాఓపెద్దకథ''అంది.

''అయినా వింటాను. మీ ఇంటాయన ఏమంటాడో చూస్తాను. నీకేం భయంలేదు.- పద మీఇంటికెళ్దాం'' అన్నాను. నా డ్యూటీ ఎలాగో అయిపోయింది. ఇంటికి వెళ్ళే బదులు ఆమె ఇంటికెళ్ళి విషయాలు విని వీలైతే సాయంచేయాలనిపించి ఆమెతో బయలుదేరాను. తర్వాత ఆమె జరిగిందంతా చెప్పింది. నాకెవరూ తోడూనీడాలేరంటూ కన్నీరు కార్చింది.

## కాలుష్యం!



**40** సంవత్సరాలనుంచి వివిధ నగరాలకు తరలి వస్తున్న పల్లె ప్రజల వలన, పట్టణ ప్రజానీకంవలన **400** శాతం వత్తిడి నగరాలకు ఏర్పడింది. ఇందువలన పీల్చే గాలిలో విపరీతమైన కాలుష్యం అలుముకొంది! మన నగరాల్లోని **75** శాతం వాతావరణకాలుష్యం వాహనాలవల్ల వస్తున్నదే. **1951**లో **3** లక్షల **6** వేల రిజిస్టర్ వాహనాలుండగా, **1993**లో **25** మిలియన్లకు మించిన వాహనాలు రోడ్లను ముంచెత్తుతున్నాయి.

**– కొడిమెల**



సశేషం


The Largest circulated Telugu women's Monthly
వనితాజ్యోతి
సచిత్ర మాసపత్రిక
బాల్యంలో ఆటల అవసరం ఎంతో వుంది
బాంకాక్ ఏషియన్‌లో భారత మహిళల ప్రదర్శన
ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు
'ఒంటరి' (అనుబంధ నవల)

సీరియల్

# మోనికా ఐ లవ్ యూ

జి. రామలక్ష్మి




పిల్లలిద్దరూ తల్లిపక్కకు చేరి నన్నుచూసి భయపడ్తూ "మా అమ్మ మంచిది - మా అమ్మ మంచిది ఇన్‌స్పెక్టర్‌గారూ" అంటూ ఏడుస్తుంటే

ఆమె చరిత్రంతా విన్నాక నాకు జాలి కలిగి "మా ఇంటికి రండి. నాకూ నీలా ఇద్దరు కూతుళ్ళున్నారు. నీ పిల్లలు నాకు మనవరాలివంటివారు. నాకు చాలా పెద్ద ఇల్లు, కావాల్సినంత ఆస్తి వుంది. నువ్వూ నా కూతురి లాంటిదానివే, ఇంకేం ఆలోచించకు. మోనికా ఈ రోజు నుంచి నాకు ముగ్గురుకూతుళ్ళు, ఇద్దరు మనవరాళ్ళు అనుకుంటాను."

"నా భార్య వర్తనం కాస్త కరుకుదే అయినా పెద్దమ్మాయి దివ్య, చిన్నమ్మాయి చిత్ర దగ్గరదగ్గర నీ వయసువాళ్ళే కాబట్టి నీతో కలిసి పోతారు. నీవు కాస్త స్థిరపడి, వేరే ఉద్యోగం చూసుకునేదాకా నా దగ్గర వుండవచ్చు" అని నచ్చచెప్పి మొత్తానికి ఇంటికి తీసుకువచ్చాను. ఇంటికిరాగానే నా భార్య ఎదురువచ్చింది. మోనికను చూసింది" అంటూ సుధాకర్ ఆపాడు మాటలను అదోలా ముఖం పెట్టి....

"ఏంజరిగింది సార్?" అడిగింది హేమ.

సుధాకర్ ఏంచెప్పాలో, ఎలాచెప్పాలో తెలియక మౌనంగా కూర్చున్నాడు క్షణంసేపు.

"చెప్పండి సార్... ఏంజరిగింది? మోనికను తీసుకువచ్చినందుకు కోప్పడ్డారా... తిట్టారా దాన్ని... అలిగారా మీ మీద.."

"కాదు"

"మరి?"

"ఇంతటి పొజిషన్‌లో వుండికూడా నేనూ అందరిలా భార్యా పీడితుడ్నే.. భార్య బాధితుడ్నే. నామీద అనుమానం ఎక్కువ నా

భార్యకి. దాంతో ఎప్పుడూ ఏదో విధంగా నాతో గొడవపెట్టుకుంటూనే వుంటుంది. ఆడ పోలీసులుకానీ, ఏ ఆడగొంతుక్కానీ ఫోన్‌లో విన్నా నా గురించి అడుగుతూ ఆమె వాళ్ళని దులిపేస్తుంది.''

''అయ్యోపాపం ... మరి మీరెలా ఆమెతో ఈ ప్రొఫెషన్‌లో నెగ్గుకురాగలుగుతున్నారు? ఉద్యోగం అన్నాక ఆడా, మగా అందరూ కలిసే వుంటారు, పని చేస్తారు. అది ఆవిడకి తెలీదా?''

అతను తలదించుకుని ''ఆమె చదువుకోని పల్లెటూరి మనిషి, ఆకాలంలో బావవని నాకు కట్టబెట్టారు.''

''అలాగా! ఇంతకీ ఆవిడ ఓ అనుమానపుమనిషని . తెలిసి కూడా మౌనికను మీ ఇంటికెందుకు తీసుకెళ్ళి రిస్కు తెచ్చుకున్నారు. మరోచోట వుంచాల్సింది లేదా ఇంటివాళ్ళకే నచ్చచెప్పి దాన్ని అక్కడే వుండనిచ్చి మీరు వెళ్ళివస్తూ సహాయ, సహకారాలు అందించాల్సింది.''

సుధాకర్ తల ఊపుతూ మరోసారి సిగరెట్ పొగని వదులుతూ చివరిముక్కని యాష్ ట్రేలో వేసాడు.

''ఇంతకీ మౌనికను చూడగానే మీ ఆవిడ మండిపడిందా? గెంటేసిందా?''

''లేదు''

''మరి?''

''నాకు సవతినీ, పిల్లలనీ, ఏకాయెకీ ఇంటికే తీసుకు వచ్చేసావా'' అంటూ గయ్యిన మీ ఇద్దరిమీదా లేచింది. మౌనిక మొదట కంగారుపడినా తర్వాత ఆశ్చర్యపోయిందిలా వుంది.

ఎందుకంటారా? ఓ పోలీసు ఉద్యోగి అయివుండికూడా భార్యకి భయపడతున్నాడా అన్న ఆలోచన ఆ అమ్మాయికి వచ్చింది కాబోలు సైలెంట్‌గా వుండిపోయి నాకేసి చూసింది. నేను 'ఏం ఫర్వాలేదులే, భయపడకు, నేను చూసుకుంటాను' అన్నట్లుగా ఆమెకి సైగచేసి నా భార్యని కోపంగా ''ఏం మాట్లాడుతున్నావు? సెన్స్ వుండే మాట్లాడుతున్నావా? నీతోనే వేగలేకుండా వుంటే ఇంకో సవతినికూడా తెస్తానా నీకు.. ఆఖరికి పనిమనిషినికూడా నీకు తోడుగా తెచ్చి వుంచను. ఈమె ఓ అనాథ. ఎవరూ లేరు. ఏదైనా మంచి ఉద్యోగం దొరికేవరకూ మనింట్లోనే వుండమని తీసుకొచ్చాను. దానికే లింకులు-రంకులు ఏంఅంటకట్టక్కర్లేదు వెళ్ళవతలికి'' అంటూ మౌనికతో లోపలికి నడిచాడు. మరో అరగంట యుద్ధం జరిగింది ఇంట్లో.

మౌనిక వెళ్ళిపోతానంది. నేనే నామీద ఏమాత్రం గౌరవంవున్నా




వెళ్ళొద్దు అన్నాను. దాంతో ఆమె ఊరుకుంది. వర్ధనం అలిగి లోపలికి వెళ్ళిపోయింది.

''ఏంఫర్వాలేదు. కంగారు పడకు. నీకు నేనున్నాను'' అని నచ్చచెప్పి మౌనికకు ''చిత్రా - దివ్యా'' అంటూ మా పిల్లలను కేకవేసాను. వాళ్ళు ''ఏంటిడాడీ'' అంటూ వచ్చారు. ''ఈమె మోనిక. మీకు అక్కలాంటిది. కొన్నాళ్ళపాటు ఆమెకి ఏదైనా ఉద్యోగం దొరికి ఓ ఆశ్రయం - నీడ - ఆర్థిక స్తోమత కలిగే వరకూ ఇక్కడే మీతోపాటే వుంటుంది. మీరు ఆమెకు సపోర్టు, కోపరేషన్ ఇవ్వాలి. ఆ మాటలు గౌరవిస్తారు కదూ'' అన్నాను. నా పిల్లలకి నేనంటే చాలా ఇష్టం, గౌరవం. నా మాటకి ఎదురుచెప్పరు. నేనేం చేసినా ఆలోచించే మంచే చేస్తానని వాళ్ళకు నమ్మకం. అందుకే నాతోపాటు చెయ్యి కలిపారు. ఆ నమ్మకం నాకుంది. అందుకే మౌనిక, ఆమెపిల్లల భాధ్యతలను నా పిల్లలకే అప్పగించాను.

వాళ్ళుకూడా ''డోంట్ వర్రీ డాడీ. మీమాటలు మాకెప్పుడూ ఓకేనేకదా. ఈమెను మా అక్కలా చూసుకుంటాం'' అన్నారు మోనికను దగ్గరగా తీసుకుని.

''మీరు సరే, ఈమెనీ, ఈమె పిల్లలనీ కొన్నాళ్ళపాటు ముందు మీ అమ్మనుంచి, మీ అమ్మనోటినుంచి, సతాయింపుల నుంచి కాపాడగలగాలి. నేనా ఇంట్లోవుండను. డ్యూటీలమీద పోయి ఎప్పుడు వస్తుంటానో, ఎప్పుడు వెళ్తానో నాకే తెలివదు కదా, మరి ఇంట్లో వుండేది, చూసుకోవాల్సింది, కాపాడవల్సింది, బాధ్యత వహించాల్సి వచ్చేది మీరేకదా.. చూడగలరా? లేదంటే ఈఅమ్మాయిని ఇప్పుడే తీసుకెళ్ళి తీసుకొచ్చినచోటే

**జరిగిన కథ**

మౌనికకేసు కోర్టులో నడుస్తుంది. మౌనికకు బెయిలిస్తానన్న హేమఇంటికి మాస్టారితో కలిసి వెళ్ళిన రాణి, వాణిలు ఆమెను కలవలేకపోతారు. హేమకు చెప్పకుండా మౌనిక ఓ లెటర్‌వ్రాసిపెట్టి వెళ్ళిపోతుంది. ఆ లెటర్ చదివిన హేమ గతంలో కాలేజీలో చదివేటప్పుడు డేవిడ్, మౌనిక ప్రేమ వ్యవహారాన్ని గుర్తు తెచ్చుకుంటుంది. తల్లిదండ్రులు మతాంతర వివాహానికి ఒప్పుకోకపోవడంతో వాళ్ళతో తెగతెంపులుచేసుకుని డేవిడ్‌తో కలసి మౌనిక వెళ్ళిపోవడం గుర్తుకొస్తుంది. మరో ఫ్రెండైన మేరీ ఇంటికి వెళ్ళిన హేమకు మౌనికకు ఇద్దరు అమ్మాయిలని, డేవిడ్ ఆఫీసులో పనిచేసే అమ్మాయితో తిరుగుతూ మౌనికను వెళ్ళిపొమ్మన్నాడని, తర్వాత ఏంజరిగిందో తనకు తెలియదని చెబుతుంది మేరీ. డేవిడ్ని హత్యచేశావని కోర్టులో చెప్పిన మౌనికను బెయిల్‌మీద తీసుకురాగా తనకు చెప్పకుండా వెళ్ళిపోయిందని మేరీకి చెబుతుంది హేమ. లాయర్ హేమ ఇంటికి వచ్చిన అజార్ అనే వ్యక్తి మౌనిక గురించి ఇలా చెప్తాడు. భర్త డేవిడ్ ఇంటి నుంచి వెళ్ళగొట్టగా రైల్వే స్టేషన్లో తన పిల్లలిద్దరితో వున్న మౌనికను నా ఇంటికి తెచ్చాను. పిల్లలు స్కూల్లో చేరారు. కొంతకాలానికి ఆమె ఉద్యోగంలో చేరి, తర్వాత నాతో చెప్పకుండా ఇల్లు వదిలి వెళ్ళిపోయింది. హేమ ఫ్రెండ్ రాధిక హేమను కలిసి తన భర్త మౌనిక కేసు చూసే ఎస్.ఐ. అని తాను మాట్లాడతానని, భయపడవద్దని చెబుతుంది. ఎస్.ఐ. శ్రీధర్ రెడ్డి బదిలీ వెళ్ళగా ఆ ప్లేస్‌లోకి వచ్చిన కొత్త ఎస్.ఐ. సుధాకర్ హేమ ఇంటికి వెళ్ళి మౌనిక గురించి తనకి తెలిసిన విషయాలు చెప్తాడు. ఒకరోజు రాత్రి ఓ హోటల్‌లో జరిగిన రైడింగ్‌లో ఎస్.ఐ.సుధాకర్‌కి మౌనిక పట్టుబడి, తన గతమంతా అతనికి వివరిస్తుంది. ఆమె ఉన్నత కుటుంబంలోంచి వచ్చిన గౌరవనీయుస్త్రీ అని ఎస్.ఐ.కి అవుతుంది. ఇక చదవండి)

## రచయిత్రి పరిచయం



**బా**ల్యంనుంచే రచనలు ఆరంభించి పలు రకాల వార, పక్ష, మాస, పిల్లల-పెద్దల పత్రికలు 20కి పైగా రకరకాల పత్రికలకు నాలుగు వేలకిపైగా చిన్నా పెద్దా తన రచనలు అందించడం ప్రచురణ కావడం ఎన్నో బహుమతులు అందుకోవడం జరిగిన శ్రీమతి జీ. రామలక్ష్మిగారు ఎం.ఎ. పట్టభద్రురాలు, నవలలు, సీరియల్స్ వ్రాసారు. ప్రస్తుతం పత్రికలకు రచనలు-సీరియల్స్ అందించడమేకాక టి.వి. సినిమాలకుకూడా కథ, మాటలు, పాటలు అందిస్తూ 'సాహిత్యరత్న' అవార్డునుకూడా అందుకున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రాలకు, దేవాలయాలకు డివోషనల్ పుస్తకాలు, చరిత్రలు రచించి డొనేట్ చేసి అటు భక్తిని ఇటు రక్తిని కలగలిపిన రచనలతో సేవలందిస్తున్న రచయిత్రి జీ.రామలక్ష్మిగారికి భర్త శంకర్‌గారి, కుమారులు పవన్, ప్రవీణ్‌ల ప్రోత్సాహం, చేయూతే తనవింతదాన్ని చేసిందంటున్న ఆవిడకి ఇంకా మనందరి ప్రోత్సాహం, ఆ దేవుడి ఆశీస్సులు ఇంకా ఇంకా లభించి ఆవిడ మరింత ఉన్నతిని సాధించాలని ఆశిద్దాం-కోరదాం!!

వదిలేయమంటారా'' అనడిగితే

.''పిల్లను మాకంటికిరెప్పలా చూసుకుంటాం. నీకేం భయం లేదు డాడీ'' అని హామీ ఇచ్చారు.

ఎలాఅయితేనేం రోజులు గడుస్తున్నాయి. వర్షనం సూటి పోటి మాటలు, సూలాల్లాంటి చూపులు, ఎంతచెప్పినా మా ఇద్దరినీ అనుమానించడం, ఆ పిల్లలకు తండ్రి నేనే అన్నట్లుగా మాట్లాడటం మొత్తానికి ఇంటిని నరకంగా మార్చేసింది. ఎంతగా కళ్ళలో వత్తులువేసుకుని చూసే వాళ్ళమో మౌనికనూ, పిల్లలనూ కూడా. ఎందుకంటే ఆమె చాలా అభిమానవతి అనీ నేనూ గమనించాను. పరిస్థితులు ఎదురు తిరగటంవల్ల ఆమె అలా రోడ్డున పడింది. అది నేను గమనించాను. ఎవరికీ ఏ ఆశ్రయం, సహాయం అందించటానికి నా భార్యవల్ల వెనుకాడే నేను ఎందుకో మౌనిక విషయంలో వెనుకాడక ముందు డుగు వేయాలనిపించింది. అయితే-''అంటూ ఆగుతూ సిగరెట్ మరొకటి వెలిగించి హేమకేసి చూసాడు.

హేమ చాలా ఇంట్రస్టుగా వింటోంది. అతను ఆపేసరికి ఆమె 'చెప్పండి' అన్నట్లుగా నవ్వింది అతనికి సైజ్ఞచేస్తూ.

''సహజంగా నేను వున్నా లేకున్నా నా భార్య మౌనికను సూటిపోటి మాటలతో బాధిస్తూనే వుండేది. పాపం ఆమె కూడా ఎటు పోలేక, వున్న ఇల్లు, చేస్తున్న ఉద్యోగం కూడా పోయేసరికి ఆ ఇద్దరాడపిల్లలతో ఎటూ పోలేక వర్షనం చేత అన్ని మాటలుపడడం అలవాటు చేసుకుంది. అటు ఆమెని పంపలేను, ఇటు ఈమెకి అదే నా భార్యకూ నచ్చచెప్పనూలేను. ఒకరోజు నేనే బాగా ఆలోచించి ఓ ప్లాన్‌వేసుకుని మౌనికకు కావాల్సిన ఏర్పాటు మా ఫ్రెండ్ ఇంట్లో చేసాను. నా ఫ్రెండు ఇల్లుకూడా చాలాపెద్దది. అతనికి భార్యలేదు. ఇద్దరూ మగపిల్లలే-కాలేజీ చదువులు చదువుతున్నారు. అతనికి నా సమస్య, మోనిక విషయం చెప్పి సహాయం అడిగాను. వుండటానికి అతను ఫ్రీగా తన ఇంట్లో రెండుగదులు ఇస్తానన్నాడు. ఆమె పోషణకు అందాకా ఆమెకి ఉద్యోగం వచ్చి స్థిరపడేవరకూ నేనే ఆర్థికంగా సర్దుబాటు చేస్తానని నేనూ, ఇలా ఇద్దరం ఒప్పందంచేసుకుని ఆనందంగా ఇంటికి వచ్చాను.

తీరా గుమ్మంలోకి వెళ్ళేసరికి మా పెద్దమ్మాయి దివ్య, చిన్నమ్మాయి చిత్ర ఎదురొచ్చి ''డాడీ మౌనిక పిల్లలతోసహా వెళ్ళిపోయింది ఇంట్లోంచి'' అన్నారు.

నేను షాక్ తిన్నాను. ''ఏం జరిగింది ... అమ్మ ఏమైనా అందా?'' అడిగాను.

''అవును'' చెప్పింది చిత్ర.

''అసలేం జరిగింది?'' కంగారుగా అడిగాను. ఎందుకా కంగారు మీకు? అంటారేమో, ఆమె అభిమానవతి, మావల్ల మాటలుపడి ఏ కాలవలో ఆమె, ఆమె కుతుళ్ళు పడి ఆత్మహత్య చేసుకుంటారోనన్న భయం. ప్రస్తుతం ఆమె దగ్గర డబ్బూ లేదు బ్రతకటానికి. మరి వున్నపళంగా బయటకు వెళ్ళిపోయిందంటే బ్రతకలేక ఇక అదే పని చేస్తుందేమోనని కంగారు పడ్డాను.''

''అలా ఎందుకనుకున్నారు''

''ఎందుకంటారా అనుకున్నది, అనుమానపడ్డది. ఆలా ఆమె చేస్తే నాకూ రిస్కే... పైగా ఎప్పుడూ విరక్తిగా అవే మాటలు అంటూండేది. 'నేనూ, నా కూతుళ్ళూ, ఈ భూమికే భారమైపోయాము. మా లాంటి వాళ్ళం బ్రతకకూడదు. ఏ చెరువులోనో, కాలవలోనో, ఏ రైలుకిందో తలపెట్టి ముగ్గురం ఒకేసారి చస్తే మాపేడ ఎవరికీ వుండదు. నా లాంటి దురదృష్టవంతురాలు, దరిద్రురాలు ఎవరికీకాని, అక్కర్లేనిమనిషి వున్నా ఒకటే చచ్చినా ఒకటే. చస్తే ఏడిచేవారుకానీ, బాధపడి అయ్యో అనేవారుకానీ ఎవరూ లేరు.నా కూతుళ్ళు తప్ప! అందుకనే వాళ్ళూ నాతోపాటే ఆడపుట్టుక అందులోనూ అందంగానూపుట్టి పీడిపడినందుకు బ్రతకటంకష్టంకాబట్టి చావటం, వాళ్ళూ నాతోపాటే చావటం నయం' అంటూ. అందుకనే నేను కంగారుపడింది, భయపడింది. అందుకే ''అసలేం జరిగింది''అంటూ నిలదీసాను.

నా పిల్లలకి నా దగ్గర చనువే కానీ భయంలేదు. అభిమానమే కానీ అనుమానంరాదు. ఇష్టమే కానీ అయిష్టం కలగదు. ఎందుకంటే మేము తండ్రీకూతుళ్ళలా కాకుండా ఫ్రెండ్స్‌లా ముగ్గురం ఒకటిగా, ఒకే మాటగా, ఒకే నిర్ణయంగా, ఒకే బాటలో నడుస్తాం. అసలు వాళ్ళున్నారనే, వాళ్ళ సపోర్టు, కోపరేషన్ వుంటుందనే నేను మా ఇంటికి నా గయ్యాళి భార్యకి వెరవకుండా మౌనికను బలవంతంగా తీసుకొచ్చాను.

నా కంగారు చూసి దివ్య మంచినీళ్ళు పట్టుకొచ్చి ఇచ్చి నాకందించి ''డాడీ, అమ్మ మౌనికను ముండా రండా అంటూ, నా కాపురాన్ని పాడు చేయాలని వచ్చావా నీకూ, ఆయనకూ మధ్య వున్న సంబంధం మాకు తెలవదా? ఈ పిల్లలు

ఆయనకు పుట్టిన పిల్లలేకదా, ఎన్నాళ్ళుగా సాగుతోంది మీ సంబంధం'' అంటూ నానా మాటలు అంటూ కొట్టేంత పరిస్థితికి వచ్చింది. పైగా ''సిగ్గూ ఎగ్గూ వున్నదానివైతే మీకే కనక ఎటువంటి సంబంధం లేకుంటే, నీవు చెప్పినదంతా నిజమైతే వెంటనే ఇంట్లోంచి వెళ్ళిపో. ఆయన ఇంటికి వచ్చేలోపు'' అంటూ బలవంతంగా గెంటేసింది. మేము ఎంత అడ్డుకున్నా అడ్డొచ్చినా మమ్మల్నీ చితక్కొట్టి గదిలోవేసి గొళ్ళెం పెట్టింది బయట. మౌనికబట్టలు, పెట్టె బయటకు విసిరేసి పొమ్మంది. మేము అమ్మకి చెప్తున్నా అమ్మా వినిపించుకోలేదు, మా డాడీ వచ్చేవరకైనా ఆగు అంటున్నా మోనికా ఆగలేదు. మౌనిక వెళ్ళిపోయిన రెండుగంటలకి కానీ తలుపు తియ్యలేదు, అన్నమూ పెట్టలేదు అమ్మ మాకు'' అంది.

''నాన్నా మౌనిక ఏడుస్తూ వెళ్ళిపోయింది'' అంది చిత్ర.

జరిగిందంతా వాళ్ళు చెప్పాక నాకు వర్ధనంమీద చాలాకోపం వచ్చింది. లోపలకి వెళ్ళి నాలుగు పీకి ''మీ ఆడాళ్ళలో మీ ఆడాళ్ళకు సానుభూతి, ప్రేమ, జాలి వుండవుసరికదా, పైగా అనుమానాల జబ్బు ఒకటి. ఇలాగే కుటుంబాలు, జీవితాలు పాడుచేసుకుని వీధినపడతారు. ఈరోజు మొగుడ్నికాదని వీధిన పడిన ఆడదే మౌనిక. చూస్తున్నావుగా ఆమె గతి. ఎక్కడా ఆశ్రయం, ఆదరణ, సానుభూతి ఏదీ దొరకటంలేదు. చిన్న వయసు, అందంగా వుంది. ఆమె బ్రతుకు ఆమె అందంవల్ల ఇంకా కుక్కలుచింపినవిస్తరి అవకూడదనే నా పిల్లల్లో పిల్లగా మనసుకు అనిపించి తీసుకొచ్చాను. ఈ క్షణాన నిన్నూ, నీ కూతుళ్ళని గెంటానంటే మీ గతీ అంతేకదా? అందుకే మా మగవాళ్ళుంకాదు, మీ ఆడవాళ్ళలోనే మార్పు రావాలి. ముందుగా మీ ఆడాళ్ళకి మీరే సహాయ సహకారం అదించగలగాలి'' అంటూ నాలుగూ దులిపేసి బయటపడ్డాను మౌనికను వెదకడంకోసం. కానీ మౌనిక మళ్ళీ నాకంటపడలేదు. అభిమానంగల మనిషి. ఎలా వుందో, ఎక్కడుందోనని చాలా బాధపడ్డాను. నేను జాలిగుండెగల మనిషిని. ఈఉద్యోగం, అధికారం నాకు కర్కసమనస్తత్వాన్ని అంటగట్టాయి. ట్రాన్సఫరై ఇక్కడికి రావడం, మౌనికవిషయం తెలిసి షాక్ తిన్నట్టనిపించింది'' అంటూ ఆగాడు సుధాకర్.

''షాకా? ఎందుకు?''

''మామూలుగా అమాకీ తెలిస్తే ఆనందించేవాడ్ని. కానీ ఓ హంతకురాలిగా మా స్టేషన్‌లోనే నమోదైతే షాక్‌కాదా? అసలేం జరిగిందో తెలుసుకోవాలని మీకన్నా ముందు నాకూ తొందరగానే వుంది'' అన్నాడు సుధాకర్.

''అయితే మీ దగ్గర్నుంచి సరాసరి మౌనిక ఎక్కడికి వచ్చినట్టు? ఏ పరిస్థితుల్లో ఈ హత్య చేసిందో? అసలు ఈ హత్య నిజంగా అదే చేసిందా? లేక ఎవరైనా చేస్తే తనమీదేసుకుందా?''

''లేదు. బాధలుపడలేక ఆమే ఈపని చేసుంటుంది. ఎవరో చేస్తే తనమీద ఎందుకేసుకుంటుంది. అంత అమాయకురాలేమీకాదు మౌనిక.''

''అదీ నిజమే. అమాయకురాలు కాదు, ఆవేశపరురాలు కాదు'' అంది హేమ.

''సరే నే వెళ్తొస్తా. విషయాలు సేకరించడానికి ప్రయత్నించండి. నేను మౌనిక అమాకీ తెలుసుకుని సెల్‌లో వేసి నిజం రాబట్టడానికి ప్రయత్నిస్తా'' అంటూ లేచాడు ఇన్‌స్పెక్టర్ సుధాకర్.

''సార్ ఒక చిన్న రిక్వెస్ట్. మౌనిక కనిపిస్తే సెల్‌లో వుంచక ఇక్కడికే తీసుకురండి.''

''ఎందుకూ?''

''కొన్ని విషయాలు, అదే... మిగిలినవిషయాలుకూడా అడిగి తెలుసుకుని దాన్ని సేవ్ చేయడానికి వీలుంటుంది'' అంటుంటే

సుధాకర్ కోపంగా ''ఏం సేవ్ చేస్తారండీ.. ఒకసారి బెయిల్ ఇచ్చి తీసుకొచ్చిన ఖైదీ మీ నుంచి తప్పించుకపోకదా అందరికీ ఇంత తలనొప్పిని తెచ్చింది. అదెంత నేరమో మీకు తెలుసా? ఆమె ఫోన్లో మాట్లాడి కోర్టుకి హాజరవుతానని చెప్పిందికాబట్టే వే చి చూ డా ల్సి వ చ్చిం ది. ఆమెనెలాగైనా పట్టుకుని మా కస్టడీలోనే - వుంచుతాం. ఇకపై మీకు అప్పగించం. మీ బైలు చెల్లదు. నిజానికి మీర్రూ నేరస్తులైనట్టలెక్క.''

''ఎలా?'' అంది ఆశ్చర్యంగా

''ఆమె పారిపోయేలా చేసినందుకు...'' కోపంగా చెప్పాడు.

''వివరాలుసేకరించి ఆమెను రక్షించాలని చూశాను. ఆమె మీ ఇంటినుంచెలా పారిపోయిందో మా ఇంటినుంచీ అలాగే పారిపోయింది'' అంది హేమ.

''సో, ఎలాగైనా ఆమెను పట్టుకుని కస్టడీలోవుంచుతాను. కావాలంటే కబురెడతాను. వచ్చి వివరాలు తెలుసుకోండి.''

''సరే. ఒకవేళ నాకు తెలిసినా ఇన్‌ఫాంచేస్తాను'' అంది హేమ.

''ఓకే.''

''థాంక్యూ...''

సశేషం



## శతవసంతోత్సవం జరుపుకొన్న కవలలు

న్యూయార్క్‌లో సీనియర్ సిటిజన్స్ కాంప్లెక్స్‌లో వేరో ఫ్లాట్‌లో నివసిస్తున్న రియా, రూత్ అనే కవలలు ఇటీవల శత వసంతోత్సవం జరుపుకున్నారు. వందేళ్ళు బతకడం మరీ అంత అరుదైన విషయంకాదు. కానీ కవలలుగా పుట్టిన వాళ్ళిద్దరూ వందో పుట్టినరోజు జరుపుకోవడం చాలా అరుదైన విషయం. వీరిది ఎంతటి అదృష్టమోకదా! వీరిరువురి వ్యక్తిత్వాలు భిన్నధృవాలంటారు వీరు. ఇద్దరికీ నచ్చే విషయాలు చాకలెట్ తినడం, టీవీలో ఫిగర్‌స్కేటింగ్ చూడడంమాత్రమే. వయో భారం ఏమాత్రం కన్పించకుండా ఎంతో ఆనందంగా, ఉత్సాహంగా వుంటారు వీరిద్దరూ.

**– బాపట్ల సుశీల**


THE LARGEST CIRCULATED
TELUGU WOMEN'S MONTHLY

# వనితా జ్యోతి

సచిత్ర మాస పత్రిక

మార్చి '99

రూ.7/-




(బోనస్‌బుక్‌లో)

1999-2000
శ్రీ ప్రమాదినామ
సంవత్సర - రాశి
ఫలితాలు

♦ భారత అంతర్జాతీయ
చలనచిత్రోత్సవం


♦ అందాలతార
'మనీషా'

♦ కనుమరుగైపోతున్న
కొల్లేటి అందాలు

సీరియల్

# మౌనికా ఐ లవ్ యూ

జి. రామలక్ష్మి



సుధాకర్ వెళ్ళంగానే హేమ లోపలికి వచ్చింది. తను మరో టీ తెప్పించుకుని తాగింది. బెడ్‌మీద అలా వాలి పోయింది ఇన్‌స్పెక్టర్ అన్నమాటలే పదేపదే తల్చు కుంటూ. ఆఖరికి ఇన్‌స్పెక్టర్ తిననే అనుమానిస్తు న్నాడు. తన మనసులోనిమాటలు అంతవరకూ దాచు కున్నా తన ఉద్దేశ్యాలు, ఆలోచనలు, అనవలసిన మాటలు వెళ్ళబోతూనే అనేసి మరీ వెళ్ళాడు. ఎంతైనా పోలీసు అనిపించుకున్నాడు. తన అనుమానం వ్యక్తం చేసుకుని, తనపైన నిందవేసి మరీ కదిలాడు. ఖర్మ! అంతా తన ఖర్మ!

మౌనికమీద జాలిపోయి ఆ ఇన్‌స్పెక్టర్‌కి వచ్చినట్లుగానే హేమకీ తొలిసారిగా మౌనికమీద కోపం వచ్చింది. ఏడవాలనిపించింది. తల నేలకేసి కొట్టుకోవాలని పించింది. కళ్ళలో నీళ్ళు గిర్రునతిరిగాయి, పిల్లలు, భర్త గుర్తుకువచ్చారు. కాస్సేపు హృదయభారం దిగిపోయేలా ఏడ్చింది! ఏడ్చింది, ఏడ్చింది. ఆఖరికి నిద్రోపోయింది అలసిపోయి.

★★★

ఎప్పటికోకాని హేమకి మెలకువరాలేదు. వంటమనిషి వచ్చి ''కాఫీ పట్రానా అమ్మా...'' అంటూ అడిగింది.

''ఊ...'' అంది తలఊపుతూ.

ఐదు నిమిషాల్లో వంటమనిషి కాఫీ పట్టుకొచ్చి ఇచ్చి ''అమ్మగారూ...''

''ఊ...''

''ఏమ్మా, వంట్లో బాగోలేదా... ఇంతసేపు నిద్రపోయారు''

''మనసే బాగుండడంలేదు''

''ఎందుకమ్మా... బాబుగారూ, పిల్లలూ గుర్తుకువస్తున్నారా?''

''అదీ అనుకో... ముఖ్యంగా ఈ కేసు గురించి!''

''ఏదమ్మా?''

''అదే, ఆ పారిపోయిన మౌనికలేదూ... దాని కేసు గురించే చాలా హైరానా

వదాల్సి వస్తోంది..."

"ఎలాగమ్మామరి - ఆవిడ దొరక్కుంటే..."

"అదేనే నా కంగారు..."

"అమ్మా మీకోసం పాపం ఓ ముసలాయన వచ్చిండు! చాలాసేపటి నుంచి అలాగే ఆ కుర్చీలో కూం బడిండు. అమ్మగారు పడుకున్నారు అన్నా: ఇప్పుడప్పుడే లేవరు, అలసి పోయి పాపం పడుకున్నారు. మనసు బావులేకపడుకున్నారు. పోయి రేపు రాండిఅన్నా వినకుండా ఇన్నిగంటలూ అలా కుర్చీలోనే తవరికోసం కూకునే వున్నాడమ్మా, బాగా ముసలోడు-

"ఇంకా వున్నాడా? వెళ్ళి పోయాడా?"

"ఇప్పుడే వెళ్ళిపోయాడు"

"పేరడిగావా?"

"లేదు... కానీ, నన్ను మాష్టారు అంటారు. మౌనిక కేసు విషయమై అమ్మగారిని కలిసిపోదామని వచ్చాను"

"... అరే, మాష్టారా... మౌనిక విషయం గురించి వచ్చారా? మరి నన్ను లేపలేదూవా?"

"మీరు ఆ ఆడపిల్లలు వస్తే కదమ్మా నిద్రలోనైనా చెప్పమన్నారు, వాళ్లనలాగే అట్టేపెట్టి వుంచమన్నారు"

"అవునమ్మా - ఈయనా వాళ్ళ తోనే వుండవచ్చుగా. ఎంతో అంత ఇన్ఫర్మేషన్ వచ్చేదిగా... అసలు ఆ పిల్లలజాడా తెలిసేదిగా! అయినా ఈయనతోనే మౌనికా, దాని పిల్లలూ కలిసివుంటున్నారని, మర్డర్ జరిగిన తర్వాత, మౌనికను పోలీసులు తీసు కెళ్ళగానే మాష్టారు ఆ అమ్మాయిలను తీసుకుని ఎక్కడికో వెళ్ళిపోయారని ఆ చుట్టుపక్కలవాళ్ళుచెప్పారు. అంటే ఈయన దొరికినా అన్ని విషయాలు రాబట్టవచ్చుకదా నేను. ఛీ, ఎంతపని చేసారు? నా ఖర్మకి తోడు పనివాళ్ళూ తెలివితక్కువవాళ్ళేదొరికారు. ఇప్పుడె లాగ?" అంటూ హేమ తలని చేత్తో బాదుకుంటూ వరండాలోకివచ్చింది. వంటమనిషి అతను కూర్చున్నచోటు చూపించింది.

హేమ కళ్ళకి ఓ మూలగా వారగా వుంచిన ఓ విరుగుల నల్లగొడుగు కనిపించింది. "ఇదెవరిది?"

"అరెరే-పాపం మర్చిపోయినట్టు న్నాడు ఆ ముసలాయన! ఇది ఆ ముసలాయనిదే..."

"నీకు తెలుసా, నిజంగా అది అతనిదేనని?..."

"వర్షంలో గొడుగేసుకునే వచ్చాడమ్మా..."


"వర్షం వచ్చిందా?"

"ఆ..."

"హు, నాకు ఏదీతెలీలేదు. అంత గాఢంగా నిద్రపట్టేసింది."

"అలసటలో కదమ్మా..."

"కాదు ఆవేదనతో..." అంటూ ఆగి ఓ నిముషం ఆలోచించి "ఈ గొడుగు జాగ్రత్తగా లోపల దాచు. ఆయన మళ్ళీ ఈ గొడుగుకోసమైనా వస్తాడు. ఇది బయటవుందంటే ఏ మూర్ఖులో నాకు మళ్ళీ తెలీకుండా అతనికిచ్చి పంపేస్తారు. ఆవిధంగానూ నేను ఆయన్ని మరోసారి మిస్సవు తాను. అసలే కోర్టు ఇచ్చిన డేట్ దగ్గరకొచ్చి ఆ మౌనిక జాడ తెలీక టెన్షన్‌తో చస్తున్నాను. ఆయన వస్తే నన్ను పిలు, లేపు, లేదా నేను ఇంట్లో లేకున్నా వచ్చేవరకూ అతన్ని ఆపు- తెలిసిందా? ఇదేసంగతి అందరికీ చెప్పి వుంచు... మళ్ళీ ఇలాంటి తప్పిదం జరిగిందంటే ఇంక క్షమించేదిలేదు" హేమ గట్టిగా హెచ్చరించింది.




వంటమనిషి చిన్నబుచ్చుకుంది. హేమ కోపంగాచూసి లోపలికెళ్ళి పోయింది పనివాళ్ళని తిట్టుకుంటూ. బెడ్‌రూమ్‌లో ఫోన్ రింగయింది.

"హలో..." ఆదుర్దాగా అంది.

"హలో... నేను మేరీని..."

"ఆ నువ్వా... ఎలావున్నావే... ఏంచేస్తున్నావు?"

"మనం ఖాళీనేకదా ఎప్పుడూ."

"వస్తావా?"

"ఎందుకూ?"

"కాస్త మనసుబాగోలేదు. అండ్ ఆనా, టెన్షన్‌గా వుంది... ప్లీజ్..."

"ఓకే...ఓకే. డోంట్ వర్రీ... వస్తున్నాను. ఓ పావుగంటలో నీ ముందుంటాను. ఓకే..."

"థాంక్స్ మేరీ" అంటూ ఫోన్ పెట్టేసింది హేమ.

తను కాస్త ముఖంకడుక్కుని ఫ్రెష్ అయి బట్టలు మార్చుకుని వచ్చి వరండాలో కూర్చుంది అటు ఆ మాష్టారు వస్తారా? లేదా, ఇటు ఈ మేరీ వస్తుందా అని ఎదురుచూస్తూ. అలా చాలాసేపు ఎదురుచూసింది. కానీ ఎటూ ఎవరూ రాలేదు. ఆమెకు కోపం వచ్చింది. ఓర్పు, సహనం తగ్గి టెన్షన్ రైజ్ అయింది. మళ్ళీ ఫోన్ చేసి మేరీని లెఫ్ట్ అండ్ రైట్ తిట్టాలని నిర్ణయించుకుని లోపలికి కదిలింది.

ఇంతలో ఫోన్ అదే రింగయింది. 'అమ్మగారు రావటంలేదు. రాలేను పని తగిలింది. నలతగా వుంది. సారీ, మావారు వచ్చేసారు - మరోసారి వీలు చూసుకునిమరీ ఎక్కువసేపు కూర్చు నేలా వస్తాను.' ఇదే కదా ఈవిడగారి డైలాగులు. ఇప్పటికి ఇలా ఎన్నిసార్లు చెయ్యలేదో. పెద్దబడాయి... దానికే మొగుడూ, పిల్లలూ, సంసారం, బాధ్యతలు, పనులున్నాయన్నట్టుగా మా గొప్ప... తిట్టుకుంటూ, సణుక్కుంటూ, గొణుక్కుంటూ మరీ వెళ్ళి ఫోన్ ఎత్తింది.

"హలో..." అవతలి గొంతు.

"హలో... ఎవరూ?"

"నేను మదన్‌ని..."

"ఎవరూ? మదన్ అంటే?"

"నేను అంటే మదన్‌ని. మీ ఫ్రెండు మేరీగారి పెద్దబ్బాయిని..."

"ఆ నువ్వాబాబూ! ఏమిటమ్మా ఏమైంది. మీఅమ్మ రావటంలేదని నిన్ను ఫోన్ చేయమందా?"

"కాదాంటే అమ్మ రాలేదు..."

"ఏ ఎందుకూ? ఇప్పుడే ఓ

**జరిగిన కథ**

మౌనికను కోర్టులో ఎదుర్కొంటుంది. మౌనికను బెయిలిప్పించి హేమ ఇంటికి మాష్టారితో కలిసి వెళ్ళిన రాణి, వాళ్ళయి ఆమెను కలవలేకపోతారు. హేమకు చెప్పకుండా మౌనిక వెళ్ళిపోతుంది. హేమ గతంలో కాలేజీజీవితాన్ని డేవిడ్, మౌనిక ప్రేమ వ్యవహారాన్ని, తన తల్లిదండ్రులతో తెగతెంపులు చేసుకుని డేవిడ్‌తో కలిసి మౌనిక వెళ్ళిపోవడం గుర్తుకొస్తుంది. మరో ఫ్రెండైన మేరీ ఇంటికెళ్ళిన హేమకు మౌనికకు ఇద్దరమ్మాయిలని, డేవిడ్ మరో అమ్మాయితో తిరుగుతూ మౌనికను వెళ్ళిపొమ్మన్నాడని, తర్వాత ఏంజరిగిందో తనకు తెలియదని చెబుతుంది మేరీ. డేవిడ్ని హత్యచేశానని కోర్టులో చెప్పిన మౌనికను బెయిల్‌మీద తీసుకురాగా తనకు చెప్పకుండా వెళ్ళిపోయిందని మేరీకి చెబుతుంది హేమ. హేమ ఫ్రెండ్ రాధిక హేమను కలిసి తన భర్త మౌనిక కేసు చూసే ఎస్.ఐ. అని తాను మాట్లాడతానని, మౌనిక పారిపోయినందుకు భయపడవద్దని చెబుతుంది. కొత్తగావచ్చిన ఎస్.ఐ. సుధాకర్ హేమ ఇంటికి వెళ్ళి మౌనిక గురించి తనకి తెలిసిన విషయాలు చెప్తాడు. ఒకరోజు రాత్రి టవున్‌హాల్‌లో జరిగిన రైడింగ్‌లో ఎస్.ఐ. సుధాకర్‌కి మౌనిక పట్టుబడి, తన గతమంతా అతనికి వివరిస్తుంది. ఆమె గౌరవప్రదంగా బ్రతకాలని ఒప్పించి ఎస్.ఐ. తనింటికి తీసుకెళ్ళాడు. ఎస్.ఐ. భార్య మాటలకి తట్టుకోలేక అతనికి చెప్పకుండానే పిల్లలతో కలిసి వెళ్ళిపోతుంది మౌనిక.

(ఇక చదవండి)

రెండుగంటలక్రితమేకదా నాతో ఫోన్‌లో మాట్లాడి వస్తున్నానంది. ఇంతలోనే మనసు మార్చుకుందా? రావంటోందా? ఆ మాట మీ అమ్మ చెప్పమ్మగా..."

"అరె,నామాట విన్పించుకోటం లేదాంటే మీరు... అమ్మ మీ ఇంటికనే బయలుదేరింది. దారిలో కారు యాక్సిడెంట్ జరిగి బాగా దెబ్బలు తగిలి,హాస్పిటల్లో జాయినైంది..."

"ఆ... అలాగా! ఏ హాస్పిటల్?"

"యశోదా హాస్పిటల్"

"రూమ్ నెంబర్ ఎంత?"

స్లేసు, నెంబరు, ఆ హాస్పిటల్ ఎక్కడున్నదీ చెప్పాడతను. హేమ పనివాళ్ళందరినీ పిలిచి తను ఎక్కడికి వెళ్తున్నదీ చెప్పి,ఆ ముసలాయనకానీ, ఆ పిల్లలుకానీ ఎవరొచ్చినా పోనీయకండి. ఇక్కడే కూర్చోపెట్టండి. మౌనికను చూపిస్తాను, మాట్లాడిస్తాను - నేనే ఆ కేసు చూస్తున్నాను. మౌనికను రక్షిస్తానని నేను చెప్పినట్లుగా వాళ్ళకు నచ్చచెప్పి, ఆశపెట్టి మరీ ఇక్కడ కూర్చోపెట్టండి. ఇంక మీరేం వాగకండి. వాళ్ళెవరొచ్చినా పంపకండి. తెలిసిందా? ఈసారి మీవల్ల ఏ అవక తవకలు జరిగినా ఊరుకునేదిలేదు. మిమ్మల్నేంచెయ్యను. నేనే ఉరేసుకు చస్తాను అంతే అంటూ అప్పగింతల్లా అప్పజెప్పి అన్నీ బాధ్యతలూ -

అదరాబాదరా కారెక్కి స్టార్ట్ చేసింది. కారు రోడ్డు ఎక్కడమేమిటి స్పీడు అందుకుంది. పిల్ళింతా హేమ వెడుతున్న స్పీడును చూసి వెనుక నుంచి భయపడ్డారు. ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు ఏంచేయాలో తెలియక.

★★★


హేమ కారు యశోదా హాస్పిటల్ ముందు ఆగింది. కారు ఓ పక్కగా పార్క్ చేసి అదరాబదరా హైరానా పడుతూ హాస్పిటల్ లోపలికివచ్చింది. ఎదురుగా ఓ నర్సు రావడంచూసి వివరాలు చెప్పి "ఇప్పుడావిడ ఏ రూంలో వుంది?" అంది. నర్సు చెప్పింది.

హేమ అటుగా వస్తూంటే మదన్ ఎదురొచ్చాడు. "రండి ఆంటీ" అంటూ తల్లి వున్న గదివేపు తీసుకెళ్ళాడు.

మేరీకి తలకి, చేతులకి, కాళ్ళకి గాయాలు బాగా అయినట్టుగా ఆ కట్లూ, రక్తపుమరకలే చెప్తున్నాయి. హేమ చాలా ఫీలైంది అవి చూసి. కళ్ళ నీళ్ళు గిర్రునతిరిగాయి.

గబగబా దగ్గరకొచ్చింది. వస్తూనే మేరీని చూస్తూ జాలిగా "ఇదంతా నా మూలంగానేఅయిందికదూ? సారీనే- నేను నిన్ను అనవసరంగా రమ్మని తొందరచేసి ఈ పరిస్థితిని తెచ్చానేమో కదూ? పాపిష్టిదాన్ని... అందరికీ నా వలన బాధలు - కష్టాలు" అంటూ పక్కనేకూర్చొని కళ్ళనీళ్ళు తుడుచుకుంటుంటే మేరీ భర్త జోసెఫ్ ఆశ్చర్యంగా చూస్తున్నాడు.

"డాడీ ఈవిడ హేమ అని అమ్మ బెస్ట్-స్కూల్-కాలేజ్ ఫ్రెండ్. ఈమధ్యనే కలిశారు చాలాకాలం తర్వాత. అంటే అప్పుడప్పుడూ మన ఇంటికి వస్తున్నా



## ఆయన చేసే పనే!

ప్రక్కింటినుంచి సైగచేసిన సుందరిదగ్గరకు ఆత్రంగా వెళ్ళాడు రవి.

"ఏంలేదు.మా ఆయన క్యాంప్‌కు వెళ్ళారు. ఆయన లేనిలోటు మీరు తీరుస్తారని!"

"తప్పకుండా.ఇప్పుడేంచేయాలి చెప్పండి" అడిగాడతను మరింత ఆత్రంగా.

"రోజూ ఆయన చేసేపని బట్టలుతకడమే. నడు రోజులకి చాలాబట్టలున్నాయి" చెప్పిందామె.

**- శనకాల వరలక్ష్మి**



## భలే గాడ్జిల్లా

టోకియోలోని ఒక హోటల్లో 14 వేల రొట్టెముక్కలతో తయారుచేసిన గాడ్జిల్లా విగ్రహాన్ని చూసేవారందరికీ ఆశ్చర్యంకలిగించేలా నిలబెట్టారు. ఓ చిన్నారిపాప ఆ గాడ్జిల్లాప్రక్కన ఎంత మరుగుజ్జులా వుందో చూశారా?

**- కొడిమెల**

మీరు ఏ క్యాంపుల్లోనో వుంటున్నారు. అందుకే మీకు తెలీదు" అంటుంటే

"అలాగా!" అన్నాడు జోసెఫ్.

"అంతేకాదు డాడీ ఈవిడ ఓ మంచి లాయర్ కూడా!" రెండో అతను చెప్పాడు.

జోసెఫ్ "అలాగా!" అంటూ ఈసారి షేకెండ్ ఇస్తూ విష్ చేశాడు. "కూర్చోండి" అంటూ ఒక కుర్చీ చూపించాడు. హేమ మేరీపక్కనుంచి లేచి వచ్చి ఆ కుర్చీ ఆమెకు దగ్గరగా లాక్కుని కూర్చుని ఆప్యాయంగా అంది "నెప్పులు బాగా వున్నాయా?"

"ఊఁ" అంది మేరి మెల్లగా మూల్గుతూ

"అంతా నా కంగారువల్లే కదూ" అడిగింది బాధగా-

"ఊఁ హూ..."

"అవును నాకు తెలుసు..."

"నాకు ఇలా జరిగే యోగం వుంటే దానికి నువ్వేంచేస్తావు?"

హేమ మౌనంగా, బాధగా కూర్చుంది. హేమ కాస్సేపు మదన్ తోనూ, కాస్సేపు జోసెఫ్‌తోనూ ముచ్చటించి, మేరీకి ధైర్యం చెప్పి వెళ్ళిపోయింది.

హేమ లేస్తూంటే మేరీ ఆమె చెయ్యిపట్టుకుని ఆపి "మౌనిక జాడ తెలిసిందా? అందుకే అర్జంటుగా రమ్మన్నావా? ఏమైంది? రాధిక నీకు సహాయం చేస్తోందా, మళ్ళీ ఈ మధ్య నాకు ఫోన్ చెయ్యలేదేం?" అంటూ మెల్లమెల్లగా సాగదీస్తూ, రాగంతీస్తూ, ఆయాసపడ్తూ అడుగుతూంటే -

"అవేంకాదులే... ఇంకా గాలింపు జరుగుతోంది. అది దొరకలేదు. నేనూ, సుధాకర్ ఇన్‌స్పెక్టర్‌గారూ ప్రయత్నిస్తున్నాం. మరికొన్ని విష యాలు ఇన్‌స్పెక్టర్‌గారు దాని గురించి చెప్పారు. ఇంక ఆ సమస్యే నాకు తీరిపోతుంది. అది చెప్టామనే రమ్మన్నా నిన్ను. నా గురించి, దాని గురించి ఏమీ ఆలోచించకుండా హాయిగా రెస్టు తీసుకో. త్వరగా కోలుకుని కోర్టు తీర్పు సమయానికైనా నీవు లేచి తిరుగుతూ అక్కడికి రాగలగాలి! సరేనా? ఇవన్నీ జరగాలంటే నీకు రెస్టు అవసరం. అవునా... వచ్చి వెళ్తాం టాను. డోంట్‌వర్రీ. ఓకే. వస్తాను.." అంటూ మేరీకి కొన్ని విషయాలు టూకీగా చెప్పి హేమ బయల్దేరింది.

మదన్ కారువరకూ వచ్చి ఆమెను దింపాడు. కారు కదలంగానే అతను వెనుదిరిగాడు.

★★★

మాష్టారు గేటుతీసుకుని లోపలికి వచ్చారు. ఎదురుగా వచ్చిన పనిమనిషి "రండి బాబూ ... రండి. అలా కూకోండి అమ్మగారు వచ్చేస్తారు..." అంది సగౌరవంగా ఆహ్వానిస్తూ.

మాష్టారు ఆశ్చర్యపోయారు. ఎప్పుడూ వినుక్కొని "అమ్మగారూ లేరు, రారు, ఎప్పుడొస్తారో తెలవదు - మీరు కూర్చోటమూ దండగే - మళ్ళీ రండి ఇప్పుడెళ్ళి" అంటూ కర్కశంగా మాట్లాడే ఈపనిమనిషేమిటి ఇంతగా మర్యాదచేస్తూ రండిరండి కూర్చోండి అంటోంది అనుకున్నారు మనసులో.

వంటమనిషి ఎదురొచ్చి -

"మీరా మాస్టారు... రండి రండి అలాకూచోండి, మీగొడుగుకోసమేగా వచ్చా? అది లోపల బధ్రంగా దాచాము. అమ్మగారు రాగానే ఇస్తాము" అంది.

"ఆవిడ ఎప్పటికి వస్తుందో ఏమో, మా కేసు ఎలా జరిగేదుంటే అలా జరుగుతుంది. ఇంక నేను శ్రమ పడలేను - కూర్చోలేను - పోతాను. మళ్ళీకూడా రాను. మౌనిక అదృష్టం, దాని పిల్లల అదృష్టం ఎలావుంటే అలానే జరుగుతుంది. ఇంక నేను అవస్థపడలేను. నా గొడుగు నాకు పడి య్యండి. అవతల చినుకులు వస్తు న్నాయి. అవి పెద్దవి కాకుండానే ఈ చిరుగులగొడుగే వేసుకుని వెళ్ళిపో తాను" అంటూ హడావిడిపడిపో తూంటే వాళ్ళంతా ఒకళ్ళ ముఖాలు ఒకళ్ళు చూసుకుంటూ -

'ఈ ముసలాడేంటి - మనం పొమ్మంటే వుంటానంటాడు, మనం వుండమంటే పోతానంటూ బెట్టు చేస్తున్నాడు. అమ్మగారికికనక ఈడు వచ్చి వెళ్ళిపోయాడని తెలిసిందా మన పని గోవిందా...' అనుకుంటూ మెల్లగా గుసగుసగా గొణుక్కున్నారు.

అంతలో వంటమనికి ఒక ఆలోచన వచ్చింది.

"ఉండండీ, గొడుగు వెతికి పట్టు కొచ్చిస్తాను లోపలినుంచి. అమ్మగారు యీడ దాచారో ఏమో..." అంటూ లోపలికెళ్ళి కూర్చుంది. అతను ఆశా ఆమె వచ్చేవరకూ బైటే వైట్‌చేస్తాడని.

పనిమనిషి ఈలోగా అతన్ని కబుర్లలోకి దించాలని ఆ కబురూ ఈ కబురూచెప్తూ - మౌనిక వచ్చిన విషయం, పారిపోయిన విషయం, ఎస్.ఐ. సుధాకర్, హేమలు టెన్షన్‌తో ఎలా వెతుకుతున్నదీ అంతాచెప్పేసి- "అందుకే మీరువస్తే అమ్మగారు తను వచ్చేవరకూ ఎలాగైనాఆపి కూర్చోపెట్ట మన్నారు" అంది.

"దేనికి..."

"ఏమో మరి..."

మాస్టారు మనసులో ఆలోచించు కున్నారు. 'మౌనిక పారిపోయింది పిల్లందరినీ తప్పించుకుని! అంటే,

## పర్వతాలు



ప్రపంచంలోని అతి ఎత్తైన పర్వతాలు-హిమాలయాల్లోని ఎవరెస్ట్ పర్వతం ఎత్తు 8,848 మీటర్లు. కె2 కారా కోరమ్‌లో వుంది. ఎత్తు 8,611 మీటర్లు. కాంచన్‌గంగా (హిమాలయాలు) 8,598 మీటర్లు. లోట్సె (హిమాలయాలు) 8501 మీటర్లు.

- కొడిమెల

ఈ కేసు విషయమై ఇంక నన్నూ, పిల్లలనూ వేధిస్తారావేం పిళ్ళంతాకల్పి. ఎలాగూ మౌనిక వప్పుకుంటోంది తనే ఈ హత్య చేసిందని. ఎలాగూ ఎవరూ ఇంక ఆమెని కాపాడలేరు. అలాంటప్పుడు తను పారిపోయి మా ముగ్గుర్నీ ఇరికిస్తే మేమేం చేయగలం? నేనా ముసలాడిని,వాళ్ళా వయసొచ్చిన ఆడపిల్లలు. దానికన్నా మేమూ తప్పించుకోటమే నయం. కేసుమాట ఎటుంచినా మౌనికైతే ప్రాణాలతో బ్రతికివుండే తనను తాను రక్షించు కుంది చట్టం నుంచి. ఈ సంగతి వాళ్ళకుచెప్తే ఆనందిస్తారు. ఇంక మధ్యలో మేమెందుకు ఇరుక్కోటం. పారిపోతేసరి - దాక్కుంటే సరి. ఇంత వరకూ - మాజాడ, మా యిల్లు మా నివాసం, మా ఉనికి ఎవరికీ తెలవదు. ఆమె లేకున్న రాకున్నా ఇంక కేసులు - విచారణలు - జరిగేది, జరిపేది ఎవరి మీద! మౌనిక మంచిపనే చేసింది పారిపోయి. అయితే మెల్లగా ఇక్కడ నుంచి నేనూ జారుకుంటా. ఆ తర్వాత పిల్లలతో సహా ఊరుదాటేస్తే సరి. సమస్య దానంతటదే సర్దుకుం టుంది. మౌనిక బ్రతికి బట్టకట్టి ఎక్కడో తలదాచుకుంది అంతే చాలు. ఆ హేమ రాకుండా నేను వెళ్ళిపోతే.."

ఇలా మనసులో అనేకరకాలుగా ఆలోచించుకుని, పైకి ఏమీ అనక -

"నేను ఇప్పుడే ఈ డబ్బా దుకాణంవరకూ వెళ్ళివస్తాను..." అంటూ వెళ్ళబోతూంటే-

"ఎందుకూ? టీ కోసమా? మేము పెట్టిస్తాం"

"కాదు..."

"మరి?..."


"పాన్‌కోసం, మసాలాపాన్‌కోసం బాగా కట్టించి పూర్తీగా ఘాటు పడితే కానీ నాకు మత్తు వదలదు - అంటే బుర్ర పనిచేయదు -"

"అలాగా... అయితే వెంటనే వెళ్ళి తెచ్చుకోండి - ఈలోగా అమ్మగారూ వస్తారు. మీ గొడుగూ ఇస్తారు. తర్వాత మౌనికమ్మ కేసు విషయమై మీతో చాలా విషయాలు కూడా హేమ అమ్మగారు మాట్లాడతా రట.. ఎందుకంటే ఆమె తప్పించు కుని పారిపోయిందిగా ఇక మాకు దొరకేది, దొరికించే మీరేనంట... అందుకే వేగిరంపోయి పాన్ వేసుకుని రండి..." తనకు అక్కర్లేనివి కావల్సినవి అవీ ఇవీ అనక అతన్ని ఆపటం కోసం, చెప్పకూడనివి చెప్ప వలసినవీ,చెప్పరానివి అన్నీ అన్నీ కలిపి అమాయకత్వంగా వాగేసింది పనిమనిషి. ఆమెని పనిలోంచి ఎక్కడ పొమ్మంటుందో హేమ అన్న భయంతో అతివాగుడు వాగింది.

మాస్టారుకాస్తా మెల్లగా జారుకు న్నారు అదే మంచి అదనూ - ఆమె నుంచి కొన్ని విషయాలు రాగానే. ఇక ఆ గొడుగుకోసం ఆగటంకూడా దండగ అని మనసులో అనుకుని - మాస్టారు రోడ్డెక్కారు. మెల్లగా ఆలోచనలోపడి నడుస్తున్నారు. అడుగులో అడుగేసుకుంటూ. 'ఏ జైల్లోపడి మగ్గుతూందో, ఏ పోలీసుల్ని చేతిలో దెబ్బలుతింటూందో, ఏ చిప్పకూటితో బాధపడుతూందో అనుకుంటే మౌనిక చాలా తెలివిగా తప్పించుకుంది అందరి చేతుల్లోంచి, చట్టం నుంచి. ఇంకేం పర్వాలేదు ఎక్కడో అక్కడ, ఎలాగో అలాగ - హాయిగా బ్రతికేస్తుంది. ఎటొచ్చీ - ఆమెకు మా ఆలోచనా, మాకు ఆమె ఆలోచనా తప్పించి ఇంకేం పర్వాలేదు- మాస్టారిముఖంలో ఆనందం - మనసుకి శాంతి, శరీరంలో ఉత్సాహం శక్తి పుంజుకొచ్చి గబగబా ఇల్లుచేరి విషయం పిల్లలకు చెప్పాలి, ధైర్యం చెప్పాలి, నవ్వుచెప్పాలి, వెంటనే ఈ వూరినుంచి దాటేయాలి అన్న ఆలోచనతో లేని శక్తి, ఉత్సాహంకూడగట్టు కుని గబగబా అడుగులేస్తుంటే ఆ చీకట్లోవానచినుకుల్లో కళ్ళుకనిపించక కళ్ళు బైర్లుకమ్మి ఎదురుగావస్తున్న కారులైట్లు కళ్ళకు అడ్డంపడి ఎక్కువ వెలుతురులో - చీకటి ముట్టాలా వాన చినుకులు. మైకం, కాలుజారటం క్షిప్తమటం క్షణకాలంలో జరిగి తూలి పడబోయారు. అదీ ఆ వస్తున్న కారు మీద. దాంతో ఆ కారుకి సడన్‌బ్రేకు పడింది. కారుదిగి వచ్చిన వ్యక్తి హేమ!

సశేషం

## తప్పయిపోయింది



"ఆ కిరాణాకొట్టు ఓనర్‌గారబ్బాయి రాజాని ప్రేమించడం పెద్ద తప్పయి పోయిందే..." అంది రాణి.

"ఏమైందే?!..." అడిగింది గీత.

"కనిపించినప్పుడల్లా మనిద్దరి షుసులు బియ్యంలో రాళ్ళలా, పంచదారలో రవ్వలా, జీలకర్రలో సోంపులా, ఇడ్లీరవ్వలో ఇసుకలాగా కలిసిపోయాయి రాణీ... అంటున్నాడే."

- పి.వి.లక్ష్మీసుజాత

# వనితా జ్యోతి

సచిత్ర మాస పత్రిక



సీరియల్

# మౌనికా ఐ లవ్ యూ

జి. రామలక్ష్మి



"ఏంబాబూ.. నాకారేదొరికిందా బావటానికి! అసలే సమస్యలతో తల్లడిల్లిపోతున్నాను! దానికితోడు ఇది కూడానా నాకు..." బాధగా అంది.

"ఏంలేదమ్మా, కళ్ళుతిరిగాయి అంతే..."

"అయ్యో అలాగా! మా ఇల్లు దగ్గరే రండి. వేడిగా టీ తాగి, కాస్త సేదతీర్చుకుని వెళుదురుగాని. రండి కారెక్కండి.." హేమ బలవంతం చేసింది.

హేమకి అతనెవరో తెలవదు. తండ్రిలా, తాతలా అనిపించి మానవత్వదృక్పథంతో టీకి రమ్మంది. అతన్నలా వదిలేసి వెళ్ళబుద్ధికాలేదు. పట్టుబట్టిమరీ కారెక్కించుకుంది.

అద్దాలు వేసుండటం, చీకటివల్ల కారు ఎటువైపుకు పోతోందో కూడా మాష్టారికి తెలియలేదు. "అమ్మాయి ఎక్కడా మీ ఇల్లు"

"ఇక్కడే దగ్గరే... కంగారుపడకండి." అంది నవ్వుతూ.

★★★

పనిమనిషి లోపలికొచ్చి వంటమనిషి ఓ మూలగా చతికిలపడి కూర్చోడం చూసి "ఏమిటి ఈ మూల కూర్చున్నావ్..." అంది.

"ఆ ముసలోడు గొడుగు గొడుగంటూ ప్రాణాలు తీస్తున్నాడు. ఇక ఆవిడ ప్రాణం తీస్తుంది..." అంది.

"అందుకే అన్ని విషయాలు చెప్పి, మా అమ్మగారు మీకు అన్నీ చెప్తారంట.. కూర్చోమన్నారు" అన్నాను.

"అయితే కూర్చున్నాడా ఆ ముసలాడు?"

"లేదు. పాన్‌డబ్బాకాడికి పోయిండు పాన్‌కట్టించుకొస్తానని.. అయ్యగారింట మాట్లాడినంకే ఏ గొడుగిస్తాం అనికూడా ఖచ్చితంగా చెప్పా" అంది పనిమనిషి.

వంటామెకు అనుమానమొచ్చి బయటికొచ్చి చూసింది. అతని జాడలేదు. రత్తాలుని పిలిచి "మువ్వు చెప్పిన కథంతా విని పారిపోయాడో ఏమో. ఇప్పుడు అమ్మగారొచ్చాక ఏంచెప్తాం. ఇక ఈరోజుతో మనందరి ఉద్యోగాలు ఊడినట్లే.." అంటూ అరిచి వాచ్‌మెన్‌ని పిలిచి జరిగింది చెప్పింది.

"నేను పాన్‌షాప్‌దగ్గరకెళ్ళి చూసొస్తాను" అని వెళ్ళిన వాచ్‌మెన్ వెంటనే తిరిగొచ్చాడు "అక్కడ ముసలాయన లేడు" అంటూ.

ఇంతలో కారుహారన్ వినపడింది. "అమ్మగారొచ్చారు ఇప్పుడెలా" అనుకున్నారు. ఆఖరికి ముగ్గురూ ఏకమై 'అవలు ఆముసలాడు గొడుగుకోసం రాలేదని చెబుదాం' అనుకున్నారు.

హేమ కారుదిగి పక్కడోర్ ఓపెన్ చేసింది. అందుల్లోంచి ముసలాయన దిగాడు. ఆయన్నిచూసి ఆ పనివాళ్ళు ముగ్గురూ బిక్కచచ్చిపోయారు.

హేమ "రండి లోపలికెళదాం" అంటుంటే... అప్పుడు తెలిసింది మాష్టారుకి తానెక్కడికి వచ్చిందీ. ఆయన్ని పైకి తీసుకెళ్తూ "గొడుగు కోసం మాష్టారు వచ్చారా?" అని అడిగింది పనివాళ్ళను హేమ.

ఆ ప్రశ్నకు వాళ్ళంతా ఆశ్చర్య పోయి మాష్టారివంక చూశారు ఏం చెప్పాలాఅని. "లేదమ్మా...రాలేదు" గబుక్కున ముగ్గురూ ఒకేసారి ఏకకంఠంగా అన్నారు.

"అలాగా..వచ్చారేమోనని ఎంతో కంగారుగా వచ్చాను. ఈ పెద్దాయన నా కారుకిందపడబోతే మనింటికి టీకి పిలిచాను" అంటూ మాష్టార్ని మేడపైకి తీసుకువెళ్ళి కూర్చోమని తమా మరో కుర్చీలో కూర్చుంటూ టీ ఆర్డర్ చేసింది.

పనివాళ్ళుముగ్గురూ ఓ పక్కకెళ్ళి గుసగుసలాడుకుంటున్నారు. అది చూసి మాష్టారు ఆశ్చర్యపోయారు. నేను పారిపోయానని తెలిస్తే ఊరుకోదని అలా చెప్పివుంటారు. మౌనిక ఎలాగు క్షేమంగానే వుంది. పిల్లలతో తను ఊరుదాటేస్తేసరి అనుకున్నారాయన మనసులో.

ఇద్దరూ టీ తాగుతుండగా ఫోన్ రింగైంది. హేమ ఫోనందుకుంది. టీ తాగడంపూర్తిచేసిన మాష్టారు లేవబోతుంటే కూర్చోమంటూ సైగచేస్తూ "హలో ఎవరూ?" అంది హేమ.

"నేను ... నేనే ... మౌనికను.." వణుకుతూ సమాధానమిచ్చింది.

హేమ షాకతింది. స్థాణువై అలాగే చూస్తుండిపోయింది.

"నేను కోర్టుకు హాజరవలసిన రోజు గుర్తుంది. ఆ ముందురోజే స్టేషన్కి వచ్చి సరెండ్ అవుతాను నీకేం ద్రోహం చెయ్యను. కానీ నీవు నన్ను రక్షించే ప్రయత్నం చెయ్యొద్దు" అంటూ ఫోన్ పెట్టేసింది.

అప్పటికికానీ హేమ తేరుకోలేదు. "మౌనికా ... మౌనికా..ఎక్కడినుంచే ఫోను.ఎక్కడున్నావు? ఎలావున్నావు" అంటూ అరుస్తోంది.

హేమ పిచ్చిదానిలా అరుస్తోంటే అందరూ చుట్టూ చేరారు.

మాష్టారికి నోట మాటరాలేదు. మళ్ళీ సమస్య తలెత్తిందా? ఏమిటే అని మనసులో అనుకుంటూ ఏమీ ఎరగనట్టుగానే "ఏం జరిగిందమ్మా". అన్నారు.

హేమ బాధగా జరిగింది చెప్పింది.

అంతా విని మాష్టారు కోపంతో ఊగిపోతూ "అదేమైనా పిచ్చిదా? దానికేమైనా పిచ్చిపట్టిందా? మళ్ళీ పోలీసులకి దొరికిపోతానంటోంది.." అంటూ గట్టిగా అరిచారు.

హేమ ఆశ్చర్యపోతూ "మీకూ మౌనిక తెలుసా?" అంది.

"నేనమ్మా మాష్టారిని. అప్పుడు కోర్టులో చూశావు. టెన్షన్లోవున్నావు కదా అందుకే గుర్తుపట్టలేదు నువ్వు."

"ఆ! అలాగా రండి..రండి అలా లోపల కూర్చుందాం. నాకు మీతో చాలాపనుంది. నాకు మీరు కొన్ని విషయాలు చెప్పగలిగితే మౌనికను మనం రక్షించుకోవచ్చు" అంటూ లోపలికి నడిచింది.

మాష్టారు వెనకే నడిచారు.

★★★

"రండి మాష్టారు..కూర్చోండి' అంటూ సోఫా చూపించి తమా ఎదురుగా కూర్చుంది.

"మౌనిక ఎక్కడినుంచి ఫోన్ చేసింది?" అన్నారు మాష్టారు. మనసులో వీలైనంత త్వరగా అక్కడి నుంచి వెళ్ళిపోవాలి అనుకుంటూ.

"తెలియదు. కోర్టు ఇచ్చిన డేట్ ముందురోజున స్టేషన్కే వచ్చి సరెండై పోతుందట. ఈ కేసులో నన్నేం వాదనలు జరపద్దంటోంది" అంది.

"ఆమెని రక్షించాలనుకుంటే నన్నే ఇరకాటంలో పెట్టింది. అసలు ఈ కేసు వాదించడంకూడా దండగే నేమో" అన్నారు మాష్టారు.

"అలా అనుకోకండి. ఆమె పారిపోడంలోనే ఏదో రహస్యం దాగివుంది" అంది హేమ.

"అయితే ఇప్పుడేం చేద్దాం?"

"చెయ్యడానికేముంది? మిగతా విషయాల్లు తెలుసుకోవాలి"

"అంటే కొంతవరకూ సేకరించావామ్మా?"

"ఆ. కాలేజీ జీవితం, డేవిడ్వల్ల వాళ్ళ అమ్మానాన్నలతో గొడవవరకూ నాకు తెలిసిందే.." అంది.

"అయితే మౌనిక డేవిడ్తో కలిసి బయటికి వచ్చాక ఏంజరిగింది?" అంటూ ఆయన కుతూహలం వ్యక్తంచేశారు.

"అంతవరకే నాకు తెలుసు. తర్వాత అది మళ్ళీ నన్ను కలవలేదు. నా ఫ్రెండ్ మేరీద్వారా డేవిడ్ దాన్ని పెళ్ళిచేసుకుని, ఇద్దరాడపిల్లలు పుట్టాక మరొకరితో సంబంధంపెట్టుకుని మౌనికను బయటకు నెట్టేసినట్టు తెలిసింది. ఆజాద్ అనే అతనిద్వారా అతనింట్లో కొన్నాళ్ళు వున్నట్టు తెలుసుకోగలిగాను" అంది.

"అయితే మౌనిక సరాసరి అక్కడినుంచే నా దగ్గరకు వచ్చి వుంటుంది..." అన్నారు మాష్టారు.

"లేదు. ఆమె మీ దగ్గరికి ఆజాద్ దగ్గర్నుంచి రాలేదు. అక్కడినుంచి విజయవాడ వెళ్ళి ఒక హోటల్లో రిసెప్షనిస్టుగా చేరింది. ఆ హోటల్ యజమాని బారినపడి అనుకోని విధంగా పోలీసులకిచిక్కి కోర్టువరకూ వెళ్ళి వెనక్కి వచ్చిన మౌనికకు, దాని పిల్లలకు ఎస్.ఐ. సుధాకర్గారు తనింట్లో స్థానంకల్పించారట. ఆయన భార్య ఆయనకు తెలియకుండా దాన్ని గెంటేసిందట. అప్పటినుంచి దాని వివరాలు సుధాకర్గారికి కూడా తెలియదట. ఈ మధ్యే ఇక్కడకు ట్రాన్స్ఫర్మీద రావడంతో మౌనిక గురించి తెలిసింది. నా ఫ్రెండ్ పోలీసాఫీసర్ రాధిక, దాని భర్త ఎస్.ఐ. శ్రీధర్ చెప్పడంతో మౌనిక పారిపోయినా దాన్ని మేనేజ్ చేసుకొస్తున్నారు సుధాకర్గారు" అంటూ చెప్పింది.

అంతా ఆశ్చర్యంగా వింటున్న మాష్టారు "అయితే అక్కడినుంచే నా దగ్గరకు వచ్చి వుంటుంది" అన్నారు.

"మరెక్కడైనావుందోమో! మీకు తెలిసిన విషయాలేవీ దాచకుండా చెబితే నేను కేసు ఈజీగా టేకప్ చేయగలను" అంది హేమ.

"అలాగే. నాకు తెలిసిందంతా చెబుతానమ్మా. పిల్లలు వాణి, రాణి స్కూలుచదువులు చదువుతున్నప్పుడే నా దగ్గరకు వచ్చింది మౌనిక. 'అమ్మా నాన్నా పోయారు. అతని

**జరిగినకథ**

మౌనికకేసు కోర్టులో నడుస్తుంది. మౌనికకు బెయిలిచ్చిన హేమ ఇంటికి మాష్టారితో కలిసి వెళ్ళిన రాణి, వాణిలు ఆమెను కలవలేకపోతారు. హేమకు చెప్పకుండా మౌనికపారిపోతుంది. హేమ గతంలోకెళ్ళి కాలేజీజీవితాన్ని, డేవిడ్, మౌనిక ప్రేమ వ్యవహారాన్ని, తన తల్లిదండ్రులతో తెగతెంపులుచేసుకొని మౌనిక డేవిడ్తో కలిసి వెళ్ళిపోవడం గుర్తుకొస్తుంది. మరో ఫ్రెండైన మేరీద్వారా హేమకు మౌనిక, డేవిడ్లు విడిపోయారని తెలుస్తుంది. హేమ మరో ఫ్రెండ్ రాధిక హేమను కలిసి తన భర్త మౌనిక కేసు చూసే ఎస్.ఐ.అని, తాను మాట్లాడతానని, మౌనిక పారిపోయినందుకు భయపడవద్దని చెబుతుంది. కొత్తగా వచ్చిన ఎస్.ఐ. సుధాకర్ హేమ ఇంటికి వెళ్ళి మౌనికగురించి తనకి తెలిసిన విషయాలు చెప్తాడు. ఓ రైడింగ్ కేసులో పట్టుబడిన మౌనికను ఎస్.ఐ. సుధాకర్ తన ఇంటికి తీసుకురాగా, అతని భార్య మాటలంధాటికి తట్టుకోలేక కొన్నాళ్ళకి మౌనిక తన పిల్లలతో పారిపోతుంది. హేమ ఫ్రెండ్ మేరీకి ఏక్సిడెంట్ అయి హాస్పటల్లో జాయిన్నవుతుంది. మేరీని చూసి తిరిగివస్తున్న హేమ కారుమీద తూలిపడ్డాడు మాష్టారు. (ఇక చదవండి)

శాడిజం భరింపలేక బయటికొచ్చి విజయవాడలో రిసెప్షనిస్ట్‌గా చేస్తూ పిల్లలతో ఒంటరిగా వుండలేక మాసేపి మీ దగ్గరకు వచ్చేశాను. తల్లితండ్రి తర్వాత గురువుగాకాక ఓకన్నతండ్రిలా మీ దగ్గర ఆదరణ దొరికింది. అందుకే ఈ కష్టకాలంలో మీరు కాదనరనే వచ్చాను' అంది. ఒంటరిని, మునలి వాడిని. ఈ వయసులో ఎవరి అండైనా వుండడం మంచిదేకదా సరే వుండ మన్నాను. ఆరోజునుంచి వాళ్ళు నా దగ్గరే వున్నారు. నా స్కూలూ, ట్యూషన్లుకూడా మౌనిక చూసు కుంటోంది. హాయిగా వున్నవాళ్ళం వుండక గుంటూరు వదిలి హైదరా బాద్ వచ్చాం మా తలరాత బాగోక. హైదరాబాద్ వచ్చినా స్కూలు, ట్యూషన్లకు రెస్పాన్స్ బాగానే వుంది. పిల్లల్ని కాలేజీలో చేర్పించాం'' అంటూ విపరీతమైన దగ్గుతో గుండె రాసుకుంటుంటే-

హేమ కంగారుపడుతూ "మాస్టారూ... డాక్టర్‌ని పిలిపింప మంటారా?'' అంది.


ఆయన 'ఎవరినీ పిలవద్దు. అదే తగ్గుతుంది' అన్నట్టు సైగలతో చెప్పారు.

హేమ ఆయనకి నీళ్ళు తాగించి పడుకోబెట్టింది. ఇక అప్పుడే విషయా లడిగినా బాగుండదు. పైగా చెప్పలేరు కూడా, సరిగ్గా మర్డర్ ఏ పరిస్థితిలో జరిగిందో చెప్పేటప్పుడే ఈ పరిస్థితి రావాలా? రాధిక క్యాంపులో వుంది. మేరీకి తనవల్లే యాక్సిడెంట్ జరి గింది. ఇప్పుడు ఈ ముసలాయనకి ఇలా ... అనుకుంటూ మాస్టారివంక చూసింది. ఇంకేముంది? ఆయన ఎప్పుడో నిద్రలోకి జారిపోయి గుర్రుపెడుతున్నారుకూడా.

★ ★ ★

ఉదయం కాఫీ, టిఫిన్లయ్యాక చెప్పటం ప్రారంభించారు మాస్టారు.

"రోజులు హాయిగా సాగుతుం డగా ఓరోజ మౌనికకు బజార్లో డేవిడ్ కనిపించి "అబ్బా! ఇంకా నీ అందం చెక్కుచెదరలేదే! నేను మారి




పోయాను. నీతోనే వుంటాను. మౌనికా ఐ లవ్ యూ'' అంటూ వెంటపడ్డాడట. ఆమె అతన్ని చెప్పుతో కొట్టి "వెధవా, ఆరోజ ఈ మాట అనే నన్ను మోసంచేశావు. నా జీవితం నాశనంచేసి నామీద మోజుతీరగానే నన్ను వదిలేశావు. నీవల్ల నా జీవితం నాశనమైంది. ఇలా ఎందరాడవాళ్ళ జీవితాలు నాశనంచేస్తావు. ఆడది ప్రేమకు లొంగిపోవడమేకాదు, అవసరమొస్తే పాషాణహృదయం గలదిగా మారిపోతుంది. మరోసారి నా వెంటపడినా, మౌనికా ఐ లవ్ యూ అన్నా నరికేస్తాను జాగ్రత్త'' అంటూ అతనిని బాగా తిట్టిందట. ఇంటికి రాగానే జరిగింది చెప్పి ఏడ్చింది.

"ఒకవేళ అతను నిజంగా మారి పోయివచ్చాడేమో'' అన్నాను నేను.

"లేదు మాస్టారు. ఆ శాడిస్ట్ మారడు. ఆమె ఇతన్ని వదిలేసిందేమో ఇతని శాడిజాన్ని భరింపలేక. అయినా ఈ మధ్యకాలంలో ఇంకెంతమందితో ఇలాంటిజీవితం గడిపి నాటకాలా డాడో. మరోసారి మోసపోతానా? నా కథవల్ల కొందరాడవాళ్ళలోనైనా బుద్ధి రావాలి. ప్రేమ గుడ్డిది, మూగది, చెవిటిది. అంతా అయిపోయాక ఇలా నాలా రోడ్డునపడ్డాకగాని తెలుసుకో లేరు'' అంటూ బోరున ఏడుస్తుంటే పిల్లలుకూడా ఏడ్చేశారు.

వాళ్ళను ఓదారుస్తూ "మీరు కంగారుపడకండి. మనం మళ్ళీ మన ఊరికి వెళ్ళిపోదాం'' అన్నాను. వాళ్లు సరే అన్నారు.

కానీ ఆ మర్నాడే ఆ భ్రష్టుడు సరాసరి ఇంటికే వచ్చాడు. మౌనిక వెనకే వచ్చి ఇల్లు కనిపెట్టి వుంటాడు. ఆ సమయంలో రాణి స్నేహితురాలిం టికి వెళ్ళింది. మావూరు వెళ్ళిపోదా మనుకున్నాంకదా అందుకని మాకు రావలసిన డబ్బు వసూలుచేయడానికి నేను, వాణి వెళ్ళాం. తిరిగి రెండు గంటల్లో రానే వచ్చాం. కాని అప్పటికే జరగరాని ఘోరం జరిగిపోయింది. ఇంటిముందు జనం, ఇంట్లో పోలీ సులు, మౌనిక చేతికి బేడీలు, రాణి ఓ మూలగా నక్కినక్కి కూర్చుని వణు కుతూ ఏడవడం, రక్తపుమడుగులో డేవిడ్ శవం. మౌనిక ఎవరి ప్రశ్నలకూ సమాధానం చెప్పకుండా మౌనంగా వుంది. నోటమాటేరావట్లేదు రాణికి. అరుపులు, కేకలు విని చుట్టుపక్కల వాళ్ళు వచ్చేసరికి మౌనిక చేతిలో దుడ్డుకర్ర, డేవిడ్ శవం, ఓ మూలగా కూర్చుని ఏడుస్తున్న రాణి కనిపించా రట. అంతే వాళ్ళు పోలీసులకి ఇన్ఫాం చేశారట...''

"రాణి ఏమంది? ఆతర్వాతైనా?''

"ఈ మాట ఎత్తితేనే వణికి పోవడం, ఏడవడం, సొమ్మసిల్లిపడి పోవడం. అందుకే మేమూ ఏమీ అడగడంలేదు. ఎలాగూ మౌనిక నేరం ఒప్పుకుందికదా. ఏం జరిగింది, ఇలా ఎందుకుచేశావని మౌనికని అడుగుదా మన్నా ఆమె ఇంతవరకూ మాకంట పడితేనేకదా.''

"అయితే రాణినుంచి మనకేం సమాచారం రాదా?'' అంది హేమ.

"లాభంలేదు. పూర్తిగా డిప్రెస్ అయివుంది. అసలు ఆ టాపిక్కే భరించలేకపోతోంది.''

"అలాకాదు. నేను రాణిని కొన్ని విషయాలు అడిగి తెలుసుకోవాలి. రాణిని ఒకసారి పంపిస్తారా?'' అంది.

"అలాగేనమ్మా. బెదిరించకుండా జాగ్రత్తగా అడుగమ్మా'' అంటూ మాస్టారు వెళ్ళిపోయారు.

ఆయన వెళ్ళిపోయాక అరగంటకి కాని హేమకి బుర్ర పనిచేయ్యలేదు. 'అరే! ఇంతకీ వాళ్ళిప్పుడు ఎక్కడుం టున్నదీ అడగలేదే. రాణి వస్తుందికదా రాగానే ముందు అడ్రస్ తీసుకోవాలి' అనుకుంది.

సాయంత్రం మేరిని చూట్టానికి వెళ్ళింది హేమ.

మేరీకి కాస్త నయంగా వుంది. మౌనిక గురించి అడిగింది మేరీ. జరిగిన విషయాలు చెప్పింది హేమ.

మేరీదగ్గర చాలాసేపు 'గార్చుని తొమ్మిది దాటాక ఇంటికి వచ్చింది. వస్తూనే "ఎవరైనా వచ్చారా'' అని అడిగింది పనిమనిషిని.

"రాణటమ్మ. వచ్చి వెళ్ళింది. వాళ్ళ తాతగారు గొడుగు మర్చిపోయా రంటే ఇచ్చి పంపించాం. చాలాసేపు కూర్చుని వెళ్ళిపోయింది.''

"మళ్ళీ ఎప్పుడొస్తుందో, ఎక్కడుంటున్నారో చెప్పిందా?''

"ఆవిడొస్తుందని, వివరాలు కను క్కోమని మీరు చెప్పలేదుకదమ్మా అందుకని అడగలేదు.''

"మంచిపనిచేశావ్...'' అంటూ విసుగ్గా లోపలికెళ్ళిపోయింది హేమ.

కోర్టు ఇచ్చిన డేట్ రెండురోజులే వుండటంతో బుక్స్ ముందేసుకుని కేసుకు సంబంధించిన విషయాలు నోట్‌చేసుకుంటూ కూర్చుంది హేమ ఆ రెండురోజులూ.

తెల్లారితే కోర్టుకెళ్ళాలి. మౌనిక ఇంకా ఫోన్ చెయ్యలేదు. ఎస్.ఐ. సుధాకర్‌కి ఫోన్ చేద్దామనుకుంటుం డగా ఫోన్ రింగైంది.

"హలో'' అంది.

"హలో మేడమ్. నేను

## పచ్చే సంచికనుండి ప్రారంభం

## వనితాజ్యోతి పాఠకులకు కొత్త సీరియల్



వినయ్‌కిచ్చి పెళ్ళిచేయాలన్న తండ్రి కోరికను కాదని అజయ్‌తో జీవితాన్నిఊహించు కున్న అనూష నీలిమ చెప్పిన గతాన్ని విని విభ్రాంతురాలవు తుంది. శ్రీరామచంద్రుని లాంటి భర్త కావాలని కోరు కున్న అనూష చివరికి తీసు కున్న నిర్ణయమేంటి?

చదవండి!

రచయిత్రి ముమ్మిడి శ్యామలారాణి రచన

# "ఆయన శ్రీరామచంద్రుడా?!"

సుధాకర్‌ని. మౌనిక సరెండ్ అయింది. సెల్‌లో వుంచాం."

"అలాగా! ఏంచెప్పింది?"

"ఏం మాట్లాడటంలేదు. నన్ను చూసి ఆశ్చర్యపోయింది. 'నేను చెప్పాల్సినవేవీ లేవు. కోర్టు విధించే శిక్షకు నేను రెడీ' అంటూ సెల్‌లో కూర్చుంది. మొత్తానికి అన్నమాట ప్రకారం ఏ రోజు రానట్టుగా ఆమె వచ్చింది. అంతే. ఇప్పుడేమీ ఆమెను కదిలించవద్దు. వుంటాను" అంటూ సుధాకర్ ఫోన్ కట్‌చేశాడు.

కొంతలో కొంత సమస్య పరిష్కారమైనట్టే అనుకుంది హేమ.

★ ★ ★

మర్నాడు ఉదయం కోర్టు ముందు అందరూ హాజరయ్యారు. ఎస్.ఐ.సుధాకర్ మౌనికను కోర్టుకు హాజరుపరిచాడు. హేమ స్పెషల్ రిక్వెస్ట్‌గా అజాద్‌నీ, మేరీని హాజరుపరిచింది మాస్టారు రాణీ,వాణీలతో కలిసి వచ్చారు. అంతవరకు కోలాహలంగా వున్న కోర్టుహాలు జడ్జి రాకతో నిశబ్దంగా మారిపోయింది.

జడ్జికి అన్ని వివరాలు తిరిగి విశదపరిచారు ప్రాసిక్యూటర్. వాదన ప్రతివాదనలు మొదలయ్యాయి.

"ఈ హత్య నీవే చేశావా?"

"ఇదివరకే చెప్పి ఒప్పుకున్నా.."

"ఎందువల్ల చేశావ్ ఈ హత్య?"

"ఆ చీడపురుగు బ్రతికుంటే నాలా ఎందరోబలౌతారు.అందుకని"

"మైలార్డ్ విన్నారుగా ఆమె సమాధానం, ఇక ఏ శిక్ష అమలుపరచాలో మీరే నిర్ణయించండి..." అంటుంటే హేమ అడ్డుకుని కేసుకు సంబంధించిన పేపర్సన్నీ జడ్జిముందుంచింది.

జడ్జి అంతాచదివి "మీరు వాదించాల్సిందేమైనావుందా" అన్నారు.

"ఏమీలేదు. కానీ ఆమెకు మరణ శిక్షే సరైనశిక్షగా భావిస్తూ సజెస్ట్ చేస్తున్నా."

"అవును. వాంటెడ్‌లీ చేసిన ఈ హత్యకు క్షమాభిక్షలేదు. ఉండదు. యావజ్జీవకారాగారశిక్షకు సహితం అనర్హురాలుకాబట్టి ఉరిశిక్ష విధించడం..." అని జడ్జి అంటుండగా

"నో..మా అమ్మ హంతకురాలు కాదు. ఆమె నిర్దోషి. నేనే ఈ హత్య చేశాను. నాకు ఆ శిక్ష విధించండి..:" అంటూ ఓ స్త్రీ గొంతు ప్రేక్షకుల గ్యాలరీనుంచి వినబడితే ...

జడ్జి ఆశ్చర్యంతో "ఎవరమ్మా నువ్వు? నువ్వు చెప్పదల్చుకుందేమిటో ఈ బోనులో నిలబడి నిరభ్యంతరంగా చెప్పు" అన్నారు.

ఆమె సరాసరి బోనులోకి వచ్చి నిలబడింది.

"నీ పేరు?"

"రాణి."

"ఎవరు నువ్వు?"

"మౌనిక మా అమ్మ."

"హత్యచేయబడ్డ వ్యక్తి ఎవరు?"

"నరరూపరాక్షసుడి రూపంలో వుండి ఆవిడ్ని కట్టుకుని, మమ్మల్ని కన్న పశువులాంటి తండ్రి."

"అతనేంచేశాడు? ఎందుకు చంపావ్? అసలేం జరిగింది?"

"ఆరోజు అక్కా., మాస్టారు లేని సమయంలో మా ఇంటికి వచ్చి అమ్మని బలవంతం చేయబోయాడు. సరిగ్గా ఆ సమయంలోనే నేను నా ఫ్రెండింటినుంచి వచ్చాను. అమ్మ వాడి పశుబలానికితట్టుకోలేక గింగిలా కొట్టుకుంటోంది. ఏ భర్త తన భార్యనలా చేయడు. పైగా అతనివల్లే మేము వీధినపడి నానాబాధలుపడ్డాం. కనీసం ఇలాగైనా మమ్మల్ని బ్రతకనివ్వకుండా అమ్మని సతాయిస్తుంటే చూస్తూ ఊరుకోలేక అక్కడున్న ఓ దుడ్డుకర్రతో కొట్టి అమ్మను రక్షించా అనుకున్నా...కానీ నేను కొట్టిన దెబ్బ పొరపాటున తలకి తగిలి అతను చనిపోయాడు.అతను చనిపోవడంతో భయపడిపోయి, నాచేతిలోంచి అమ్మ కర్ర లాక్కుని "నువ్వేం చెయ్యలేదు. నేనే కొట్టి చంపాను. అందరికీ అలాగే తెలియాలి. నువ్వు చిన్నపిల్లవు. ఇంకా లోకం చూడాల్సినదానివి. నేను అన్నీ అనుభవించినదాన్ని. నాకే శిక్షపడినా పర్వాలేదు. నీకు, అక్కకీ మాస్టారి అండవుంది. మీకేం పర్వాలేదు. ఈ విషయం మనిద్దరిలోనే వుండాలి" అంటూ నేరం తనమీద వేసుకుంది. అలాంటి తల్లికోసం నేను నిజం దాచలేను. నాకు అమ్మ ముఖ్యం. నేను ఎదురుచూస్తున్నది ఈ రోజుకోసమే. నిజం చెప్పేయాలనే..." అంది రాణి.

అందరూ నిర్ఘాంతపోయారు.

హేమ అందించిన డేవిడ్ మెడికల్ రిపోర్ట్ ద్వారా పరిశీలించిన జడ్జి "మౌనిక నిర్దోషని, రాణి వాంటెడ్‌లీ ఈ హత్యచేయలేదని తన తల్లి మాన, ప్రాణరక్షణకై కొట్టిన దెబ్బ పొరపాటున తలకు తగిలిందని అంతకు ముందే అతనికి బ్రెయిన్‌ట్యూమర్‌వల్ల ఆపరేషన్ జరగడంతో ఆ దెబ్బ అక్కడ తగలడంతో మరణించడం జరిగింది కాబట్టి ఆరునెల్ల శిక్షనీ, పెనాల్టీకానీ నిందితురాలేది ఆమోదించినా విధించడం జరుగుతుందని" తీర్పు చెప్పారు. జరిమానా కట్టడానికి అజాద్ ముందుకువచ్చాడు.

"ఇంతకష్టపడి సేకరించిన నీ సాక్ష్యాధారాలకన్నా రాణి చెప్పిన వివరాలతోనే మౌనిక నిర్దోషిత్వం రుజువై బయటపడగలిగింది" అంది మేరీ హేమతో.

అందరూ కోర్టుహాలునుంచి బయటికొచ్చి నవ్వుకుంటూ మెట్లు దిగుతుంటే ఎదురుగా వస్తున్న మదన్ వాణిని చూసి "హలో వాణీ హౌ ఆర్ యూ. వాణీ డియర్ ఐ లవ్ యూ" అన్నాడు చాలాకాలం తర్వాత ఆమె కనిపించిందన్న ఆనందంతో. అంతే. వాణి అతని చెంప ఛెళ్‌మనిపించింది. అంతా ఆశ్చర్యపోయారు.

"అమ్మా ఈమె నా ప్రేయసి ... నీకు ఆరోజు చెప్పింది..."

"అమ్మా ఈ రాస్కెల్ మరో అమ్మాయితో స్కూటర్‌పై వెళ్ళడం నా కళ్ళార చూశాను" అంది వాణి.

"ఆమె నా చెల్లెలికూతురు సుమ తల్లీ" అంది మేరీ.

"ఆ" ఆశ్చర్యపోయింది వాణి.

"మేరీ ఇతను నీ కొడుకా?" మౌనిక అడిగింది. "అవును."

"ఇంకేం. ఇద్దరి ఫ్రెండ్స్‌పిల్లల్లా ప్రేమించుకున్నారు. కథ మొదలు. అయితే సుఖాంతంగా ముగించండి మీ జీవితాలు మా అందరి సపోర్ట్‌తో" అన్నారు రాధిక, హేమ.

అందరూ నవ్వుకుంటూ వాణి, మదన్‌ల చేతులు కలిపి కోర్టు మెట్లు దిగారు ఆనందంగా.

**సమాప్తం**